# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

30.8.2025 శనివారం Saturday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 79 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana









# అసెంబ్లీ నిర్వహణకు భద్రత కల్పించండి

**నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగనుండడంతో అప్రమత్తంగా ఉండండి**

**పోలీసులకు స్పీకర్‌గడ్డం ప్రసాద్**

నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ఉభయసభలు సజావుగా జరిగేలా పోలీసు డిపార్ట్‌మెంట్‌చర్యలు తీసుకోవాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. సభ జరుగుతున్న సమయంలో ధర్నాలు, ఆందోళనలు జరగకుండా ముందస్తుగానే సమాచారం అందుకుని అడ్డుకోవాలని సూచించారు.

2



## కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాం

అనుమతి కోరుతూ స్పీకర్‌కు బీఆర్ఎస్ వినతిపత్రం

2



## రాష్ట్రాలు బలపడితేనే.. దేశం పటిష్టం

- జీఎస్టీ రేట్ రేషనైలేజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం
- జీఎస్టీ నష్టాలకు కేంద్రమే ప్రత్యామ్నాయం చూడాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2

రేట్ రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రాలకు రెవెన్యూ తగ్గే ప్రమాదం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో కేంద్రం వ్యవహరించాలని అన్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో జీఎస్టీ రేషనలైజేషన్ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు.



## 1 నుంచి రేషన్ షాప్‌ల బంద్

2

రేషన్ డీలర్ల అల్టిమేటం

# మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

“ పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు ప్రొఫెషనల్ విద్యా సంస్థల్లో లోటుపాట్లను అరికట్టవచ్చన్నారు.

## విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి



- ఒకే విభాగం పరిధిలోకి విద్యా శాఖ పరిధిలోని నిర్మాణాలు
- గ్రీన్ ఛానల్‌లో మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు
- ప్రతి విద్యా సంస్థలో క్రీడలకు ప్రాధాన్యం
- విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 29:** విద్యా శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా శాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహారీల నిర్మాణం వివిధ విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ నిర్మాణాల నాణ్యతప్రమాణాలు, నిర్మాణ పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనానికి గానూ ఒకే విభాగం కింద ఉండాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ (ఈడబ్ల్యూఐడీసీ) కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సీఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు.

మిగతా 2 లో



# రైతులకు శుభవార్త

తీరనున్న యూరియా కష్టాలు

ఫలించిన రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి

మంత్రి తుమ్మల వెల్లడి

2






## వారు ఎస్టీలు కాదు

- లంబాడీ, బంజారాలు, సుగాలీని జాబితా నుంచి తొలగించాలని పిటిషన్
- విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు
- కేంద్ర, రాష్ట్రాలకు నోటీసులు

4

## ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం తప్పుదోవ

ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు

3



తెలంగాణలో కొత్త ప్రభుత్వం వచ్చాక ఆర్థిక పరిస్థితిపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందంటూ రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ మండిపడ్డారు. ప్రతినెలా 7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ. 2,300 కోట్లు మాత్రమేనని కేటీఆర్ ట్వీట్ చేశారు.



## సుప్రీం జడ్జిలుగా జస్టిస్ అరాధే, జస్టిస్ పంచోలీలు

నూతన జడ్జిలతో ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్

.. వివరాలు 4లో

## అసెంబ్లీకి స్వతంత్ర ఎమ్మెల్యేగా వెళ్తా

- ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా ఇప్పుడు స్వేచ్ఛ ఎక్కువ
- ఎమ్మెల్యే రాజాసింగ్

3



## టీవీ నటుడు లోబోకు ఏడాది జైలు



2

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# తీరనున్న యూరియా కష్టాలు

**ఫలించిన రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి • వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి**



**హైదరాబాద్, ఆగస్ట్ 29:** యూరియా కోసం ఎదురు చూస్తోన్న రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శుభవార్త చెప్పారు. యూరియా సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలిస్తున్నాయని.. ఇందులో భాగంగానే వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని తెలిపారు. 2025, సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, దామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని చెప్పారు. పోర్టుల నుంచి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకుంటుందని.. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని తెలిపారు. గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షం కురిసిన విషయం తెలిసిందే. ఈ వర్షానికి రాష్ట్రంలోని చాలా జిల్లాలో తీవ్రంగా పంట దెబ్బతిన్నది. ఈ క్రమంలో శక్రవారం సాయంత్రంలోగా పంట నష్టంపై సమగ్ర నివేదిక అందించాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. బృందాలుగా ఏర్పడి జిల్లాలలో పర్యటించి, పంట నష్టం వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు వరద ప్రభావిత జిల్లా కలెక్టర్లతోమంత్రి తుమ్మల మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు. యూరియా కొరతతో కొంతమంది రాజకీయలు చేశారని మండిపడ్డారు. యూరియాను త్వరలోనే అన్ని జిల్లాలకు సరఫరా చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా సాయంత్రం వరదల పంట నష్టంపై సమావేశం నిర్వహిస్తారని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

# 1 నుంచి రేషన్ షాప్‌ల బంద్

**కమీషన్ చెల్లించకపోవడంతో రేషన్ డీలర్ల నిర్ణయం**

**హైదరాబాద్, ఆగస్ట్ 29:** రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రేషన్ డీలర్ల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉచిత బియ్యం పథకాన్ని విజయవంతం చేసినట్లు గొప్పలు చెప్పకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం డీలర్ల కమిషన్ డబ్బులు ఇవ్వడంతో తీవ్ర జాప్యం చేస్తోందని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు ఆరోపించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని రేషన్ షాప్‌ల బంద్ నిర్వహిస్తున్నట్లు, సెప్టెంబర్ 4వ తేదీన అసెంబ్లీ ముట్టడిస్తామని ఆయన గురువారం సివిల్ స్లపై భవన్ వద్ద ఆయన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలల నుంచి డి రేషన్ డీలర్లకు కమిషన్ డబ్బులు, రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న గన్ని బ్యాగ్స్ డబ్బులు రావడంలేదన్నారు. దీంతో రేషన్ డీలర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆగస్టు 31వ తేదీ వరకు రేషన్ డీలర్లకు కమిషన్ డబ్బులు విడుదల చేయకుంటే సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి రేషన్ షాపులు మూసివేసి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు చేస్తామన్నారు. రెండో తేదీన ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా, మూడో తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. చివరకు సెప్టెంబర్ నాల్గొవ తేదీన రాష్ట్రంలోని రేషన్ డీలర్లతో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు, కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వంగరి నాగరాజు, మల్లికార్జున్ గౌడ్, వైకుంఠం, అజిజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాష్ డ్రైవింగ్‌తో ఇద్దరి మృతి

**కేసులో టీవీ నటుడు లోబోకు ఏడాది జైలు**



**జనగామ, ఆగస్ట్ 29:** రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతితోపాటు పలువురు గాయపడటానికి కారణమైన టీవీ నటుడు ఖయూమ్ అలియాస్ లోబోకు ఏడాది జైలు శిక్ష విధిస్తూ జనగామ కోర్టు తీర్పునిచ్చింది. జనగామ జిల్లా రఘునాథపల్లి పోలీసుల కథనం ప్రకారం.. 2018 మే 21న ఓ టీవీ ఛానల్ తరపున వీడియో చిత్రీకరణ కోసం లోబో బృందం రామప్ప, లక్నవరం, భద్రకాళి చెరువు, వేయిస్తంభాల ఆలయం తదితర ప్రాంతాల్లో పర్యటించింది. అనంతరం లోబో స్వయంగా కారు నడుపుతూ వరంగల్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా.. రఘునాథపల్లి మండలం నిడిగొండ వద్ద ఎదురుగా వచ్చిన ఆటోను ఢీకొట్టారు. ఆటోలో ప్రయాణిస్తున్న ఖిలాషాపురం గ్రామానికి చెందిన మేడె కుమార్, పెంబర్తి మణెమ్మలు తీవ్ర గాయాలతో మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయి. కారు కూడా బోల్తా పడటంతో లోబోతో పాటు- బృంద సభ్యులకు స్వల్ప గాయాలయ్యాయి. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పట్లో రఘునాథపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇద్దరి మృతికి కారణమైన లోబోకు ఏడాది జైలు శిక్షతో పాటు- రూ.12,500 జరిమానా విధిస్తూ కోర్టు తీర్పునిచ్చినట్లు- పోలీసులు వివరించారు.

# కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాం

**అనుమతి కోరుతూ స్పీకర్‌కు బీఆర్ఎస్ వినతిపత్రం**

**హైదరాబాద్, ఆగస్ట్ 29:** అసెంబ్లీలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. నేటి నుంచి ప్రారంభమయ్యే శాసనసభ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్‌పాయింట్ ద్వారా వివరించే అవకాశాన్ని బీఆర్ఎస్ఎల్పీకి కల్పించాలని స్పీకర్‌కు వినతిపత్రం సమర్పించారు. స్పీకర్‌ను కలిసిన వారిలో అసెంబ్లీలో బీఆర్ఎస్ విప్ కేపీ వివేకానంద, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయ కార్యదర్శి ఎం రమేష్ కుమార్ రెడ్డి ఉన్నారు.

**కాళేశ్వరం నివేదికలో చర్చకురావాలి: బీర్ల ఐలయ్య**

కాళేశ్వరం కమిటి నివేదికను అసెంబ్లీలో పెడతామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. కెసిఆర్ అసెంబ్లీకి రావాలని, కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆరోపణలకు కెసిఆర్ సమాధానం చెప్పుకోవాలన్నారు. కెసిఆర్ సభలో మాట్లాడతానంటే తమ సమయం కూడా ఇస్తామని, బిసి రిజర్వేషన్ల పెంపు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలియజేశారు. మంచి పాలన అందిస్తున్నందుకు మమ్మల్ని తిడతారా? అని ఐలయ్య ప్రశ్నించారు.

# విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు పెంచాలి

మొదటి పేజీ తరువాయి



మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని... ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని.. కంటైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని సీఎం సూచించారు. విద్యా రంగంపై పెడుతున్న ఖర్చును తాము ఖర్చుగా కాక పెట్టుబడిగా చూస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లతో పాటు విద్యా రంగం అభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితిలో లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారని సీఎం తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికి పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారని, ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదేళ్లలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన వారి వివరాలపై నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ నిర్వహణకు భద్రత కల్పించండి

మొదటి పేజీ తరువాయి



తన చాంబర్‌లో శుక్రవారం పోలీసు, ఇంటెలిజెన్స్ అధికారులతో స్పీకర్ ప్రసాద్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ మీటింగ్‌లో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్, లెజిస్లేటివ్ సెక్రటరీ డాక్టర్‌వీ నరసింహా చార్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు, పోలీసు, ఇంటెలిజెన్స్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసన సభాపతి మాట్లాడారు. . గత సమావేశాలు సజావుగా జరగడానికి సహకరించినట్లుగానే ఇప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారం అందించాలన్నారు. వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జనం జరుగుతున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు భారీ వర్షాల వల్ల రోడ్లు దెబ్బ తిన్న మార్గాల్లో ట్రాఫిక్ అధికారులు సమన్వయం చేసుకుని సభ్యులు సరైన సమయానికి సభకు చేరుకునే విధంగా సహకరించాలన్నారు. శాఖలకు సంబంధించిన చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ మంత్రులకు, సభ్యులకు తగిన సమాచారం అందిస్తూ సహకరించాలన్నారు. గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సమావేశాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలని, అవసరమైన నోడల్ అధికారులను , లైజనింగ్ ఆఫీసర్లను నియమించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రశ్నలకు వెంటనే సమాధానాలు పంపించాలన్నారు. ఈ సందర్భంగా సభ సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని సీఎస్ రామకృష్ణారావు చెప్పారు. అన్ని శాఖలను సమన్వయం చేస్తూ అవసరమైన అధికారులను అందుబాటులో ఉంచుతామని, సభా నిర్వాహణకు ఇబ్బందులు లేకుండా, సజావుగా జరిగేలా ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సటెన్షన్ పొందిన చీఫ్ సెక్రటరీ కే రామకృష్ణారావుకు స్పీకర్, చైర్మన్, డిప్యూటీ చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జీఏడీ సెక్రటరీ రఘునందన్ రావు, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్)- రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్) శివలింగయ్య, హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా, రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్, ఏడీజీ, లా అండ్‌ఆర్డర్ మహేష్ భగవత్, అడిషనల్ సీపీ (లా అండ్‌ఆర్డర్) విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్, రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజీ కార్తికేయ, అసెంబ్లీ చీఫ్ మార్షల్ కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

# జీఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి

- రాష్ట్రాల ఆదాయం దెబ్బతినకుండా చూడాలి
- జీఎస్టీ కౌన్సిల్ భేటీలో పలు రాష్ట్రాల ఆర్థికమంత్రుల డిమాండ్



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 29 :** కేంద్రం వస్తు సేవల పన్ను జీఎస్టీ రేటు నిర్మాణాన్ని సవరించడంతో ఆదాయ నష్టాన్ని ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు శుక్రవారం డిమాండ్ చేశాయి. జీఎస్టీ రేటు నిర్మాణ సవరణ ప్రతిపాదనతో రాష్ట్రాలకు సుమారు రూ. 1.5కోట్ల నుండి రూ.2 లక్షల కోట్ల వరకు ఆదాయ నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నాయి. ఎనిమిది రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కర్నాటక, కేరళ, పంజాబ్, తమిళనాడు, తెలంగాణ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సెప్టెంబర్ 3, 4 తేదీల్లో జరిగే తదుపరి జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తమ ప్రతిపాదనను సమర్పించాలని నిర్ణయించారు. రేటు నిర్మాణ సవరణ, ఆదాయ నష్టాన్ని సమతుల్యం చేయడానికి అల్ట్రా లగ్జరీ, సిగరెట్ వంటి వస్తువులపై ప్రతిపాదిత 40శాతం రేటుతో పాటు అదనపు సుంకాన్ని విధించాలని సూచించాయి. ఈ లెవీ నుండి వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆదాయ భద్రతను లెక్కించడానికి బేస్ ఇయర్‌ను 2024-25గా నిర్ణయించాలని ఎనిమిది రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. ప్రతిపాదిత అదనపు లెవీ విధించిన తర్వాత కూడా లోటు ఉంటే, కేంద్ర ప్రభుత్వం అదనపు లెవీ భవిష్యత్ రసీదులకు బదులుగా సెక్యూరిటీ కల్పించబడిన రుణాలను సేకరించాలని రాష్ట్రాలు తమ ప్ర తిపాదనలో పేర్కొన్నాయి. సమావేశం అనంతరం ఎనిమిది రాష్ట్రాల ఆర్థికమంత్రులు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాల ఆదాయ ప్రయోజనాలను కాపాడాలని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలకు నష్టం కలిగితే.. ప్రజలు, అభివృద్ధి పనులు ప్రభావితమవుతాయని, రాష్ట్ర స్వయంప్రతిపత్తి కూడా దెబ్బతింటుందన్నారు. ప్రతి రాష్ట్రం ప్రస్తుత జీఎస్టీ ఆదాయంలో 15-20శాతం నష్టపోతున్నట్లు అంచనా వేశామని కర్నాటక ఆర్థికమంత్రి కృష్ణబైరె గౌడ తెలిపారు. 20శాతం ఆదాయనష్టం దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక నిర్మాణాన్ని తీవ్రంగా అస్థిరపరుస్తుందని అన్నారు. ఆదాయం స్థిరీకరించే వరకు రాష్ట్రాలకు ఐదేళ్ల పరిహారం చెల్లించాలని సూచించారు. జీఎస్టీ అమల్లోకి వచ్చినపుడు ఆదాయ తటస్థ రేటు 14.4శాతం ఉందని, తర్వాత పన్ను రేటు నిర్మాణ సవరణ తర్వాత నికర పన్ను రేటు 11శాతానికి తగ్గింది. జీఎస్టీ రేట్లను తగ్గించడం, స్లాబ్‌లను సవరించడం అనే కేంద్ర ప్రభుత్వ ప్రస్తుత ప్రతిపాదనతో నికర పన్ను రేటు 10శాతానికి పడిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రేటు నిర్మాణ సవరణకు తాము అంగీకరిస్తున్నామని, అయితే రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని హిమాచల్ ప్రదేశ్ సాంకేతిక విద్యమంత్రి రాజేష్ ధర్మాని పేర్కొన్నారు. రేటు నిర్మాణ సవరణ ప్రయోజనాలు సామాన్యులకు చేరేలా, లాభాలను గుర్తించేందుకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని పంజాబ్ ఆర్థికమంత్రి హర్పాల్ సింగ్ చీమ డిమాండ్ చేశారు.

# జీఎస్టీ రేట్ రేషనైలేజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

**రాష్ట్రాలు బలపడితేనే.. దేశం పటిష్టంగా ఉంటుంది**

**జీఎస్టీ నష్టాలకు కేంద్రమే ప్రత్యామ్నాయం చూడాలి**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



న్యూఢిల్లీ, ఆగస్ట్ 29: రేట్ రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రాలకు రెవెన్యూ తగ్గే ప్రమాదం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో కేంద్రం వ్యవహరించాలని అన్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో జీఎస్టీ రేషనలైజేషన్ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు బాగేంటేనే.. దేశం బాగుంటుందని తెలియజేశారు. రేషనలైజేషన్‌ను ఆహ్వానిస్తూనే రాష్ట్రాలకు జరిగే నష్టానికి.. పరిహారం చెల్లించే మార్గాలను కేంద్రం ఆలోచించాలని కోరారు. సెప్టెంబర్ 3న మరోసారి ఢిల్లీలో 8 రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తమ డిమాండ్లు లేవనెత్తాలని కేంద్రం నిర్ణయం తీసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో తెలంగాణ రాష్ట్రానికి రూ. 7వేల కోట్లు నష్టం వస్తుందని అంచనా ఉన్నట్లు మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఢిల్లీలో జరిగిన జీఎస్టీ సంస్కరణలపై ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల సమావేశం'లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తరపున భట్టి విక్రమార్క హాజరుకాగా.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఝార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా మంత్రులు డిమాండ్ చేశారు. కొత్త జీఎస్టీ ప్రతిపాదనలతో మొత్తంగా రూ. 2లక్షల కోట్ల వరకు నష్టం వాటిల్లుతుందని అంచనా వేశారు. జీఎస్టీ కౌన్సిల్ భేటీలో తమ ప్రతిపాదనలు సమర్పిస్తామని చెప్పారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం 30 ఆగస్టు 2025 కరీంనగర్


# ఆర్థిక పరిస్థితిపై తప్పదోవ పట్టిస్తున్న ప్రభుత్వం

- ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్, ఆగస్ట్ 29:** రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. రాష్ట్రం ప్రతినెలా రూ.7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ఈ వాదన తప్పు అని తేల్చిందని స్పష్టం చేశారు. వాస్తవానికి, గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ.2,300 కోట్లు మాత్రమేనని (4 నెలల్లో రూ.9,355 కోట్లు) పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర రుణభారాన్ని ఎక్కువ చేసి చూపిస్తుందని విమర్శించారు. తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించే ఈ దుష్ప్రచారాన్ని వెంటనే ఆపాలని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రజల జీవనం స్తంభించిపోయిందని కెటిఆర్ అన్నారు. ఈ వర్షాల వల్ల పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తినష్టం జరిగిందని, ప్రజలు సహాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా, విలాసవంతమైన, లాభదాయకమైన ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. రూ.3,50,000 కోట్ల 2036 ఒలింపిక్స్ నిర్వహణ, రూ.1,50,000 కోట్ల మూసీ సుందరీకరణ, రూ. 225 కోట్ల హైదరాబాద్ బీచ్ ప్రాజెక్టుల గురించి చర్చలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ప్రజల గోడును గాలికొదిలేసి, డబ్బు సంపాదించే పనులపైనే రేవంత్ అండ్ కో దృష్టి పెట్టిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు లేకుండా వ్యవహరిస్తుందని, ఇది ప్రజా పాలన కాదని ట్వీట్ చేశారు. కష్టాలను అధిగమించి మనకు స్ఫూర్తినిచ్చిన అద్భుతమైన క్రీడాకారులను మనం గౌరవించుకోవాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్ చంద్ జయంతిని గుర్తు చేసుకుంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు. ఆటలు మనకు సహకారం, పోరాట స్ఫూర్తిని నేర్పిస్తాయని అన్నారు. 'మనం కిందపడితే అది ముఖ్యం కాదు, మళ్లీ ఎలా పైకి లేచామన్నదే ముఖ్యం' అని పేర్కొన్నారు.




## సీఎంను కలిసిన ఓవైసీ బ్రదర్స్

**హైదరాబాద్, ఆగస్ట్ 29 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసీ,మర్కజీ మిలాద్ జులూస్ కమిటీ సభ్యులు శక్రవారం ఆయన నివాసంలో కలిశారు. మిలాదున్ నబీ సందర్భంగా పురాతన మసీదులు, దర్గాలను అలంకరించాలని, ఉచిత్ విద్యుత్ సరఫరా చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 14న రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శనలకు అనుమతి ఇవ్వాలని కమిటీ సభ్యులు కోరారు.

## సిఎంను కలిసిన సందీప్ రెడ్డి వంగా

**పదిలక్షల చెక్కు విరాళంగా అందచేత**



**హైదరాబాద్,ఆగస్ట్29 :**టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రూ.10 లక్షల విరాళాన్ని సీఎం సహాయ నిధికి అందించారు. ఈ సందర్భంగా తన సొంత బ్యానర్ భద్రకాళి ప్రొడక్షన్స్ తరపున నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా, సందీప్ రెడ్డి వంగా పదిలక్షల చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. శనివారం జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి చెక్కుని అందించారు సందీప్ రెడ్డి వంగా. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా ఎడతెరుపు లేని భారీ వర్షాల కారణంగా ఎంతోమంది నష్టపోయారు. అందువల్ల దర్శకుడు సందీప్ రెడ్డి ఈ సహాయం అందించినట్లు సమాచారం. తెలుగులో అర్జున్ రెడ్డి సినిమాతో ట్రెండ్‌సెట్ చేశాడు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా. టాలీవుడ్ లో హిట్ పడగానే బాలీవుడ్ కి మకాం మార్చి అక్కడ కూడా కబీర్ సింగ్, యానిమాల్ సినిమాలతో హిందీ ప్రేక్షకులను ఫిదా చేశాడు. ఈ క్రమంలోనే ప్రభాస్ హీరోగా 'స్పిరిట్' అనౌన్స్ చేసి టాక్ అఫ్ ది ఇంటర్నేషనల్ గా మారాడు. స్పిరిట్ విషయానికి వస్తే.. ఇప్పటికే, ఈ మూవీ స్క్రిప్ట్ వర్క్ కూడా కంప్లీట్ చేసుకుంది. త్వరలో షూటింగ్ షురూ కానుంది. ఇందుకు సంబంధించిన సన్నాహాలు చకచకా జరుగుతున్నాయి. ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు ప్రభాస్ ఫ్యాన్స్. త్వరలోనే షూటింగ్ అప్డేట్ వచ్చే అవకాశం ఉంది.

## ఓబుళాపురం కేసులో సుప్రీంలో శ్రీలక్ష్మి పిటిషన్

**హైకోర్టు ఆదేశాలపై స్టే విధించిన సుప్రీం**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 29:** ఓబుళాపురం అక్రమ మైనింగ్ వ్యవహారంపై ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మి పేరును తొలగిస్తూ గతంలో తెలంగాణ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ ఆదేశాలను సుప్రీంకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. దీనిపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం కేసులో మరోసారి వాదనలు విని నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ హైకోర్టుకు సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో వాదనల అనంతరం.. ఇటీవల హైకోర్టు తీర్పు వెలువరించింది. శ్రీలక్ష్మి పేరును తొలగించడం కుదరదని, ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ శ్రీలక్ష్మి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం హైకోర్టు ఆదేశాలపై స్టే ఇచ్చింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.

# సమస్యలపై అసెంబ్లీలో నిలదీస్తాం

**సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి**




**సూర్యాపేట,ఆగస్ట్29:** అసెంబ్లీ సమావేశంలో తమ సమస్యలను లేవనెత్తాలని ప్రజలు బీఆర్ఎస్ తలుపు తడుతున్నారు అని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తెలిపారు. తప్పకుండా ప్రజా సమస్యలను అసెంబ్లీలో లెవనేత్తి ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగులు భృతి కోసం, నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్ కోసం, విద్యార్థినులు స్కూటీ- కోసం, రైతులు రుణమాఫీ, రైతు భరోసా, యూరియా, కరెంటు- కోతలపై మమ్మల్ని అడగమని అంటు-న్నారు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వరదలపై ప్రభుత్వానికి సోయి లేదు. సీఎం పాత పద్ధతుల్లో రోత మాటలు.. మంత్రులకు రివ్యూ చేయాలనే సోయి లేదు. గోదావరి, కృష్ణాలో వందలాది టీ-ఎంసీల నీరు సముద్రంలో కలుస్తుందని జగదీశ్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఉదయసముద్రంలో నీరు లేదు.. జిల్లా మంత్రి కోమటిరెడ్డికి సోయి లేదు. ఓ వైపు వర్షాలు, మ-రోవైపు యూరియా కోసం రైతులు పడిగాపులు. కాళేశ్వరం నివేదిక అసెంబ్లీలో పెడితే మాకేం ఇబ్బంది లేదు. అసలు నివేదికను బయట పెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక సంస్థల పేరుతో కాంగ్రెస్ మోసం బయట పడింది. మరో డ్రామాకు తెర తీస్తుంది. హైకోర్టు మూడు నెలల -టైమ్ ఇస్తే, రెండు నెలలు నిద్రపోయి, ఇప్పుడు హడావుడి చేస్తుంది. ఎన్నికల కమిషన్ దుర్మార్గంగా వ్యవహరిస్తుంది. ఓ వైపు వర్షాలు, వరదలు వస్తుంటే సమగ్రంగా లేని ఓటర్ లిస్టులు పెట్టి ప్రజల్ని గందరగోళానికి గురి చేస్తున్నారు. అన్ని ఓటర్ లిస్టులను గ్రామాల్లో బహిరంగపర్చాలి. అందరి అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలి అని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఏసీబీకి చిక్కిన పంచాయితీ కార్యదర్శి



**కరీంనగర్, ఆగస్ట్ 29:** అవినీతి నిరోధక శాఖ అధికారులు ఎన్ని దాడులు చేసినా.. ఎంత మందిని సస్పెండ్ చేస్తున్నా అవినీతి అధికారుల తీరు మారటం లేదు. చిన్న విషయానికి కూడా పెద్ద మొత్తంలో లంచం డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లాలో అలాంటి ఓ లంచగొండి అధికారిని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కరీంనగర్ జిల్లా ఏసీబీ దాడుల్లో లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు పంచాయతీ కార్యదర్శి. వీణవంక మండలం చల్లూర్ గ్రామంలో ఇంటి నెంబర్ అలాట్ చేయడానికి ఇరువై వేల రూపాయలు లంచం డిమాండ్ చేశాడు పంచాయతీ కార్యదర్శి నాగరాజు. దీంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు బాధితుడు. చెప్పిన టైంలో డబ్బులు ఇవ్వాల్సిందిగా చెప్పిన అధికారులు.. బాధితుడి నుంచి 25 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హండెడ్‌గా పట్టుకున్నారు.

## మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: వివేక్



**హైదరాబాద్,ఆగస్ట్29 :** మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్‌నగర్‌లో కార్యకర్తల భేటీలో పాల్గొన్న ఆయన.. మైనార్టీల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పారు. అందరికీ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఒక్క సారి హామీ ఇచ్చామంటే తప్పకుండా నెరవేరుస్తామన్నారు. రహమాత్‌నగర్‌లో రూ.20 కోట్ల పనులు మంజూరు చేశామన్నారు. తొందలోనే ఆ పనులు మొదలుపెడతామని చెప్పారు. రహమత్ నగర్ లో ఉన్న శ్మశాన వాటిక సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు మంత్రి వివేక్. ఈ విషయం గురుంచి కలెక్టర్, వక్ఫ్ బోర్డు చైర్మన్ తో మాట్లాడి స్థలం కోసం సర్వే చేయమని ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. తొందరలోనే మీకు మంచి కబారస్థాన్ నిర్మాణం చేస్తామన్నారు. మంచి స్థలం రోడ్డు సమస్య లేకుండా కబారస్థాన్ నిర్మిస్తామన్నారు. మైనార్టీల కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందన్నారు.

# అసెంబ్లీకి స్వతంత్ర ఎమ్మెల్యేగా వెళ్తా

**ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా ఇప్పుడు స్వేచ్ఛ ఎక్కువ**

**గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్**



**హైదరాబాద్, ఆగస్ట్ 29:** బీజేపీకి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు తాను స్వతంత్ర ఎమ్మెల్యేగా హాజరవుతానని గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. తాను ప్రస్తుతం ఇండిపెండెంట్ ఎమ్మెల్యేనని ఆయన తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో మాట్లాడుతూ.. ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా తనకు ఇప్పుడు స్వేచ్ఛ ఎక్కువ ఉందన్నారు. ఒకప్పుడు అసెంబ్లీలో ఏం మాట్లాడాలన్నా పార్టీ అగ్రనాయకత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉండేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసే సమయం వరకు సభలో మాట్లాడే అవకాశాన్ని పార్టీ ఇచ్చేది కాదని పేర్కొన్నారు. కానీ సభలో తనకు మాట్లాడే అవకాశం ఇస్తే వివిధ అంశాలు లేవనెత్తుతానన్నారు. తనలాగే బీజేపీలో చాలా మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. దీనికి తాజా ఉదాహరణ చేవెళ్ల ఎంపీ వ్యవహారమేనని తెలిపారు. వారిలాగే చాలా మంది పదవులు పోతాయని పార్టీలో జరుగుతున్న ఇబ్బందులపై నోరు విప్పడం లేదన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నా.. వాటిని కొంతమంది సర్వనాశనం చేశారంటూ బీజేపీలోని పలువురు నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఇప్పటివరకూ ఢిల్లీలోని బీజేపీ నేతల నుంచి తనకు ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు. ఒకవేళ వస్తే ఇక్కడ నెలకున్న ఇబ్బందులను వారికి వివరించిన తర్వాతే మళ్లీ ఆ పార్టీలోకి వెళ్తానని స్పష్టం చేశారు. లేకుంటే చచ్చినా.. మళ్లీ ఆ పార్టీలోకి వెళ్లనని ఆయన కరాకండిగా చెప్పారు. ఇక పార్టీలోని పలువురు ఎంపీలు తమ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఒక్క ఎమ్మెల్యేను సైతం గెలిపించలేకపోయారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు, బీసీ బిల్లులపై అసెంబ్లీ సమావేశాలు అనేది కేవలం ప్రజల నుంచి దృష్టి మరల్చడానికి మాత్రమేనని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల నుంచి ముస్లింలను తీసేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంశాన్ని దమ్ముంటే సీబీఐకి అప్పచాలంటూ రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సవాల్ విసిరారు.

## హైదరాబాద్‌లో మరోమారు వర్షం



**హైదరాబాద్,ఆగస్ట్29 :**హైదరాబాద్‌లో మళ్లీ వర్షం దంచికొట్టింది. శుక్రవారం సాయంత్రం పలు చోట్లు భారీ వర్షం కురిసింది. నగరంలోని సికింద్రాబాద్, బేగంపేట్, అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్, బంజారాహిల్స్, మణికొండ, కూకట్ పల్లి తదితర ప్రాంతాల్లో వాన పడుతోంది. దీంతో లోతట్టు ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. పలు చోట్ల రహదారులపై వరద నీరు ప్రవహిస్తుండటంతో వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు గత మూడు నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుండపోత వానలకు కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, తదితర జిల్లాలు ఆగమాగమయ్యాయి. వరద ప్రవాహంలో పలు గ్రామాలు, తండాలు నీట మునిగిపోయాయి. దీంతో చాలా మంది నీరాశ్రులయ్యారు.


## 2లక్షల ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు

**భారీ వర్షాలపై అధికారులన నివేదికలు**

**హైదరాబాద్,ఆగస్ట్29:** తెలంగాణలో భారీ వర్షాల కారణంగా 270 మండలాలు, 2,463 గ్రామాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ వెల్లడించింది. వర్షాలతో వరి, పత్తి, మొక్కజొన్న, టమాట, కంది పంటలకు నష్టం వాటిల్లినట్లు- పేర్కొంది. మొత్తం 2,20,443 ఎకరాల్లో పంటలు దెబ్బతినట్లు- ప్రాథమికంగా అంచనా వేశామని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు జిల్లాలవారీగా పంట నష్టంపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు- వెల్లడించారు. నివేదిక ప్రకారం.. 1,09,626 ఎకరాల్లో వరి, 60,080 ఎకరాల్లో పత్తి, 6,751 ఎకరాల్లో సోయాబీన్, 639 ఎకరాల్లో ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది.

## పోరాచరం ప్రాజెక్టులో చిక్కుకున్న యువకులు

**మెదక్, ఆగస్ట్ 29 :** మెదక్ జిల్లా హవేలీ ఘన్‌పూర్‌లోని పోచారం ప్రాజెక్టు వరద ఉద్ధృతితో పోచంరాల్ వద్ద చిక్కుకున్న 8 మంది యువకులను రక్షించేందుకు ఆర్మీ సిబ్బంది ప్రయత్నాలు చేస్తున్నారు. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం లింగంపల్లికి చెందిన యువకులు వినాయకచవితి రోజు విగ్రహాన్ని తీసుకెళ్లేందుకు హవేలీ ఘన్‌పూర్ వచ్చారు. తిరిగివెళ్లే క్రమంలో పోచారం ప్రాజెక్టు వరదతో అక్కడి వంతెన తెగిపోయింది. అవతలి ఒడ్డున చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఆర్మీ సిబ్బంది సహకారంతో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. శుక్రవారం ఉదయం ఆర్మీ సిబ్బంది అక్కడికి చేరుకుని వారిని రక్షించేందుకు యత్నిస్తున్నారు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
4 కరీంనగర్ శనివారం 30 ఆగస్టు 2025

# సంపాదకీయం



# రైతులకు దెబ్బమీద దెబ్బ!

ఇప్పటికే యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడ్డ రైతులపై దెబ్బమీద దెబ్బ అన్నట్లుగా అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బతీసాయి. పలు జిల్లాల్లో విపరీతమైన భారీ వర్షాలతో పంటలన్నీ నీటమునిగాయి. వేసిన పంటలన్నీ నీటి పాలయ్యాయి. పెట్టుబడులు పూర్తిగా తుడిచి పెట్టుకు పోయాయి. అనేక జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఉత్తకాది రాష్ట్రాల్లోనూ ఇలాగే ఉంది. వరదలు వచ్చిన ప్రతిసారీ పంటనష్టం సకాలంలో అందడం లేదు. ప్రభుత్వం నష్టం అంచనా వేసి ఇచ్చే అరకొర పరిహారం కూడా ఎప్పుడు అందుతుందో తెలియదు. ఇకపోతే యూరియా సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు. దీనిని బట్టి రైతులు ఎంతగా ఇబ్బంది పడుతున్నారో అర్థం చేసు కోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత మాత్రాన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టడం తగదు. బిజెపి నేతలు కూడా స్థానిక సమస్యపై చర్చించకుండా ఇక్కడి ప్రభుత్వంపైనే నిందలు వేసి చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వం పలుమార్లు విన్నవించినా పెద్దగా స్పందించలేదు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కేటాయించిన ఎరువులు కోటాను పరిశీలిస్తే తెలంగాణపై కొంత పక్షపాతం చూపిస్తున్నట్టుగానే కనిపిస్తోంది. ఈ సంవత్సరం పంటల సేద్యం పెరగవచ్చుననే దృష్టితో రాష్ట్రం 20 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించాలని కోరితే, రాష్ట్రానికేంద్రం కేటాయించింది 9.80 లక్షల టన్నులు మాత్రమే. ఆగస్టు ఆఖరినాటికి 8.30 లక్షల టన్నులు సరఫరా చేయాల్సిఉండగా ఈనెల ఆఖరికి వచ్చింది 5.66 లక్షల టన్నులు మాత్రమే. ఆ వివరాలు వ్యవసాయశాఖ మంత్రి పత్రికా ముఖంగా వివరించారు. ఇంకా సుమారు 3 లక్షల టన్నుల లోటు ఉండటం.. సకాలంలో కేంద్రం సరఫరా చేయకపోవటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఎప్పటికప్పుడు వస్తున్న ఎరువులను మానిటరింగ్ చేస్తూ యూరియాను డిమాండ్ ఉన్న ప్రాంతానికి పంపిస్తున్నామని, రైతులు ఎరువులు దొరకవని ఆందోళన చెందనవసరం లేదని ప్రభుత్వంప్రకటించింది. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నాయకులు.. పాలకుల వైఫల్యమే అంటూ, ఎరువులు సరఫరా చేయలేని చేతకాని ప్రభుత్వాలంటూ విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నారు. విమర్శలు, మాటలు పక్కకుపెట్టి యుద్ధప్రాతిపదికన ఎరువులు సరఫరా జరిగేలా చూడమని రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. నిజానిజాలు పరిశీలించకుండా రాష్ట్రంలో ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు చేసుకుంటున్నారు. రైతులు రాత్రింబవళ్లు సహకార బ్యాంకు గోదాముల వద్ద క్యూలైన్లో ఉంటూ.. పట్టా పాస్ బుక్కులు, చివరికి చెప్పులు కూడా క్యూలైన్లులో పెడుతూ, లైన్ లో ఘర్షణలు పడుతూ, కొన్నిచోట్ల లాఠీచార్జీలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? దీనికి బాధ్యులు ఎవరన్నది ఆలోచించాలి. రాష్ట్రాలకు యూరియా కేటాయింపులు, సరఫరా పూర్తిగా కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ పరిధిలో ఉంటాయి. రాష్ట్రం గత ఏడాది వేసిన పంటలను దృష్టిలో పెట్టుకుని 10 శాతం విస్తీర్ణం పెరుగుతుందని అంచనా వేస్తూ కేంద్ర ప్రభుత్వానికి ఖరీఫ్ సీజన్ రాకముందే ప్రణాళిక రూపొందించి, 20 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు కావాలని కేంద్రాన్ని కోరింది. గతంలో ఇచ్చిన 2 లక్షల టన్నులు ఇప్పటికే రాష్ట్రం వద్ద నిల్వలు ఉన్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఎప్పటికప్పుడు పంపుతున్నామని.. రూ. 80,000 కోట్లు సబ్సిడీ భరించామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. యూరియాపై ప్రభుత్వం భరిస్తున్న సబ్సిడీ ఎక్కువగా ఉంది. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. చైనా నుంచే 20 శాతం దిగుమతి చేసుకోవాలి. సబ్సిడీని తగ్గించుకొనే ఎత్తులో భాగంగా తక్కువలో తెప్పించుకొనే ప్రయత్నం చేస్తుందని కేంద్రంపై విమర్శలు ఉన్నాయి. ఏదేమైనా అన్నదాతలకు అగచాట్లు తప్పట్లేదు. ప్రస్తుతం వేసిన పంటలకు 15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రభుత్వాన్ని కోరుతోంది. దాంతో డిమాండు ఎక్కువగా ఉండి.. సరఫరా తక్కువగా ఉండటంతో.. పంపిణీ కేంద్రాల దగ్గర వేకువ జాము నుంచే పడిగాపులు కాస్తున్నప్పటికీ సరుకు కొంతమందికే అందటంతో ఆందోళన మొదలయ్యింది. డిమాండును అడ్డుపెట్టుకొని పలుచోట్ల నల్ల బజారు విక్రయాలు యధేచ్ఛగా రూ.266 బస్తాను రూ. 400 వరకు అమ్ముతున్నారని విమర్శలు వస్తున్నాయి. పారిశ్రామిక అవసరాల కోసం వ్యవసాయ యూరియాను దారి మళ్ళిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. అతిగా రసాయన ఎరువుల వినియోగం, పంట మార్పిడి విధానం లేనందున నేలలో మంచి బ్యాక్టీరియా నశిస్తుంది. అతిగా నీరు పెట్టడం, ఎరువులు, రసాయనాలు వాడటం వల్ల భూసారం క్షీణిస్తుంది. రసాయన ఎరువులు, గుమ్మరిస్తే ఫల సాయం రెట్టింపు కాదు. దీనిపై రైతాంగంలో అవగాహన పెంచడంలో ప్రభుత్వాల వైఫల్యం.. మన ఆహార భద్రతనే ప్రమాదంలోనికి నడుతుంది. సాగు భూములను కాపాడుకోవాలంటే ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు నిర్వహిస్తూ, తగినంత పరిణామంలోనే ఎరువులు చల్లేలా అన్నదాతను చైతన్య పరచాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి హెచ్చరించింది. అయితే మోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క రైతు అనుకూల నిర్ణయం తీసుకోలేదు. అప్పుడప్పుడూ మద్దతు ధరలు పెంచడం తప్ప చేసిందేమీ లేదు. రైతుల సంఘాల నుంచి వ్యతిరేకతలు, ఆందోళనలు వస్తున్నా చర్చించడం లేదు. సాగుచట్టాలు తీసుకుని వచ్చాక అవి ఎందుకు మంచివో చెప్పలేక పోయింది. వాటిని రద్దుచేస్తున్న సమయంలోనూ ఎందుకు రద్దు చేస్తుందో చెప్పలేదు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా జాతీయ సాగు విధానం తీసుకుని రావవడంలోనూ.. దేశీయంగా పంటలను ప్రోత్సహించడంలోనూ విఫలమయ్యింది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న మోడీ పండించిన పంటలను కొనుగోలు చేసే దిక్కు లేకుండా చేసింది. దేశీయంగా పంటలు పండుతున్నా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తున్నారు. దీంతో రైతులు పోరుబాట పడుతున్నారు. ఈ పరిస్థితి నుంచి బయటపడే విధానాలు రావాలి. అందుకు తగిన కృషి చేయాలి.

# లంబాడీ, బంజారాలు, సుగాలీ ఎస్టీలు కాదు

- వారిని జాబితా నుంచి తొలగించాలని పిటిషన్
- విచారణ చేపట్టిన సుప్రీం.. కేంద్ర, రాష్ట్రాలకు నోటీసులు




**న్యూఢిల్లీ, ఆగస్ట్ 29:** లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలోనుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు కాగా, దీనిపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చటంపై గతంలో తెలంగాణ హైకోర్టులో తెల్లం వెంకట్రావు పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ తెల్లం వెంకట్రావు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. లంబాడీ, సుగాలీ, బంజారాలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మెరుగైన స్థానంలో ఉన్నారని పిటిషన్‌లో తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. వారిని ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల కోయ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. శుక్రవారం జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు ధర్మాసనం కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఎస్టీ జాబితా నుంచి వారిని తొలగించాలని కోరుతూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపీ సోయం బాపురావు, మరికొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ల తరపున సుప్రీం కోర్టులో సీనియర్ అడ్వకేట్ అల్లంకి రమేష్ పిటిషన్ దాఖలు చేశారు. బంజారా, లంబాడాలు, సుగాలీలు గిరిజనులు కారని, 1976 వరకు ఉమ్మడి ఏపీలోని తెలంగాణ జిల్లాల్లో వారిని ఎస్టీలుగా పరిగణించలేదని, ఇతర రాష్ట్రాల నుంచి వారు తెలంగాణకు వచ్చి, అప్పటి నుంచి గిరిజనుల హక్కులను కొల్లగొడుతున్నారని పిటిషనర్లు తమ పిటిషన్ లో పేర్కొన్నారు. వాస్తవానికి మొదట బంజారా, లంబాడా, సుగాలీలు బిసి జాబితాలో ఉన్నారని కోర్టులో వేసిన పిటిషన్ లో తెలిపారు. పిటిషన్ విచారణ జరిపిన సుప్రీంకోర్టు జస్టిస్ జే కే మహేశ్వరి, జస్టిస్ బిష్ణోయ్ ధర్మాసనం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో రిజైండర్ దాఖలు చెయ్యాలని ఆదేశాలు జారీ చేసింది.

# సుప్రీం జడ్జిలుగా జస్టిస్ అరాధే, జస్టిస్ పంచోలీలు

## నూతన జడ్జిలతో ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్





**న్యూఢిల్లీ, ఆగస్ట్ 29:** జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీలు సుప్రీంకోర్టు జడ్జీలుగా ప్రమాణస్వీకారం చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్ శుక్రవారం వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇద్దరు కొత్త జడ్జీల నియామకంతో కోర్టులో పూర్తి స్థాయి జడ్జీల సంఖ్య తిరిగి 34కి చేరుకుంది. 2025 నవంబర్ 23న సిజెఐ బి.ఆర్.గవాయ్ పదవీవిరమణ చేసే వరకు సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ విధులు నిర్వహించనుంది. అయితే జస్టిస్ పంచోలీని సుప్రీంకోర్టుకు ఎంపిక చేస్తూ కొలిజీయం తీసుకున్న నిర్ణయంపై ఆసభ్యుల్లో ఒకరైన జస్టిస్ బి.వి.నాగరత్న భిన్నాభిప్రాయం వ్యక్తం చేశారు. భారత హైకోర్టు జడ్జీల సీనియారిటీ– జాబితాలో జస్టిస్ పంచోలి 57వ స్థానంలో ఉన్నారని, ఆయనకంటే సీనియర్లుగా ఉన్న పలువురు ప్రతిభావంతులైన జడ్జీలు ఉన్నారని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు. జస్టిస్ పంచోలికి పదోన్నతి కల్పించాలన్న నిర్ణయం జ్యుడీషియల్ నిర్వహణకు ప్రతికూలంగా ఉందని, ఇది సుప్రీంకోర్టు కొలీజియం విశ్వసనీయతను ప్రమాదంలో పడేస్తుందని అన్నారు. 4:1 మెజారిటీ–తో కొలీజియం ఆగస్ట్ 25న జస్టిస్ అరాధేతో పాటు– జస్టిస్ పంచోలిని సిఫారసు చేసింది. సుప్రీంకోర్టుకు వారి నియామకాన్ని 48 గంటల్లోనే, ఆగస్ట్ 27న ప్రకటించారు. జస్టిస్ పంచోలీ 1968, మే 28న అహ్మదాబాద్‌లో జన్మించారు. 2016 జూన్‌లో గుజరాత్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2023 జులైలో ఆయన పాట్నా హైకోర్టుకు బదిలీ కాగా 2025 జులై 21న పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జస్టిస్ అరాధే 1964లో జన్మించారు. 2009 డిసెంబర్‌లో మధ్యప్రదేశ్ అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2011 ఫిబ్రవరిలో హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2016లో జమ్మూకాశ్మీర్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2018లో మే నుండి ఆగస్ట్ వరకు మూడు నెలల పాటు– దాని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. జస్టిస్ అరాధే కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2022 అక్టోబర్ వరకు దాని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. 2023 జులైలో తెలంగాణ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు అనంతరం 2025 జనవరి 21న బాంబే హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల జాబితాలో జస్టిస్ అరాధే మూడవ స్థానంలో ఉన్నారు. జస్టిస్ పంచోలి 19వ స్థానంలో ఉన్నారు.




# జిల్లాలో వరదల్లో కృషి చేసిన సహాయక బృందాలు

## 775 మందిని కాపాడిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ టీమ్‌లు

**నిజామాబాద్, ఆగస్ట్ 29:** భారీ వర్షాలతో పలుచోట్ల చిక్కుకు పోయిన వారిని రెండు ఎన్డీఆర్ఎఫ్, ఆరు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కాపాడాయి. జిల్లాలో 14 ఆపరేషన్లు నిర్వహించి 775 మందిని కాపాడాయి. రాజంపేట మండల కేంద్రానికి చెందిన ఇప్పకాయల వినయ్‌కుమార్(28) ఇంటి గోడ కూలి మృతిచెందారు. అతను గుండారంపల్లె దవాఖానాలో వైద్యుడిగా పని చేస్తున్నారు. తన ఇంట్లోకి నీళ్లు రావడంతో.. రంధ్రం చేస్తుండగా గోడకూలి పైన పడటంతో అక్కడికక్కడే మృతిచెందారు. బీబీపేట జనగామ గ్రామానికి చెందిన కప్పెర రాజిరెడ్డి(60) బుధవారం సాయంత్రం ఎడ్లకట్టవాగులో గల్లంతయ్యారు. గురువారం ఆయన మృతదేహాన్ని ఎన్డీఆర్ఎఫ్ బృందం వెలికితీశారు. దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలోని ఎడ్లకట్ట వాగులో ఓ వ్యక్తి గల్లంతయ్యారు. ఇదే వాగులో కారులో వెళ్తున్న తండ్రీకొడుకులు వరదలో చిక్కుకున్నారు. వారిని కాపాడటానికి ప్రయత్నిస్తుండగా మధ్యలోనే కొట్టుకుపోయారు. కొద్దిదూరం వెళ్లాక చెట్టును పట్టుకుని ప్రాణాలతో బయటపడ్డారు. జిల్లావ్యాప్తంగా 50కి పైగా పశువులు మృత్యువాతపడ్డాయి. కుండపోత వర్షాలతో నిర్మల్, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాల్లోని పలు కాలనీలు ముంపునకు గురయ్యాయి. శ్రీరామసాగర్, స్వర్ణ ప్రాజెక్టుల నుంచి ఒకేసారి వరద నీరు దిగువకు వదలటంతో నిర్మల్ పట్టణంలోని జీఎన్ఆర్ కాలనీ, ఇందిరానగర్, బోయవాడ, నటరాజ్‌నగర్, భాగ్యనగర్, ప్రియదర్శినీ నగర్, శాంతినగర్ కాలనీల్లోకి భారీగా వరద వచ్చి చేరింది. ప్రధాన వాణిజ్య ప్రాంతమైన శివాజీచౌక్‌లో భారీగా నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలను పోలీసులు దారిమళ్లించారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికలపై బిఆర్ఎస్ అనాసక్తి

## ఎన్నికకు దూరంగా ఉండాలనే యోచనలో పార్టీ?



**హైదరాబాద్, ఆగస్ట్ 29:** ఉప రాష్ట్రపతి ఎన్నికల సమయం దదగ్గర పడుతున్నా విపక్ష బిఆర్ఎస్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కాంగ్రెస్, ఎన్‌డిఎ కూటమిలకు తాము దూరమని ఇప్పటికే కెటిఆర్ ప్రకటించారు. ఈ రెండింటి వల్ల ఒరిగిందేమీ లేదని అంటోంది. దీనిని బట్టి చూస్తుంటే ఉప రాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉండాల ని బిఆర్ఎస్ పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తుంది. ఎన్నికల్లో పాల్గొనడం వల్ల వచ్చే ఉపయోగం ఏమీ లేదని కెటిఆర్ గట్టిగానే వాదిస్తున్నారు. దీంతో వచ్చే నెల 9న జరుగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నకిలో ఎన్‌డిఎ అభ్య ర్థికి గానీ, విపక్షాల అభ్యర్థికి గానీ ఓటు వేయకుండా తటస్థంగా ఉండాలని పార్ట అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. ఈ విషయంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్రానికి సెప్టెంబర్ 9లోపు ఎవరు 2 లక్షల టన్నుల ఎరువులు తీసుకువస్తా రో ఆ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి బిఆర్ ఎస్ మద్దతు ఇస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తేల్చి చెప్పారు. అయితే ఇప్పటివరకు కెటిఆర్ డిమాండ్ పై కాంగ్రెస్ పార్టీ కానీ, బిజెపి పార్టీ స్పందించలేదు. నిజానికి యూరియా సమస్య కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉంటుంది. దీనికి కాంగ్రెస్‌తో పెద్దగా సంబంధం లేదు. అందువల్ల అధికార పార్టీ యూరియా సరఫరా చేస్తే బిజెపికి మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. ఉపరాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ రాజీనామాతో ఇప్పుడు ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికలు జర గబోతున్నాయి. ఓటింగ్ విషయంలో బిఆర్ఎస్ వ్యూహం ఏంటనే విషయం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ ఎన్నికలో పార్లమెంట్ ఉభయ సభల సభ్యులే ఓటర్లు. బిఆర్ఎస్‌ఉకు లోక్‌సభలో ప్రాతినిధ్యం లేదు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, కె.ఆర్ సురేష్ రెడ్డిలు ఎంపీలుగా కొనసాగుతున్నారు. వీళ్లు ఎవరికి ఓటే స్తారనేది ఆసక్తికరంగా మారింది. 2022లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికలలో ఎన్‌డిఎ కూటమి తరఫున ద్రౌపది ముర్ము, ఇండియా కూటమి తరఫున మాజీ కేంద్ర మంత్రి యశ్వంత్ సిన్హా పోటీ చేయగా, అప్పుడు తెలంగాణ సిఎంగా ఉన్న కెసిఆర్ ఇండియా కూటమి అభ్యర్థి యశ్వంత్ సి న్హాకు మద్దతు ప్రకటించారు ప్రస్తుతం ఉప రాష్ట్రపతి ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ ఎలాంటి వైఖరిని తీసుకోబో తున్నారన్నది చర్చనీయాంశంగా మారిం ది. బిజెపిలో బిఆర్ఎస్ పార్టీని విలీనం చే సేందుకు ప్రయత్నాలు జరిగాయనే ప్రచా రం ఇటీవల విస్తృతంగా జరిగింది. ఇలాంటి సమయంలో ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు ఇస్తే బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అనే అంటూ మరోసారి విలీన ప్రచారం తెర మీదికి వ చ్చే అవకాశం ఉంటుందని, ఒకవేళ విపక్షాల అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇస్తే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సపోర్ట్ చేశారన్న ప్రచారం జరుగుతుందని పార్టీ అధి ష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రాధాన్యతల కారణంగా ఎవరికి మద్దతు ఇచ్చినా సమస్య తలెత్తిందని, కాబట్టి ఉపరాష్ట్ర ఎన్నికలో తటస్థంగా ఉ ండడమే ఉత్తమం అని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. కెటిఆర్ కూఆ తన సన్నిహితలు వద్ద ఇలాంటి వ్యాఖ్యలే చేశారని అంటున్నారు. అంతెందుకు బహిరంగంగా కూడా ఆయన ఇవే వ్యాఖ్యలు చేశారు. కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికకుదూరంగా ఉండడమే మంచిదనే అభిప్రాయంలో పార్టీ ఉంది.




# ఇందుమూలంగా..

## కోరుట్ల'లో ఇదోక 'సెన్సిటివ్-వివాదం'

(నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య))

ఓ వైపు తెలంగాణ జిల్లాల్లో 'క్లౌడ్ బరస్ట్ అయ్యి' వర్షం బీభత్సం సృష్టించి జనాలను అతలాకుతలం చేస్తోంటే.. మరోవైపు జగిత్యాల జిల్లా కోరుట్లలో 'పాత్రికేయుల' మధ్య 'టీ-కప్పు'లో తుఫాన్ ఏర్పడింది. ఇది బయట వ్యక్తులు గానీ, శక్తులు గానీ తీర్చలేని 'అత్యంత సున్నితమైన సమస్య'. ఎవరికి వారు 'తగ్గి'.. తమతమ 'ఈగో'లను వదులుకుని 'బాధ్యత'గా ఉండిపోతే గానీ.. ఈ 'సెన్సిటివ్ వివాదం' సద్దుమణిగేలా లేదు. లేదంటే 'కడుపు చింపుకుంటే కాళ్లమీదే పడుతుందని తెలిసీ ఇబ్బందికరమైన పరిస్థితులు సృష్టించుకుంటున్నారు. ఇందులో 'మిడిమిడి-జ్ఞానవంతుల' విశ్లేషణలు 'కొందరి' మైండ్ బ్లాంక్ చేస్తోంటే.. ఈ 'సున్నిత సమస్య'ను 'మరి కొందరు'భూతద్దంలో చూపుతూ 'మైండ్ గేమ్' ఆడుతూ రాక్షసానందం పొందుతున్నారు. ఏ సమాజానికి 'మార్గదర్శులు'గా నిలవాలనుకున్నారో.. 'వారే-వార్'కు కాలుదువ్వుకుంటున్న వైనం చూస్తూ 'కుళ్లిపోయిన సమాజం-కుళ్లికుళ్లి నవ్వుకుంటోంది.! థూ.. వీళ్లెప్పుడు మారతారో.. అంటూ..!

- బయటి వ్యక్తులు-శక్తులు తీర్చలేని 'సున్నిత సమస్య'
- 'కడుపు చింపుకుని-కాళ్లమీద వేసుకునే..' ఇబ్బందికర పరిస్థితి
- ఆదర్శంగా నిలవాల్సిన 'వారే'.. 'వార్'కు కాలు దువ్వుకుంటున్న 'వైనం'
- అన్నీ 'తెలిసిన-బాధ్యులు'.. అనవసరపు ప్రచారంలో తలమునకలు
- 'ఫ్రెండ్లీ'గా సామాన్యులకు 'బాసట'గా నిలవాలని ఆకాంక్షిస్తున్న సబ్బండవర్ణాలు
- 'ఓ-కొందరు' చాటుమాటుగా 'రెచ్చగొడుతూ' చోద్యం చూస్తున్న తీరు ఆక్షేపణీయం
- ఇకనైనా.. 'మా బలం.. మన బలగమై' ఐక్యంగా ఉండాలని అందరి కోరిక

### ఔనూ! ఇంతకూ ఈ వివాదమేంటో?

ముచ్చట 'ఆదర్శమైందే'. కానీ, 'అతి నమ్మకం.. ఓవర్ లుక్.. అభద్రతాభావం.. గిల్టీ ఫీలింగ్.. అత్యాశ.. పదవీ వ్యామోహం.. పరాన్నజీవి మనస్తత్వం.. కీలుబొమ్మ వైఖరి వల్ల.. సాధారణంగా ముగిసిపోయే 'ఇష్యూ'.. సమస్యాత్మకంగా మారింది. కోరుట్ల'లో 'చిన్నచూపు'కి.. 'చులకన భావానికి'.. రాజకీయ.. అధికార.. వ్యాపార వర్గాల వద్దే కాకుండా 'సహచర-పాత్రికేయ' మిత్రుల వద్దా 'నిత్యం-హేళన'కు గురికాబడుతుండడంతో 'ఆ-రెండు గ్రూపు'లూ ఒక్కటవుదామని 'సూత్రప్రాయం'గా అంగీకరించాయి. చెరో 30 మంది 'ప్రెస్ మిత్రులు' ఉన్న 'మా-ప్రెస్ క్లబ్'.. 'మన-ప్రెస్ క్లబ్'లు ఈ వినాయక చవితికి 'గణపతి'ని సంయుక్తంగా పెట్టుకుందామని ఒక చోట సమావేశమయ్యారు. ఈ చర్చలో 'రాష్ట్ర స్థాయి..జిల్లాస్థాయి' విలువ కలిగిన సహచర మిత్రుల సమక్షంలో సుదీర్ఘంగా సాగిన చర్చల్లో 'వేడుకలు' చేద్దాం కానీ, అసలు 'ఈ-రెండు క్లబ్' ఒక్కటిగా కలిపేయండి.. ఐక్యంగా మరింత బలంగా ఎదగండని చేసిన సూచనకు 'ఇరు-ప్రెస్ క్లబ్-ల అధ్యక్షులు' ఒక అంగీకారానికొచ్చి రెండింటినీ కలిపేశారు.! ఇందుకు సాక్ష్యంగా 'ఒక ఒప్పందం పత్రం' కూడా రాసుకుని సంతకాలూ చేసుకున్నారు.ఇరు గ్రూప్ లు 'రద్దు' పర్చుకుని 'వాట్సాప్ గ్రూప్'లనూ రిమూవ్ చేయాలని తీర్మానించుకున్నారు..కొత్తగా 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్-కోరుట్ల'గా నామకరణం కూడా చేసుకున్నారు. అనంతరం 'గ్రూప్-ఫోటో' దిగి మీడియాకు 'నూతన కార్యవర్గాన్ని' ఎన్నుకున్నామని ప్రచూర నిమిత్తం పంపించారు. ఇక్కడే..'అసలు-ట్విస్ట్' తెరపైకి వచ్చింది.

### మళ్లీ.. ఇదేంటి?

'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్-కోరుట్ల' గా నూతనంగా ఒక ప్రెస్ క్లబ్ ఆవిర్భవించిందని మర్నాడు పలు దినపత్రికల్లో వచ్చిన 'వార్త'లను చూసిన 'తోటి మిత్రులు' తీవ్ర అభ్యంతరం తెలిపి.. వారి 'అధ్యక్షుడి'పై తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. మాయందరి సమ్మతి లేకుండా 'నీవొక్కడివే' ఎలా 'మా-ప్రెస్ క్లబ్'లో 'మన-ప్రెస్ క్లబ్'ను విలీనం చేస్తావంటూ వారి కార్యవర్గ సభ్యులు నిలదీశారు. దానికి 'అత్యవసర సమావేశాని'కి రమ్మని పిలిచారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు నిరీక్షించినా.. మాట్లాడేందుకు రాలేదని.. 20-30 సార్లు ఫోన్ చేసినా ఒక్కసారి కూడా అటెండ్ చేయలేదని ఆగ్రహించి 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' గౌరవాధ్యక్షులను పిలిపించారు. వారితో 'తమ అభ్యంతరాలను.. తమ ఆకాంక్షలను..' వారి ముందుంచారు. ఒక్క 'తమ-పాత అధ్యక్షుడి'ని కాకుండా మీరు ఎవరు చూపిన వ్యక్తి అధ్యక్షుడైనా పర్లేదూ 'మేమంతా మీవెంట' ఉంటామని, దానికి తోడు 'మాపాత కార్యవర్గం'లో ఉన్న బాధ్యతలను తమకు ఇస్తే అందరం వచ్చేస్తామని 'ఒక-కండీషన్' పెట్టారు. దీనికి 'గౌరవాధ్యక్షులు' అంగీకరించడంతో 'తామంతా-ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్-కోరుట్ల'లో మనస్ఫూర్తిగా చేరుతున్నట్టు ఒప్పందపత్రం రాసిచ్చారు. ఒక 'గ్రూప్-ఫొటో'దిగి 'తాజా కార్యవర్గాన్ని' ప్రచూరించమని మీడియాకు పంపించారు. ఇదిగో ఇక్కడ మొదలైంది 'అసలు-పంచాయతీ'.




### అగో మళ్లీ.. ఈ 'కొత్త పంచాయతీ' ఏందీ.?

'రెండు-ప్రెస్ క్లబ్'ల విలీనం తర్వాత ఏర్పడ్డ కార్యవర్గంలో నుంచి తనను 'అధ్యక్షులు'గా ఎందుకు తొలగించారు.? అని సూటిగా ప్రశ్నించకుండా..'బయటి వ్యక్తులతో..సోషల్ మీడియా'లో విలీనం చేయబడ్డ 'ప్రెస్ క్లబ్'ను యధాతధంగా కొనసాగిస్తున్నామని 'పోస్ట్' చేయడంతో కోరుట్ల ప్రజల్లో అయోమయం సృష్టించారు.రద్దైన గ్రూప్‌ను వాట్సాప్ నుంచి తొలగించమని చెప్పినా తొలగించకపోవడం.. నూతనంగా ఏర్పాటైన 'గ్రూపు'లో తన సభ్యులను చేర్చకపోవడం వెనుక 'ఆ-అధ్యక్షుడి' ఆంతర్యం ఏంటన్నది ఎవరికీ అంతుచిక్కని ప్రశ్నగా మారింది.పైగా..తమ సమ్మతి లేకుండా 'అధ్యక్షుడు' ఎలా విలీనం చేస్తారని తీవ్ర అభ్యంతరం తెలిపిన ఆ సభ్యుల్లో 'కొందరి'ని..దొరికినోన్ని దొరికినట్టు ఫోన్ లాక్కుని 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' గ్రూప్ నుంచి 'లెఫ్ట్' కొట్టేయడం చేశారు.అంటే అతను మీ గ్రూప్ లో సభ్యులుగా ఉండడానికి 'ఇష్టం' పడట్లేదన్న మెసేజ్ ఇద్దామనుకున్నారు.కానీ, ఆ బలవంతంగా తొలగింపబడ్డ సభ్యులు ఫోన్ చేసి 'స్వచ్ఛంధంగా' తమను తిరిగి చేర్చుమని అడిగి చేరుతుండడం విశేషం.ఇదిలా ఉండగా 'కొందరు' మిడిమిడి జ్ఞానవంతులు అతనికి చేరువై 'స్వతహాగా-మంచోడే'ఐన ఆ అధ్యక్షులవారి బ్రెయిన్ ను వాష్' చేస్తూ..లేనిపోని అపవాదులు సృష్టిస్తూ.. అభాండాలు వేస్తూ..ప్రజల్లో గందరగోళం సృష్టిస్తూ.. అతన్ని 'తప్పుదోవ'పట్టిస్తూ 'తమ-మైండ్ గేమ్'ను షురూ చేశారు.ఈ పరిణామాలన్నీ కూడా సమాజంలో నిత్యం గమనించే 'రాజకీయ-అధికార-వ్యాపార-సామాన్య జనాలు' జాగ్రత్తగా చూస్తూ వింటూ తమకలవాటైన పద్ధతిలో నర్మగర్భంగా నవ్వుకుంటూ 'మౌనం'వహిస్తున్నారు.





## ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్ వినాయకుడికి కోరుట్ల ఎస్సై పూజలు

**నేటి సాక్షి, కోరుట్ల:** కోరుట్ల పట్టణంలోని లోని 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' ఆధ్వర్యంలో శ్రద్ధా భక్తులతో కొలువైన శ్రీ వినాయకుడి పూజలో స్థానిక ఎస్ఐ చిరంజీవి ప్రత్యేకంగా పాల్గొన్నారు. గణపతి ఆరాధనలో భాగమై ప్రజలతో కలసి పూజ నిర్వహించిన ఎస్ఐ దర్శనమే అక్కడి వాతావరణాన్ని మరింత భక్తిమయంగా మార్చింది. పూజారి మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా సాగిన పూజలో గణపతి హోమం, ప్రత్యేక నైవేద్యాలు, ఆరతి నిర్వహించారు. ఈ క్రమంలో ఎస్ఐ స్వయంగా గణనాథుడికి నైవేద్యం సమర్పించి, ఆరతి ఇచ్చి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఎస్ఐ చిరంజీవి మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగ మన సమాజంలో ఐక్యత, సత్సంకల్పానికి ప్రతీక అని, ప్రజలకు సేవ చేసే ప్రతి ఒక్కరికి గణపతి ఆశీస్సులు తోడుగా ఉంటాయాన్నారు. పాత్రికేయులు సమాజానికి కండ్లులాంటి వారని, ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడంలో వారి కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' అధ్యక్షుడు చిలువేరి లక్ష్మీరాజం, ప్రధాన కార్యదర్శి కత్తిరాజ్ శంకర్, ఉపాధ్యక్షులు గిన్నెల శ్రీకాంత్,సహాయ కార్యదర్శులు వనతడుపుల సంజీవ్, జాకీర్ హుస్సేన్, లీగల్ అడ్వైజర్ బద్రి సృజన్, సాంబార్ మహేష్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

### కాసేపు స్నేహపూర్వక ముచ్చట్లు

పూజ అనంతరం ఎస్ఐ చిరంజీవి ప్రజలతో, పాత్రికేయులతో ముచ్చటించారు. వినాయక చవితి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.'నిమజ్జన' వేడుకల్లో కూడా సామరస్యంగా.. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకుని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఎస్ఐ చిరంజీవి సూచించారు.

## రోగితో కాదు.. రోగంతోనే విలేకరుల పోరాటం

ఇదే అదనుగా 'విభజించి పాలించు' అన్న సూత్రాన్ని నరనరాన జీర్ణించుకున్న 'కొందరు' అస్సలైంది.. మంచిగైందని రెచ్చగొడుతూ.. ఇరువైపులా ఉన్న పాత్రికేయులను మరింత 'చులకన' చేస్తూ.. 'హేళన'గా మాట్లాడుతూ చోద్యం చూస్తున్నారు. 'కలిసి ఉంటే కలదు సుఖమ'ని భావించి 'ఐక్యంగా' ఉండాలని ప్రోత్సహించాల్సిన వారే.. ఐకమత్యంగా ఉంటే మా నోటి కాడి తిండి ఎక్కడపోతుందోని కొందరు.. వీరందరూ విడివిడిగానే ఉండాలి.. నిత్యం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ.. పుల్లలు పెట్టుకుంటూ.. బురద చల్లుకుంటూ మరింత 'చీప్'గానే ఉండిపోవాలని వీలైనంత దుష్ప్రచారానికి ఒడిగట్టారు. ఇందులో భాగమే 'చట్టరీత్యా చర్యలు-పోలీసు కేసులు ' ఇతరత్రా బలం-బలహీనతలపై దాడులు చేయాలని కుట్రలు పన్నడం.ఇక్కడ అందరూ 'గుర్తుంచుకోవాల్సిన-విషయం' ఇరు గ్రూపుల్లోనూ ఉన్నది 'విలేకరు'లే కదా.? వీరి వివాదాన్ని ఎవరు పరిష్కరిస్తారు? విలేకరుల మధ్య 'పంచాయతీ'లో తలదూర్చి ఎవరు తలదించుకునే ధైర్యం చేస్తారు? 'ఐనా-ఎవరి-మర్యాద' వారు కాపాడుకుంటారు.! లేదా.. దీన్నీ ఆధారంగా చేసుకుని వారూ మరింతగా 'చులకనగా' చూసేందుకు 'అలుసు'గా తీసుకుంటారు.! అందరూ కలిసి కట్టుగా ఉండి..తమకెదురయ్యే సామాజిక సమస్యలు.. బెదిరింపులు.. లీగల్ ఇష్యూలు.. వ్యక్తిగత సమస్యలు.. సామూహికంగా 'పరిష్కరించు'కోవాలని పెట్టుకునే 'క్లబ్'లనూ 'రాజకీయం' చేయడం వెనుక ఎలాంటి వ్యక్తులున్నరో.? వాళ్ల లక్ష్యమేంటో 'సున్నిత మనస్కులు' గ్రహించాలి.ఈ 'రాద్ధాంతం' ఎందుకు చేస్తున్నారో గ్రహించి 'బజార్నపడి ఇజ్జద్దీసుకునే' కంటే.. ఇకనైనా 'మన పోరాటం-సామాజిక రోగంపైనే కానీ, సామాజిక చీడపురుగు'లపై కాదని తెలుసుకుంటే 'అందరికీ' మంచిది.! లేదంటే అన్ని వర్గాల వారూ 'మైండ్ గేమ్-క్రీడాకారులే'కదా.? ఇక్కడ 'ఎవడి సినిమాలో వాడే హీరో' అందరికీ అన్ని రకాల 'గేమ్'లు ఆడొచ్చు.. అని 'చాటుమాటు-క్రీడాకారులు' గుర్తుచేసుకుంటే బావుంటుందని 'బుద్ధిజీవులు' అభిప్రాయపడుతున్నారు.!



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..





# అల్లం క్రమం తప్పకుండా ఉపయోగిస్తే హాని కలుగుతుందా?



అల్లం అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తున్న సంగతి తెలిసిందే. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, వికారాన్ని తగ్గించడానికి, వాపును తగ్గించడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి, గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి, ఒత్తిడిని తగ్గించడానికి, కండరాల నొప్పిని తగ్గించడానికి సహాయపడుతుంది. ఇలా అనేక ప్రయోజనాలు ఉండటంతో అల్లంను చాలా మంది అదే పనిగా వంటల్లో ఉపయోగిస్తారు. అయితే, ప్రతిదానికీ ప్రయోజనాలు ఉన్నట్లే, దీనికి కూడా కొన్ని దుష్ప్రభావాలు ఉన్నాయి.

అల్లం సాధారణంగా సురక్షితమైనది అయినప్పటికీ, ఎక్కువ మోతాదులో తీసుకుంటే, ముఖ్యంగా రోజుకు 3-4 గ్రాముల కంటే ఎక్కువగా తీసుకుంటే గుండెల్లో మంట, విరేచనాలు, రిఫ్లక్స్ వంటి జీర్ణశయాంతర సమస్యలు రావచ్చు. అల్లం రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని పెంచుతుంది, కాబట్టి రక్తస్రావ రుగ్మతలు ఉన్నవారు లేదా రక్తం పల్చబడే మందులు వాడేవారు అల్లం ఉపయోగించే విషయంలో వైద్యుడిని సంప్రదించడం మంచిది.

పరిమితి:

అల్లం వాపు, జ్వరం లేదా నొప్పిని తగ్గించే నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది, కానీ ఇది రక్తాన్ని పలుచగా కూడా చేస్తుంది. అల్లం తరచుగా కడుపుకు మంచిదని భావిస్తారు, కానీ దానిని అధికంగా తీసుకోవడం వల్ల వ్యతిరేక ప్రభావం ఉంటుంది. అల్లం ఎక్కువగా తినడం వల్ల గుండెల్లో మంట, గ్యాస్, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలు వస్తాయి. ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్‌లో జరిపిన ఒక అధ్యయనం ప్రకారం, కొంతమంది సున్నితమైన వ్యక్తులలో, అల్లం కడుపు పొరను చికాకుపెడుతుంది. జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. అల్లం రక్తంలో చక్కెర, రక్తపోటును నియంత్రించే మందులను ప్రభావితం చేస్తుంది. ఇది డయాబెటిస్ మందుల ప్రభావాన్ని పెంచుతుంది. ఇది హైపోగ్లైసీమియా (చాలా తక్కువ రక్తంలో చక్కెర) కు కారణమవుతుంది.

రోజుకు 3 నుండి 4 గ్రాముల అల్లం తీసుకోవడం సురక్షితం. గర్భిణీ స్త్రీలు ఒక గ్రాముకు పరిమితం చేయాలి. మీకు ఏదైనా ఆరోగ్య సమస్యలున్నట్లయితే లేదా మందులు వాడుతున్నట్లయితే, అల్లం వాడకం ప్రారంభించే ముందు మీ వైద్యుడిని తప్పకుండా సంప్రదించండి.

**అలెర్జీల ప్రమాదం**

కొంతమందికి అల్లం అలెర్జీ ఉండవచ్చు. లక్షణాలు తేలికపాటి దద్దుర్లు నుండి శ్వాస సమస్యల వరకు ఉండవచ్చు. మీకు అల్లం అలెర్జీ ఉందని మీరు అనుమానించినట్లయితే, దానిని తినకుండా ఉండండి.

**గర్భధారణలో జాగ్రత్తలు**

గర్భిణీ స్త్రీలు అల్లం అధికంగా తీసుకోవడం వల్ల గర్భస్రావం జరగవచ్చు లేదా పిండం అభివృద్ధిపై ప్రభావం చూపుతుంది. ఒక అధ్యయనం ప్రకారం, గర్భిణీ స్త్రీలు తాము తీసుకునే అల్లం మొత్తాన్ని పరిమితం చేయాలి. అందువల్ల, అల్లం ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుంది, కానీ దానిని సమతుల్య పరిమాణంలో తీసుకోవాలి.

# అశ్వగంధ పొడితో టీ తయారు చేసి రోజూ తాగండి..

## అనేక లాభాలు కలుగుతాయి..!



ఆయుర్వేదంలో అశ్వగంధను ఒక శక్తివంతమైన మూలికగా చెబుతారు. దీనికి ఎంతో చరిత్ర ఉంది. అశ్వగంధలో అడాప్టొజెనిక్ గుణాలు ఉంటాయి. అంటే ఒత్తిడిని తగ్గిస్తుందన్నమాట. అశ్వగంధ మనకు ఆయుర్వేద షాపుల్లో పొడి లేదా ట్యాబ్లెట్ల రూపంలో లభిస్తుంది. ట్యాబ్లెట్లను డాక్టర్ సూచన మేరకు వాడుకోవాలి. ఇక పొడిని చాలా మంది ఉపయోగిస్తారు. దీన్ని నీటిలో వేసి మరిగించి డికాషన్‌లా తయారు చేసి తాగవచ్చు. అశ్వగంధ టీని రోజూ ఒక కప్పు మోతాదులో తాగడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. రోజూ మీరు తాగే టీ, కాఫీలకు బదులుగా అశ్వగంధ టీ ని ఉదయం లేదా సాయంత్రం ఒక కప్పు మోతాదులో తాగండి. అనేక ప్రయోజనాలను పొందవచ్చు. పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. అశ్వగంధ అనేక వ్యాధులకు ఔధషంగా పనిచేస్తుంది. దీన్ని ఆయుర్వేదంలో పలు ఔషధాల తయారీలోనూ ఉపయోగిస్తారు. అశ్వగంధను రోజూ ఉపయోగిస్తే అనేక రోగాలు తగ్గిపోతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

**ఒత్తిడి అధికంగా ఉంటే..**

అశ్వగంధ టీని తాగడం వల్ల ఇందులో ఉండే అడాప్టొజెనిక్ గుణాలు మన శరీరంలో కార్టిసాల్ స్థాయిలను తగ్గిస్తాయి. కార్టిసాల్ అనేది ఒత్తిడిని కలగజేసే హార్మోన్. కనుక అశ్వగంధ టీని తాగితే కార్టిసాల్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో ఒత్తిడి మాయమవుతుంది. మానసిక ఆందోళన తగ్గుతుంది. మనస్సు ప్రశాంతంగా మారుతుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. అశ్వగంధ టీని రాత్రి పూట సేవిస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. దీంతో పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి తగ్గుతుంది. అశ్వగంధ మన నాడీ మండల వ్యవస్థను ప్రశాంతగా మారుస్తుంది. దీని ఆందోళన, ఒత్తిడి సులభంగా తగ్గి నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి సమస్య ఉన్నవారు అశ్వగంధ టీని రోజూ రాత్రి పూట తాగుతుంటే ఎంతగానో మేలు జరుగుతుంది.

**రోగ నిరోధక వ్యవస్థకు..**

అశ్వగంధలో ఇమ్యునో మాడ్యులేటింగ్ గుణాలు ఉంటాయి. అందువల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. తెల్ల రక్త కణాలు అధికంగా ఉత్పత్తి అవుతాయి. ఇవి ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాయి. దీంతో వ్యాధులు తగ్గుతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం అశ్వగంధ జ్ఞాపకశక్తిని పెంచుతుంది. ఏకాగ్రతను మెరుగు పరుస్తుంది. మెదడు చురుగ్గా పనిచేసేలా చేస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడు కణాలను రక్షిస్తాయి. దీంతో మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. మతిమరుపు తగ్గుతుంది. అశ్వగంధలో విథనోలైడ్స్ ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. శరీరంలో అంతర్గతంగా, బాహ్యంగా ఉండే వాపులను ఇవి తగ్గిస్తాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే ఆర్థరైటిస్ సమస్య నుంచి బయట పడవచ్చు.

**శక్తి, సామర్థ్యాలకు..**

అశ్వగంధ శారీరక శక్తిని మెరుగు పరుస్తుంది. ఈ టీని తాగుతుంటే శరీర శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. వ్యాయామం చేసేవారు, శారీరక శ్రమ చేసేవారు ఈ టీని సేవిస్తే త్వరగా కోలుకుంటారు. నీరసం, అలసట తగ్గిపోతాయి. మళ్లీ శరీరానికి ఉత్సాహం, ఉత్తేజం లభిస్తాయి. చురుగ్గా పనిచేయగలుగుతారు. రోజంతా శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. అశ్వగంధ మనకు మార్కెట్‌లో పొడి రూపంలో అధికంగా లభిస్తుంది. అశ్వగంధ మొక్క వేర్ల నుంచి ఈ పొడిని తయారు చేస్తారు. వేర్లు లభిస్తే వాటిని తెచ్చి ఎండబెట్టి వాటితో మీరు కూడా పొడి తయారు చేసుకుని నిల్వ చేసుకోవచ్చు. ఈ పొడిని నీటిలో వేసి మరిగించి తరువాత వడకట్టి ఆ నీళ్లు గోరువెచ్చగా ఉండగానే అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగవచ్చు. లేదా నేరుగా అయినా తాగవచ్చు. ఇలా అశ్వగంధ టీని సేవిస్తుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# ఉసిరితోనూ సైడ్ ఎఫెక్ట్స్..

## వీటిని ఎవరు తినకూడదంటే..



ఆయుర్వేద, యునానీ చికిత్సలో విరివిగా వినియోగించే ఉసిరిలో ఔషధ గుణాలు మెండుగా ఉన్నాయి. వీటిల్లో యాంటీఆక్సిడెంట్స్, విటమిన్ సీ, పీచు పదార్థం, యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు సమృద్ధిగా ఉన్నాయి. రోగనిరోధక శక్తి, జీర్ణశక్తి, చర్మ సౌందర్యం, బ్లడ్ షుగర్‌పై నియంత్రణను ఉసిరి మెరుగుపరుస్తుంది. ఉసిరిలో ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ ఇది అందరికీ తగినది కాదని నిపుణులు చెబుతున్నారు. మరి ఉసిరి విషయంలో పాటించాల్సిన జాగ్రత్తలు ఏవో ఈ కథనంలో తెలుసుకుందాం.

రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా ఉన్న వారు ఉసిరి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఉసిరిలోని పాలీఫీనాల్స్ ఇన్సులీన్ సెన్సిటివిటీని పెంచి రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గేలా చేస్తాయి. కాబట్టి హైపోగ్లైసీమియా సమస్య ఉన్న వారు ఉసిరిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలో బాగా తగ్గి తలతిరిగినట్టు ఉండటం, అలసట, కన్ఫ్యూజన్ వంటివి కలగడంతో పాటు మూర్ఛపోయే ప్రమాదం కూడా ఉంది.

కడుపులో ఇబ్బందులు ఉన్న వారు కూడా దీని జోలికి వెళ్లకూడదని నిపుణులు చెబుతున్నారు. విటమిన్ సీ అధికంగా ఉండే ఉసిరికి ఆమ్ల స్వభావం ఎక్కువ. దీని వల్ల పొట్ట లోపలి పొరల్లో చికాకు పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి, యాసిడ్ రిఫ్లక్స్, అల్సర్స్, కడుపులో నొప్పి ఉన్న వారు ఉసిరిని కాస్త తక్కువగా తినాలి.

ఉసిరిలో రక్తాన్ని పలుచగా చేసే గుణాలు ఉంటాయి. కాబట్టి, ఆస్పిరిన్, క్లోపిడోగ్రల్ వార్ఫేరిన్ వంటి బ్లడ్ థిన్నర్స్ ఔషధాలను వాడే వారు కూడా ఉసిరిని కాస్త తక్కువగా తినాలి. లేకపోతే రక్తస్రావం ముప్పు మరింత పెరుగుతుంది. సర్జరీలు, గాయాలకు చికిత్స తరువాత ఉసిరికి దూరంగా ఉండటం మంచిది.

ఉసిరిలోని విటమిన్ సీ వల్ల కిడ్నీ సమస్యలు ఉన్న వారికి ఇబ్బందులు పెరిగే అవకాశం ఉంది. శరీరంలో విటమిన్ సీ.. ఆక్సాలేట్ అనే రసాయనం కింద మారుతుంది. దీని వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడే అవకాశం ఉంది. కాబట్టి, రోగులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలి.

గర్భంతో ఉన్న మహిళలు, పాలిచ్చే తల్లులు కూడా ఉసిరి విషయంలో కాస్త అప్రమత్తత పాటించాలని కొందరు చెబుతారు. గర్భంతో ఉన్న మహిళలు పచ్చి ఉసిరి తింటే జీర్ణవ్యవస్థలో ఇబ్బందులు, మోషన్స్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

ఉసిరి వల్ల అలర్జీ ప్రమాదం చాలా తక్కువే అయినప్పటికీ ఈ అంశాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఫుడ్స్ కారణంగా దురదలు, స్కిన్ ర్యాష్ వంటి సమస్యలు బారిన పడ్డ వారు ఉసిరికి దూరంగా ఉంటేనే బెటర్ అని నిపుణులు చెబుతున్నారు.

రోజూ ఎంత మోతాదులో తినాలంటే..?

# ఎండు కొబ్బరిని తినడం వల్ల ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?



ఎండు కొబ్బరిని మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. దీంతో కూరలు చక్కని రుచి, రంగును కలిగి ఉంటాయి. ఎండు కొబ్బరిని స్వీట్ల తయారీలోనూ ఉపయోగిస్తుంటారు. ఎండు కొబ్బరితో తయారు చేసే స్వీట్లు ఎంతో రుచిగా ఉంటాయి. ఎండు కొబ్బరిలో అనేక ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. ఈ కొబ్బరిలో ఫైబర్, మినరల్స్ కూడా ఉంటాయి. దీని వల్ల మన శరీరానికి పోషణ లభిస్తుంది. ఎండు కొబ్బరిలో మీడియం చెయిన్ ట్రై గ్లిజరైడ్స్ (%వీజుం%) ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. రోజూ ఎండు కొబ్బరిని నేరుగా కూడా తినవచ్చు. దీంతో అనేక లాభాలను పొందవచ్చు. ఎండు కొబ్బరిని తినడం వల్ల అందులో ఉండే లారిక్ యాసిడ్ శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

**జీర్ణ వ్యవస్థకు..**

ఎండు కొబ్బరిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల దీన్ని తింటే రోజూ మనకు కావల్సిన ఫైబర్ సులభంగా లభిస్తుంది. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది. ఎండు కొబ్బరి ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఎండుకొబ్బరిలో ఉండే ఎంసీటీలు లివర్‌లో శక్తిగా మార్చబడతాయి. కనుక దీన్ని తింటే శరీరానికి తక్షణమే శక్తి లభిస్తుంది. శరీర మెటబాలిజం పెరుగుతుంది. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు, అథ్లెట్లకు మేలు జరుగుతుంది. ఎంత పనిచేసినా అలసట, నీరసం రావు. శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. ఎండు కొబ్బరిలో అనేక రకాల మినరల్స్ ఉంటాయి. ఇందులో ఉండే మాంగనీస్ ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. మెటబాలిజం పెరిగేలా చేస్తుంది.

**రక్తం వృద్ధి చెందేందుకు..**

ఎండు కొబ్బరిలో అధికంగా ఉండే కాపర్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఎర్ర రక్త కణాలు నిర్మాణం అయ్యేలా చేస్తుంది. మనం తిన్న ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం శోషించుకునేలా చేస్తుంది. దీంతో రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. ఎండు కొబ్బరిలో ఉండే ఐరన్ మనల్ని ఉల్లాసంగా మార్చి ఉత్తేజంగా ఉండేలా చేస్తుంది. నీరసం, అలసటను తగ్గిస్తుంది. ఎండు కొబ్బరిలో సమృద్ధిగా ఉండే ఫైబర్ వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు రక్తంలో నెమ్మదిగా గ్లూకోజ్‌గా మారుతాయి. దీని వల్ల షుగర్ లెవల్స్ పెరగకుండా ఉంటాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఇలా ఎండు కొబ్బరిని తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

**ఎంత తినాలి..?**

ఎండు కొబ్బరి ఆరోగ్యకరమే అయినప్పటికీ దీన్ని రోజూ మోతాదులోనే తినాల్సి ఉంటుంది. రోజుకు 2 టేబుల్ స్పూన్ల వరకు అంటే 15 నుంచి 30 గ్రాముల మేర తినవచ్చు. దీన్ని బెల్లంతో కలిపి తింటే ఇంకా మంచిది. దీని వల్ల పోషకాలను అధికంగా పొందవచ్చు. తురిమిన ఎండుకొబ్బరిలో క్యాలరీలు అధికంగా ఉంటాయి. కనుక ఎండు కొబ్బరిని తినదలిస్తే నేరుగా తింటేనే మంచిది. ఎండు కొబ్బరిలో శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ చెబుతున్న ప్రకారం మనకు రోజుకు లభించే క్యాలరీల్లో 5 శాతం వరకు క్యాలరీలు మాత్రమే శాచురేటెడ్ కొవ్వుల ద్వారా లభించాలి. కనుక కొలెస్ట్రాల్ లేదా గుండె జబ్బులు ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు మాత్రమే ఎండు కొబ్బరిని తినాల్సి ఉంటుంది. ఎండు కొబ్బరిని ఎట్టి పరిస్థితిలోనూ చక్కెరతో కలిపి తినకూడదు.

# బౌలర్లు ఎవరైనా నాకు ఒక్కటే



## టీమ్ఇండియా సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ

టీమ్ఇండియా సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ సిక్సులు బాదడంలో చాలా స్పెషల్. బుల్లెట్లలా దూసుకొస్తున్న బంతులను సైతం రోహిత్ స్టాండ్స్‌కు మళ్లించగలడు. ఇక బౌన్సర్‌ను అతడు కొట్టే పుల్ షాట్‌కు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అందుకే అతడికి హిట్‌మ్యాన్ అనే పేరుంది. అలా ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన లిస్ట్‌లో రోహిత్ టాప్‌లో ఉన్నాడు. తాజాగా రోహిత్ ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో పాల్గొన్నాడు. ఇందులో అతడికి ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. ఎవరి బౌలింగ్‌లో సిక్సులు కొట్టేందుకు ఆసక్తి చూపిస్తారు? అని యాంకర్, రోహిత్ శర్మను ప్రశ్నించారు. దీనికి హిట్‌మ్యాన్ ఏ బౌలర్ పేరును చెప్తాడు? ఎలా స్పందిస్తాడో అని ఆసక్తిగా చూశారు. కానీ, రోహిత్ ఆన్సర్ అత్యంత ఆసక్తిగా ఉండడం విశేషం. మరి అతడు ఏమన్నాడంటే "నిజంగా చెబుతున్నా, నేను ప్రతీ బౌలర్ బౌలింగ్‌లో హిట్టింగ్ ఆడడానికి ఇష్టపడతాను. ప్రత్యేకంగా ఫలానా బౌలర్ అని ఏమీ లేదు. క్రీజ్‌లో నా మైండ్?సెట్ ఎప్పుడూ ఒకేలా ఉంటుంది. హిట్టింగ్ ఆడేందుకే ఇష్టపడతా ను. నా ముందు ఎవరు ఉన్నారు? ఎవరు బౌలింగ్ చేస్తున్నారు? అనేది నేను అస్సలు పట్టించుకోను. ప్రతి మ్యాచ్‌లో ప్రతి బౌలర్‌పైనా ఎదురు దాడి చేసేందుకు ప్రయత్నిస్తాను" అని రోహిత్ రిప్లై ఇచ్చాడు. దీంతో ఆడిటోరియం అంత చప్పట్లతో మార్మోగిపో యింది. అలాగే మరో ఆసక్తికర ప్రశ్నకు కూడా రోహిత్ సమాధానమిచ్చాడు. 'టీమ్ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో మీరు సరదాగా, జోకులు వేసుకుని, నవ్వుకోవడానికి ఎవరి రూమ్‌కు వెళ్తారు?' అని అడిగారు. దీనికి రోహిత్ "ఈ విషయంలో ఒకే వ్యక్తి కాదు. నేను అందరితో కలిసిపోతాను. కానీ నవ్వుకునేందుకు మాత్రం శిఖర్ ధావన్ చాలా ఫన్నీగా ఉంటాడు" అని చెప్పాడు. దీంతో రోహిత్- ధావన్ బాండింగ్ బాగుందని హిట్‌మ్యాన్ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. అయితే 2013 నుంచి వన్డే ఫార్మాట్?లో కొన్నేళ్లపాటు రోహిత్- ధావన్ ఓపెనింగ్ చేశారు. ఈ జోడీ జట్టుకు అనేక శుభారంభాలు ఇచ్చింది. రోహిత్ ఇప్పటివరకు ఇంటర్నేషనల్ కెరీర్‌లో 499 మ్యాచుల్లో 637 సిక్స్‌లు బాదాడు. టెస్టుల్లో 88, వన్డేల్లో 344, టీ20ల్లో 205 సిక్స్‌లు ఉన్నాయి. ఇక ఐపీఎల్?లో 302 సిక్స్‌లు ఉన్నాయి. ఇవి కాకుండా దేశవాళీలో గణాంకాలు కూడా అద్భుతంగా ఉన్నాయి. ఇక అంతర్జాతీయంగా అత్యధిక సిక్స్‌లు బాదిన ప్లేయర్‌గా రోహిత్ టాప్‌లో ఉండగా, విండీస్ దిగ్గజం క్రిస్ గేల్ (553) రెండో స్థానంలో ఉన్నాడు. రోహిత్ శర్మ ప్రస్తుతం వన్డేల్లోనే ఆడుతున్నాడు. అయితే టీమ్ఇండియా తరఫున చివరిసారిగా మార్చిలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఆడాడు. అప్పట్నుంచి ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అతడు బరిలోకి దిగలేదు. ఇక అక్టోబర్?లో ఆస్ట్రేలియా పర్యటనకు రోహిత్ సిద్ధం అవుతున్నాడు. ఈ టూర్‌లో భారత్ మూడు మ్యాచ్?ల వన్డే సిరీస్ ఆడనుంది. ఇందులో హిట్‌మ్యాన్ బరిలో దిగే ఛాన్స్ ఉంది. అందుకే రోహిత్ ప్రస్తుతం ఫిట్?నెస్?పై దృష్టిపెట్టాడు.? ఈ నేపథ్యంలోనే సెప్టెంబర్ 13న బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్?కు వెళ్లనున్నాడు. అక్కడ ఫిట్?నెస్ టెస్టులో పాల్గొననున్నట్లు జాతీయ మీడియా కథనాల్లో వెల్లడించింది.



# బీసీసీఐ అధ్యక్ష పదవికి రోజర్ బిన్నీ రాజీనామా

బీసీసీఐలో పెద్ద మార్పు జరిగింది. అధ్యక్షుడు రోజర్ బిన్నీ తన పదవికి రాజీనామా చేశారని వార్తలు వస్తున్నాయి. ఆయన స్థానంలో ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినట్లు సమాచారం. కొత్త అధ్యక్షుడు ఎన్నికయ్యే వరకు శుక్లా ఈ పదవిని నిర్వహించనున్నారు. రోజర్ బిన్నీ 2022లో సౌరవ్ గంగూలీ తర్వాత బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన జూలై 19న ఆయన 70 ఏళ్ల వసంతంలోకి అడుగుపెట్టారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం 70 ఏళ్లు దాటిన ఏ ఆఫీస్ బేరర్ అయినా.. ఈ పదవిలో కొనసాగలేరు. అందుకే బిన్నీ రాజీనామా చేసినట్లుగా సమాచారం. 65 ఏళ్ల రాజీవ్ శుక్లా 2020 నుంచి బీసీసీఐ ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. సెప్టెంబర్‌లో జరిగే వార్షిక సమావేశంలో కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. అప్పటి వరకు శుక్లా బీసీసీఐ పనులను చూస్తారు. రాష్ట్ర యూనిట్లు కలిసి కొత్త అధ్యక్షుడిని నిర్ణయిస్తాయి. ఇటీవల జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి శుక్లా అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో భారత జట్టుకు కొత్త స్పాన్సర్‌ను ఎంపిక చేయడం గురించి చర్చించారు. డ్రీమ్ 11 ఇప్పటి వరకు స్పాన్సర్‌గా ఉండేది, కానీ ఇప్పుడు వారు తప్పుకున్నారు. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. కానీ కొత్త స్పాన్సర్‌ను ఇంత తక్కువ సమయంలో కనుగొనడం కష్టమని అపెక్స్ కౌన్సిల్ చెప్పింది. టెండర్లు, చట్టపరమైన ప్రక్రియలు, సాంకేతిక అంశాలు పూర్తి చేయడానికి సమయం కావాలి. ఆసియా కప్ కోసం తాత్కాలిక స్పాన్సర్‌ను ఎంచుకోవడం లేదని.. 2027లో జరిగే వన్డే ప్రపంచకప్ వరకు రెండున్నర సంవత్సరాల పాటు భారత జట్టుకు స్పాన్సర్‌గా ఉండే సంస్థ కోసం చూస్తున్నట్లు తెలిపారు.

## డైమండ్ లీగ్ రన్నరప్‌గా

# నీరజ్ చోప్రా



భారత జావెలిన్ స్టార్, రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత నీరజ్ చోప్రా జూరిచ్ డైమండ్ లీగ్‌లో రన్నరప్‌గా నిలిచాడు. స్విట్జర్లాండ్‌లో జరిగిన డైమండ్ లీగ్‌లో జర్మనీ స్టార్ ప్లేయర్ జూలియన్ వెబర్ (91.51) విజేతగా అవతరించాడు. ఫైనల్స్‌లో 85.01 మీటర్ల దూరం జావలిన్‌ను విసిరిన నీరజ్, రెండో స్థానం కైవసం చేసుకున్నాడు. ట్రినిడాడ్ అండ్ టొబాగోకు చెందిన, కెషోర్న్ వాల్‌కాట్ 84.95 మీటర్లతో మూడోస్థానంతో సరిపెట్టుకున్నాడు. వెబర్ తొలి ప్రయత్నంలో 91.37 మీటర్లు, రెండో ప్రయత్నంలో 91.51 మీటర్లు విసిరి ఆశ్చర్యపరిచాడు. అయితే తొలి ప్రయత్నంలో 84.35 మీటర్లు, రెండో ప్రయత్నంలో 82 మీటర్లు బల్లెం విసిరిన నీరజ్, తర్వాత 3 ప్రయత్నాల్లో ఫౌల్ అయ్యాడు. తన చివరి ప్రయత్నంలో 85.01 మీటర్లు విసిరి రెండో స్థానానికి చేరాడు. చివరి రౌండ్ వరకు రెండో స్థానంలో ఉన్న కెషోర్న్ వాల్‌కాట్ చివరి ప్రయత్నంలో 78.30 మీటర్లే విసరడంతో నీరజ్ రన్నరప్‌గా నిలిచాడు. ప్రస్తుతం వరల్డ్ ర్యాంకింగ్‌లో నంబర్ వన్‌గా ఉన్న నీరజ్ చోప్రా, 2022లో జరిగిన జూరిచ్ డైమండ్ లీగ్ ఫైనల్లో తొలిసారి విజేతగా అవతరించాడు. 2023, 2024లో జరిగిన ఫైనల్లో కూడా రెండో స్థానంలో నిలిచాడు. ఈ సీజన్లో జరిగిన దోహా డైమండ్ లీగ్‌లో నీరజ్ తొలిసారి 90 మీటర్ల మార్క్‌ను అందుకున్నాడు. వరల్డ్ ర్యాంకింగ్‌లో మూడో స్థానంలో ఉన్న జూలియన్ వెబర్‌కు (91.51) ఇదే కెరీర్ బెస్ట్ ప్రదర్శన. అంతకుముందు అతడు అత్యుత్తమ ప్రదర్శన 91.06 మీటర్లుగా ఉంది. అయితే నీరజ్ చోప్రా మీడియాతో మాట్లాడారు. ఇది చెత్త ప్రదర్శనేం కాదని చెప్పాడు. కానీ ప్రపంచ ఛాంపియన్? షిప్?కు సమయం దగ్గర పడుతుందని కాబట్టి తాను ఇంకా బల్లెం దూరంగా విసరాలని అన్నాడు. చివరి ప్రయత్నంలో 85.01 మీటర్లు విసిరి రెండో స్థానానికి చేరుకున్నానని చెప్పాడు. కానీ జూలియన్ వెబర్ ఈరోజు చాలా దూరం విసిరినందుకు తాను చాలా సంతోషంగా ఉన్నానని పేర్కొన్నాడు. వెబర్ 91.51 మీటర్లు విసరడం నిజంగా మంచి ప్రదర్శన అని కొనియాడాడు. తాను ఇంకా కొంచెం శిక్షణ పొందాలని తెలిపారు. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ల సందర్భంగా (సెప్టెంబర్ 13-21) టోక్యోలో ప్రతిదీ భిన్నంగా ఉంటుందని అన్నాడు. జూలియన్ వెబర్ తనకు మంచి స్నేహితుడు అని చెప్పాడు. అతడు బాగా రాణిస్తున్నప్పుడు, ఒకరినొకరు నెట్టుకున్నప్పుడు తాను ఎల్లప్పుడూ సంతోషంగా ఉంటానని అన్నాడు. టోక్యోలో నన్ను ఉత్సాహపరిచేందుకు భారతదేశం నుంచి కొంతమంది స్నేహితులు వస్తారని తెలిపాడు. తనకు అక్కడ నివసించే కొంతమంది స్నేహితులు ఉన్నారని, ప్రధాన ఛాంపియన్‌షిప్‌లలో, గోల్డెన్ త్రోల కంటే చాలా ముఖ్యమైనదని చెప్పాడు. కాబట్టి పతకం గెలవడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పుకొచ్చాడు.




# పీవీ సింధు అద్భుత విజయం

## క్వార్టర్ ఫైనల్‌కు చేరిన సింధు

బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత స్టార్ షట్లర్, మాజీ ఛాంపియన్ పీవీ సింధు దుమ్మురేపుతోంది. గత కొన్ని నెలలుగా ఫామ్‌లేమితో ఇబ్బంది పడిన సింధు.. ప్రతిష్టాత్మక టోర్నీలో అద్వితీయమైన ప్రదర్శనతో క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో సింధు 21-19, 21-15 తేడాతో ప్రపంచ రెండో ర్యాంకర్, చైనా షట్లర్ వాంగ్ జియిపై విజయం సాధించింది. 48 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో పూర్తి ఆధిపత్యం చెలాయించిన సింధు వరుస గేమ్‌లను కైవసం చేసుకుంది. ఈ గెలుపుతో వాంగ్‌పై తన ముఖాముఖి రికార్డ్‌ను 3-2తో మెరుగుపరుచుకుంది. తొలి గేమ్‌లో ప్రత్యర్థి నుంచి ప్రతిఘటన ఎదురైనా.. సింధు తన అనుభవంతో గేమ్ పాయింట్ సాధించింది. శుక్రవారం సాయంత్రం 4.20 గంటలకు ప్రారంభమయ్యే క్వార్టర్ ఫైనల్లో ఇండోనేషియా ప్లేయర్ పుత్రి కుసుమవర్ధనితో సింధు తలపడనుంది. 38వ ర్యాంకర్ అయిన పుత్రి కుసమవర్ధనితో 12వ ర్యాంకర్ పీవీ సింధు ఇప్పటి వరకు ఒకే ఒక్క మ్యాచ్ ఆడి గెలిచింది. గతేడాది జరిగిన ఉబెర్ కప్ గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో సింధు 21-15, 21-17 తేడాతో పుత్రి కుసుమ వర్ధానిపై విజయం సాధించింది. ఈ రికార్డ్ ప్రకారం సింధు సునాయసంగా సెమీఫైనల్ చేరడం ఖాయంగా కనిపిస్తోంది. బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో సింధుకు మెరుగైన రికార్డ్ ఉంది. 2019లో స్వర్ణ పతకం సాధించిన సింధు.. 2017, 2018 టోర్నీలో రజత పతకాలు అందుకుంది. 2013, 2014లో క్యాంస్య పతకాలు సాధించింది. ఈ సారి తిరిగి స్వర్ణం సాధించాలనే పట్టుదలతో ఉంది. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన ప్రిక్వార్టర్స్‌లో సాత్విక్-చిరాగ్ 19-21, 21-15,21-17 తేడాతో చైనాకు చెందిన లియాంగ్, వాంగ్ జోడీని మట్టికరిపించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జోడీ ప్రపంచ ఐదో ర్యాంక్ జంటకు షాకిచ్చింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ పిల-తనీషా క్రాస్టో జోడీ ప్రపంచ ఐదో ర్యాంక్ జంటకు షాకిచ్చింది. ప్రిక్వార్టర్స్‌లో భారత ద్వయం ధ్రువ్-పిల 19-21, 21-12, 21-15తో టాంగ్ చున్-యింగ్ సూట్(హాంకాంగ్) జంటపై గెలుపొందింది. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో హెచ్ఎస్ ప్రణయ్ 8-21, 21-17, 21-23తో ఆండర్స్ ఆంథోన్సెన్(డెన్మార్క్) చేతిలో పరాజయం చవిచూశాడు.

# గతం గురించి నేను ఎప్పుడూ చింతించను

## నేను ఎవరినీ నిందించాలనుకోవడం లేదు

## భారత క్రికెట్ జట్టు ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ



భారత క్రికెట్ జట్టు ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి తరచుగా వార్తల్లో నిలుస్తున్నాడు. షమీ 2014లో హసిన్ జహాన్‌ను వివాహం చేసుకుని, నాలుగు సంవత్సరాలుగా విడివిడిగా జీవిస్తున్నారు. షమీతోపాటు అతని కుటుంబం శారీరకంగా, మానసికంగా హింసించారని హసిన్ జహాన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. హసిన్ జహాన్ గృహ హింస, మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు కూడా చేసింది. షమీకి చాలా మంది మహిళలతో అక్రమ సంబంధాలు ఉన్నాయని కూడా ఆమె ఆరోపించింది. మహ్మద్ షమీ కూడా ఈ ఆరోపణలన్నింటినీ ఖండించారు. ఇటీవల షమీ హసిన్ జహాన్‌ను వివాహం చేసుకున్నందుకు చింతిస్తున్నట్లు సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. హసిన్ జహాన్ సోషల్ మీడియా పోస్టుల ద్వారా నిరంతరం మహమ్మద్ షమీని లక్ష్యంగా చేసుకుంటూ వస్తోంది. ఆమె సోషల్ మీడియా, న్యూస్ ఛానెళ్లలో షమీకి వ్యతిరేకంగా మాట్లాడుతోంది. ఈ నెల ప్రారంభంలో, జహాన్ షమీని 'ఉమెనైజర్' అని కూడా పిలిచింది. అతను తన స్నేహితురాళ్ల పిల్లలకు ప్రాధాన్యత ఇస్తాడని, వారికి ఖరీదైన బహుమతులు ఇస్తాడని, తన కుమార్తె ఐరాను పూర్తిగా విస్మరిస్తాడని ఆరోపించిన సంగతి తెలిసిందే. ఇటీవల జరిగిన ఒక ఇంటర్వ్యూలో షమీ తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ, గతంలో జీవించడం తనకు ఇష్టం లేదని అన్నారు. తన వివాహం గురించి తనకున్న విచారం గురించి అడిగినప్పుడు, షమీ, "అలా వదిలేయండి. గతం గురించి నేను ఎప్పుడూ చింతించను. పోయినది పోయింది. నేను ఎవరినీ నిందించాలనుకోవడం లేదు, నన్ను కూడా నిందించాలనుకుంటున్నాను. నా క్రికెట్ పై దృష్టి పెట్టాలనుకుంటున్నాను. నాకు ఈ వివాదాలు అవసరం లేదు" అని అన్నారు. షమీ ఒక్కడే కాదు, వైవాహిక జీవితం సమస్యలతో నిండిన మరికొందరు క్రికెటర్లు కూడా ఉన్నారు. భారత మాజీ బ్యాట్స్‌మన్ శిఖర్ ధావన్ కూడా తన భార్య ఆయేషా ముఖర్జీ నుంచి విడాకులు తీసుకున్నాడు. ఈ సంవత్సరం, భారత స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ కూడా విడాకులు తీసుకున్నారు. ధావన్, చాహల్, హార్దిక్ పాండ్యా కూడా వారి భాగస్వాములతో వివాదాల్లో చిక్కుకున్నారు. ఈ క్రమంలో షమీ మాట్లాడుతూ 'దర్యాప్తు చేయడం మీ పని. మమ్మల్ని ఎందుకు ఉరితీయాలనుకుంటున్నారు? మరొక వైపు కూడా చూడండి. నేను క్రికెట్‌పై దృష్టి పెడతాను, వివాదాలపై కాదు' అంటూ సమాధానం ఇచ్చాడు. షమీ ఇటీవలే దులీప్ ట్రోఫీలో తూర్పు జోన్ తరపున ఆడుతూ పోటీ క్రికెట్‌లోకి తిరిగి వచ్చాడు. 34 ఏళ్ల అతను బెంగళూరులో నార్త్ జోన్‌తో జరిగిన మొదటి రోజున 17 ఓవర్లలో 55 పరుగులకు 1 వికెట్ తీసుకున్నాడు. షమీ చివరిసారిగా మే 2న ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 2025 ఐపీఎల్ సీజన్ షమీకి మంచిది కాదు. అతను 9 మ్యాచ్‌ల్లో కేవలం 6 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. సెప్టెంబర్‌లో జరగనున్న ఆసియా కప్‌నకు కూడా అతను జట్టులో ఎంపిక కాలేదు. మార్చిలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత అతను జాతీయ జట్టు తరపున ఆడలేదు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..





# అలాంటి పాత్రలు కావాలంటున్న నాని బ్యూటీ..

చాలామంది నటీనటులు ఎన్ని సినిమాల్లో నటించినా కూడా తమకి నచ్చే జానర్ లు,పాత్రలు కొన్ని ఉంటాయి. అలాంటి సినిమాల్లో నటించి తమ డ్రీమ్ ఫుల్ ఫిల్ చేసుకోవాలి అనుకుంటారు.అలా తాజాగా నాని హీరోయిన్ కూడా నా టార్గెట్ అదే అని..అలాంటి సినిమాలు చేయడం ఇష్టం అంటోంది. మరి ఇంతకీ ఆ బ్యూటీ ఎవరో కాదు కోమలి ప్రసాద్.. శైలేష్ కొలను డైరెక్షన్లో వచ్చిన హిట్ మూవీ ఫ్రాంచైజీస్ ఎంత బాగా హిట్ అయ్యాయో చెప్పనక్కర్లేదు.విశ్వక్ సేన్ తో మొదలైన హిట్ ది ఫస్ట్ కేస్,అడివి శేష్ తో హిట్ ది సెకండ్ కేస్, నానితో హిట్-3 ఇలా కొనసాగుతూ వచ్చాయి. అంతేకాదు శైలేష్ కొలను మైండ్లో ఇంకా చాలా సీక్వెల్స్ కూడా ఉన్నాయి అని చెప్పుకొచ్చారు. అలా శైలేష్ కొలను ఇప్పటివరకు చేసిన ఈ మూడు సినిమాలు బ్లాక్ బస్టర్ అయ్యాయి. ఈ సినిమాల్లో కోమలి ప్రసాద్ కూడా పోలీస్ ఆఫీసర్ పాత్రలో అడివి శేష్ అలాగే నాని పక్కన కనిపించింది. అయితే ఈ సినిమాల్లో కోమలి ప్రసాద్ సహాయకపు పాత్రలో నటించగా.. దాని గురించి తాజాగా సోషల్ మీడియాలో ఒక నెటిజన్ పోస్ట్ పెట్టారు. మీరు హిట్ ఫ్రాంచైజీలో సహాయకపు పాత్రలో నటిచినందుకు బాధపడకండి.ఇలాంటి పోలీస్ పాత్రలో నటించే అవకాశం చాలా తక్కువ మందికి వస్తుంది. మీరు ఆ పాత్ర కోసం చాలా కష్టపడి.. ఆ పాత్రలో చాలా బాగా నటించారు అని పోస్ట్ పెట్టాడు. సదరు నెటిజన్ పెట్టిన పోస్ట్ కి కోమలి ప్రసాద్ రిప్లై ఇస్తూ.. "నేను హిట్ ఫ్రాంచైజీలో భాగమైనందుకు ఎప్పుడు బాధపడలేదు.అంతేకాదు ఈ సినిమాలో నటించినందుకు చాలా హ్యాపీగా ఉన్నాను. అలాగే ఒక పెద్ద హీరో పక్కన పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించడం మామూలు విషయం కాదు.. ఇలాంటి అవకాశం చాలా తక్కువ మందికి వస్తుంది. కానీ నాకు ఈ ఛాన్స్ వచ్చినందుకు ఎంతో ఆనందగా ఉన్నాను. అలాగే నాకు వచ్చిన ఈ ఛాన్స్ నా పాత్ర గురించి ప్రేక్షకులకు తెలుసు.. హిట్ ఫ్రాంచైజీలో నటిస్తున్న సమయంలో నా నటనను మెచ్చి ఎంతో మంది అభిమానులకు నేను దగ్గరయ్యాను.. హిట్ ఫ్రాంచైజీ తర్వాత ఇలాంటి విభిన్న సినిమాలు ఎన్నో నటించగలను అనే నమ్మకం నాలో కలిగింది. నాకు ఉన్న డ్రీమ్.. ఏంటంటే ఐకానిక్ మార్షల్ ఆర్ట్స్ రివెంజ్ డ్రామా అయినటువంటి కిల్ బిల్ వంటి పూర్తిస్థాయి యాక్షన్ సినిమాలో నటించాలన్నదే నా కోరిక".. అంటూ తన డ్రీమ్ బయట పెట్టింది..



# చీరలో క్యూట్‌గా మెగాడాటర్

అందాల ముద్దుగుమ్మ నిహారిక గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. తాజాగా ఈ చిన్నది చీరలో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ అమ్మడు హీరోయిన్ తన లక్కు పరీక్షించుకొని, ఇప్పుడు నిర్మాతకగా మారి సక్సెస్‌తో దూసుకెళ్తుంది. ఈ బ్యూటీ మొదట యాంకర్‌గా చేసింది. తర్వాత 'ఒక మనసు' సినిమాలో హీరోయిన్ గా చేసి, మంచి మార్కులు కొట్టేసింది. అయితే ఈ సినిమా తర్వాత నిహారిక మూవీస్ చేస్తుందని అందరూ ఊహించారు. కానీ ఎవరూ ఊహించని విధంగా, ఈ బ్యూటీ మూవీస్‌కు గుడ్ బై చెప్పి నిర్మాతగా మారింది. కమిటీ కుర్రాళ్లు సినిమాను నిర్మించి మొదటి ప్రయత్నంలోనే మంచి సక్సెస్ అందుకుంది. నిర్మాతగా మారి మొదటి సక్సెస్‌తో ఎంజాయ్ చేస్తుంది. ఇక ఈ బ్యూటీ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ చీరలో సిగ్గు పడుతూ, పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. అందులో ఈ అమ్మడు అందం, చూస్తే ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



# మల్లూ బ్యూటీ కొత్త లుక్ ఊహించలేదే

కొందరు ఎంతగా నియంత్రించాలనుకున్నా అధిక బరువు సమస్య నుంచి బయటపడలేరు. అదే జాబితాలో ఉంది నివేద థామస్. ఈ బ్యూటీ తనదైన అందం, ప్రతిభతో పాటు మంచి మాట తీరుతోను అందరి హృదయాలను కొల్లగొడుతుంది. నివేద థామస్ ఒక మలయాళీ అమ్మాయి అయినా కానీ, తెలుగులో అద్భుతంగా మాట్లాడి మనసుల్ని గెలుచుకుంటుంది. అందుకే ఈ బ్యూటీ రేసులో వెనకబడటాన్ని అభిమానులు సహించలేకపోతున్నారు. అయితే నివేద ఇటీవల అవకాశాలు అందుకోలేకపోవడానికి కారణం %-%అధిక బరువు%-% సమస్య అని చెబుతున్నారు. ఇటీవల కొంతకాలంగా నివేద అదుపు తప్పి బరువు పెరగడం తీవ్ర ఆందోళనలకు కారణమైంది. ఇదే తీరుగా బరువు పెరుగుతూ ఉంటే, మునుముందు మమ్మీ, ఆంటీ పాత్రలకు కూడా ఎంపికవ్వడం కష్టమని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. నివేద తిరిగి నిన్ను కోరి, బ్రోచేవారె-వరురా లో కనిపించినట్టుగా హీరోయిన్ మెటీరియల్ లుక్‌తో కనిపించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. కానీ నివేద మాత్రం దీనికోసం జిమ్ లో కసరత్తులు చేయకపోవడం, అదనంగా శ్రమించకపోవడం ఆశ్చర్యపరుస్తోంది. అయితే నివేద ఉన్నట్టుండి ఇటీవల కొత్త ఫోటోషూట్ తో అభిమానుల ముందుకు వచ్చింది. ఈసారి కొంత బరువు తగ్గి అందంగా కనిపించింది. లేటెస్ట్ ఫోటోషూట్ చూడగానే అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. నివేద ఈజ్ బ్యాక్! అంటూ ఫ్యాన్స్ తమ ఫేవరెట్ నటికి వెల్ కం చెబుతున్నారు. 2025 గదర్ అవార్డుల్లో కనిపించిన రూపానికి ఇప్పటికి చాలా మెరుగ్గా కనిపిస్తోంది. ఇప్పుడు బరువు తగ్గింది. ఇంకా మునుముందు బరువు తగ్గేందుకు ఆస్కారం ఉందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. నివేద ఇదే తీరుగా కసరత్తులతో మరింత స్లిమ్ గా మారాలని కోరుకుంటున్నారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే ... ఇటీవల %-%35- చిన్న కథ కాదు%-% అనే చిత్రంలో ఒక స్కూల్ పిల్లాడికి తల్లిగా నటించిన నివేద థామస్ తన అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. ఈ సినిమాలో నటనకు గాను గద్దర్ అవార్డ్స్ లో ఉత్తమ నటి పురస్కారాన్ని గెలుచుకుంది. ప్రస్తుతం బరువు తగ్గుతోంది. మునుముందు ఇంకా స్లిమ్ గా మారి టాలీవుడ్ లో మరిన్ని చిత్రాల్లో నటించేందుకు అవకాశం ఉందని భావిస్తున్నారు.



# అభిమాని పట్ల చిరు ఆప్యాయత

## ఆదోని నుంచి సైకిల్‌పై వచ్చిన మహిళకు ఆదరణ

మహోన్నత వ్యక్తిత్వం, అపారమైన సేవాతత్వంతో కోట్లాది మందికి ఆదర్శంగా నిలుస్తున్న మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు. ఆదోని పట్టణానికి చెందిన వీరాభిమాని రాజేశ్వరి, చిరంజీవిని ఒక్కసారి ప్రత్యక్షంగా కలవాలన్న ఆశతో సైకిల్‌పై హైదరాబాద్‌కి సాహసోపేతమైన యాత్ర ప్రారంభించారు. శారీరకంగా, మానసికంగా ఎన్నో కష్టాలు ఎదురైనా, చిరు మీద ఉన్న అపారమైన అభిమానమే ఆమెకు బలంగా నిలిచింది. ఈ విషయం తెలుసుకున్న చిరంజీవి, ఆమెను స్వయంగా ఆహ్వానించి, తన అభిమానానికి అద్భుతమైన గుర్తుగా చీరని బహుకరించారు. అలానే తన పిల్లల చదువుకి సంబంధించిన బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. అయితే రాజేశ్వరి, తన పిల్లలతో కలిసి మెగాస్టార్‌ను కలిసిన సమయంలో చిరంజీవికి రాఖీ కట్టి, ఆయనను తన అన్నయ్యలా భావిస్తున్నట్టు- తెలిపారు. ఈ అనుబంధానికి స్పందించిన చిరు, ఆమెకు సాంప్రదాయబద్ధంగా చీరను బహుమతిగా ఇవ్వడం, ఆశీర్వాదాలు అందించడం జరిగింది. తన అభిమానిని భావోద్వేగంతో గుర్తించిన చిరంజీవి, రాజేశ్వరి పిల్లల విద్యా భారం తానే భరిస్తానని హామీ ఇచ్చారు. వారి భవిష్యత్తు వెలుగుల బాటలో సాగేలా చేయడమే తన బాధ్యతగా భావించారు. అభిమానులను కేవలం అభిమానులుగానే కాకుండా, తన కుటుంబ సభ్యుల్లా చూసుకునే చిరంజీవి గొప్ప మనసుకు ఇది మరో బలమైన ఉదాహరణగా నిలిచింది. ఈ సంఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నెటిజన్లు చిరంజీవి పెద్ద మనసును ప్రశంసిస్తూ, తెరపై నటన ఒక్కటే కాదు - నిజ జీవితంలోనూ ఆయన ఓ మహామనిషి అని వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం చిరంజీవి విశ్వంభర సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ ప్రాజెక్ట్‌తో పాటు-, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న 'మన శంకర వరప్రసాద్' చిత్రంతో కూడా ప్రేక్షకులను ఆకట్టు-కునేందుకు సిద్ధంగా ఉన్నారు. రెండు సినిమాలూ జెట్ స్పీడ్‌తో షూటింగ్ దశలో ఉన్నట్టు- సమాచారం.



Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
30 ఆగస్టు 2025



# శీనన్న మాకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వండి

- పేరుకు స్లాబ్.. గుడిసె కన్న అధ్వానం.
- స్లాబ్ కు టార్పన్ షీటుతో కవర్..
- స్లాబ్ పెచ్చులు ఉడుతున్నాయి.. వర్షపు నీరు కారుతుంది..
- స్లాబ్ ఎప్పుడు కూలుతుందో తెలియక భయంతో ఎస్సి కాలనీ వాసులు..



**నేటి సాక్షి పాలేరు , ఆగస్ట్ 29** :పూరి గుడిసె కురుస్తుంటే టార్పాలిన్ షీట్ తో ఇంటి పైభాగం కప్పి తలదాచుకుంటాము .. కానీ స్లాబ్ ఇల్లుని టార్పాలిన్ షీట్ తో కప్పి తలదాచుకోవడం చూడవచ్చు.. పై ఫోటో చూసి పూరి గుడిసె లేదా రేకుల ఇల్లు వర్షానికి కురుస్తుంటే టర్పాలిన్ షీట్ తో కప్పి ఉంటారు అనుకుంటున్నారా..? అయితే మీరు తప్పులో కాలేసినట్టే.. మీరు చూస్తుంది 40 ఏళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు (స్లాబ్).. పేరుకు స్లాబ్ .. కానీ పూరి గుడిసె కన్న అధ్వానం .. చిన్న వర్షం వచ్చిన కురు-స్తుంది.. స్లాబ్ పెచ్చులు ఊడిపడుతూ ప్రమాదంగా మారాయి.. అంతటి ఇబ్బందులు ఉన్న ఇల్లు ఉందని ఆలోచన చేయకుండానే అధికారులు వారిని అనర్హుల జాబితాలో చేర్చారు.. దీంతో ఆ ఎస్సీ కాలనీ వాసులు మాకు కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వమంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నీ కోరుతున్నారు.. వివరాల్లోకి వెళితే.. కూసుమంచి మండలం తురక గూడెం గ్రామంలోని 40 ఏళ్ల క్రితం దాదాపు 25 కాలనీ ఇందిరమ్మ ఇల్లులు కట్టించి ఇచ్చారు.. నాటి గుత్తేదారు కాసులకు కక్కుర్తిపడి కనీస నాణ్యత పాటించకుండా తనకు నచ్చినట్లు కట్టిన ఇల్లులను దళితులకు కట్టబెట్టారు (నాటి లబ్ధిదారుల ఆరోపణ). పూరి గుడిసె లో ఉండే వాళ్ళకు ఇటుకలతో , స్లాబ్ నిర్మాణంతో ఇల్లు కట్టించి ఇవ్వడంతో ఆనందంతో గృహ ప్రవేశం చేశారు.. కానీ ఇందిరమ్మ ఇల్లు తీసుకున్న ఆనందం వారికి ఎక్కువ రోజులు మిగలేదు.. దానికి కారణం ఉంది.. తమకు ఇచ్చిన ఇళ్లకు సరైన బేస్ మట్టం లేదు , సన్నసైడ్లు , సరైన స్లాబ్ ఎత్తు కూడా లేకుండా ఇళ్లను కట్టి ఇచ్చారని దళితులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు .. ఆరడుగుల మనిషి చెయ్యెత్తి నిలబడితే స్లాబ్ అందుతుందంటే అర్థం చేసుకోవచ్చు .. ఆ ఇళ్ళ నిర్మాణాలు ఎలా ఉన్నాయో.. పేదలకు ఎంత అన్యాయం జరిగిందో తెలిపే దృశ్యానికి సాక్ష్యం ఈ ఇల్లే..

**మీకు స్లాబ్ ఇల్లు ఉంది..**

**ఇందిరమ్మ ఇళ్లకు అనర్హులు**

సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన ఏర్పడిన ప్రభుత్వం పేదలకు సొంత ఇళ్లు నిర్మించాలని సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టింది. దీంతో ఆశావహులు అందరూ ప్రభుత్వానికి ఇందిరమ్మ ఇళ్లు కోసం దరఖాస్తులు చేసుకున్నారు.. దరఖాస్తుదారుల్లో నిజమైన లబ్ధిదారుల గుర్తించడం కోసం క్షేత్రస్థాయిలో అధికారులు ఇళ్లను పరిశీలించి లబ్ధిదారుల జాబితాను తయారు చేశారు.. ఇక్కడే తురకగూడెం దళిత కాలనీ వాసులు కూడా తమకు ఇందిరమ్మ ఇళ్లు కావాలని దరఖాస్తు చేసుకున్నారు.. ఇళ్లను పరిశీలించిన అధికారులు దళిత కాలనీ వాసులను లబ్ధిదారుల జాబితాలో వారు అనర్హులు అంటూ లిస్ట్ 3,4 లో చేర్చారు.. దీంతో "ఉండేందుకు పనికిరాదు వదులుకునేందుకు మనస్సు రాదు" అన్న సామెత లా వీరి పరిస్థితి మారింది. చూడడానికి ఇటుక గోడలు , స్లాబ్ తో కప్పి ఉన్న ఇల్లు .. వీరికి ఇల్లు ఉ ందని ఇందిరమ్మ ఇల్లు అవసరం లేదని అధికారులు చావు కబురు చల్లగా చెప్పి పుణ్యం కట్టుకున్నారు.. కానీ ఆ ఇళ్లల్లో ఉంటే దళితులకు తెలుసు ,తాము ఎలాంటి ఇంట్లో కాలం గడుపుతున్నామో.. అధికారులకు ఆ ఇండ్లకు ఉన్న సమస్యలను చెప్పిన కనీసం ఆ దళితుల ఇళ్ల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లలేదు కదా పట్టించున్న పాపాన పోలేదు.. కలవాలంటే అధికారులు మా ఇళ్లను పరిశీలించిన తరువాత మా తగిన న్యాయం చేయాలని కోరుతున్నారు..

**మంత్రి పొంగులేటి చొరవ తీసుకోవాలని కాలనీ వాసులు విజ్ఞప్తి..**

ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే అవకాశం మాకు కూడా ఇవ్వాలని తురకగూడెం దళిత కాలనీ వాసులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్నారు.. తాము ఉంటున్న ఇల్లులు ఎప్పుడు కూలిపోతాయో తెలియక భయం గుప్పిట్లో బ్రతుకున్నాం అంటూ కాలనీ వాసులు ఆవేదన చెందుతున్నారు.. వర్షానికి ఇల్లు కురుస్తుంది , గోడలు పగుళ్లు వచ్చాయి , ఎప్పుడు ఇంట్లో బిక్కు బిక్కుమంటూ నిద్రపోవాల్సి వస్తుందని తమ బాధను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి తెలియజేయాలని అధికారులను కోరుతున్నారు.. దళిత కాలనీలో ఉండే 15 కుటుంబాలకు (పడిపోయే స్థితిలో ఉన్న) కొత్త ఇల్లులూ మంజూరు చేయాలని , కాలనీ వాసులను రెండవ లిస్ట్ లో చేర్చి ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి దళితులు విజ్ఞప్తులు చేస్తున్నారు.. చూడాలి అధికారులు స్పందించి తురకగూడెం దళిత కాలనీ వాసుల కష్టాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరు అయ్యేలా చొరవ తీసుకుంటారా..? లేదా అనేది త్వరలోనే తెలుస్తుంది.. దళితుల ఇల్లులను చూసిన చాలా మంది వారి దిన స్థితికి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

# ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టండి



- భక్తులకు, వాహన చోదకులకు, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టండి.
- కమిషనర్ ఎన్.మౌర్య

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)** :అలిపిరి, రుయా పరిసర ప్రాంతాల్లో వాహన చోదకులకు, భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన పిర్యాదులు మేరకు శుక్రవారం రుయా హాస్పిటల్ నుండి అలిపిరి, జూ పార్కు మార్గంలో పుట్ పాత్, రోడ్ల పైన ఉన్న తోపుడు బండ్లు, పసుపు - కుంకుమ వ్యాపారాలను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. అక్కడ వ్యాపారం చేస్తున్న వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అలిపిరి వద్ద తోపుడు బండ్లు, టిఫిన్ షాపులు, పసుపు - కుంకుమ అమ్మేవారు పుట్ పాత్ లు, రోడ్లు పై వ్యాపారాలు చేయడం నడిచే వెళ్ళే వారు, వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారనే పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సమన్వయం చేసుకుని వ్యాపారం చేస్తున్న వారిని గుర్తించాలని అన్నారు. వ్యాపారస్థులకు ప్రత్యేకంగా వెండింగ్ జోన్ ఏర్పాటు చేసి అక్కడ వ్యాపారాలు చేసుకునేలా చేస్తే ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని అన్నారు. ఆదిశగా చర్యలు చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డి.ఈ. మధు, ఏసిపి మధు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ వినాయకులకు పూజలు

- పేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్నదానం
- పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్.



**నేటి సాక్షి నారాయణపేట** :ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం దగ్గర జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆధ్వర్యం లో శుక్రవారం ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విగ్రహం దగ్గర పోలీసులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... ప్రజలంతా వినాయక చవితి ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని అందరూ సుఖశాంతోషలతో సంతోషంగా ఉండాలని ప్రజలకు, పోలీసులకు అంతా మంచి జరగాలని ఆ దేవుని పార్థించడం జరిగిందని ఎస్పీ గారు తెలిపారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 1485 గణేష్ విగ్రహాలను ప్రతిష్టించడం జరిగిందని వాటికి జియో ట్యాగ్ చేయడం జరుగుతుందని ఏక్కడ ఎలాంటి సమస్య ఉన్న వెంటనే పోలీసులు తెలుసుకొని సమస్యను పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు. వినాయక మండపాల దగ్గర వాలంటీర్లు తప్పకుండా ఉ ండాలని పోలీసు వారు తనిఖీకి వచ్చిన సమయంలో వారికి సహకరించాలని జిల్లా పరిధిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, సోషల్ మీడియా పై పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా ఇతర మతస్తులను కించపరిచే విధంగా పోస్టులు చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ గారు హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉత్సవాలలో డీజే లను నిషేధించడం జరిగిందని ఎస్పీ గారు తెలిపారు. జిల్లాలో ఏక్కడ ఎలాంటి సమస్యలున్న వెంటనే సంబంధిత పోలీసులకు లేదా డయల్100 కి, 24౭7 పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670399 కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్, సిఐ శివ శంకర్, ఆర్ఐ నరసింహ, %ూ×% లు వెంకటేశ్వర్లు, నరేష్,ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్, సబీ, డి సీ ఆర్ వి, డిపిఓ స్టాఫ్, హోం గర్డ్స్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువ సామ్రాట్ అక్కినేని జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి (రిపోటర్ హుజురాబాద్ నియోజకవర్గం)** : యువ సామ్రాట్ అక్కినేని నాగార్జున 66వ జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్లో డాన్ రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, యువ సామ్రాట్ అక్కినేని నాగార్జునకు వీరాభిమాని అయిన డాన్ రమేష్ మాట్లాడుతూ, సినిమా ఇండస్ట్రీలో నూతన డైరెక్టర్లను ప్రోత్సహించడంలో అక్కినేని నాగార్జున ముందు ఉంటాడని అలాగే రానున్న రోజుల్లో మంచి సినిమాల్లో నటిస్తూ గొప్ప పేరు ప్రతిష్టలు పొందాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాల్లో ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్జున ఫ్యాన్స్ డాన్ రమేష్, వి6 అంజి, అన్నపూర్ణ థియేటర్ మేనేజర్ తాటిపల్లి సునీల్ కుమార్, ఎ ఎల్కపల్లి రాజేష్, రామంచ శ్రీకాంత్, పొన్నగంటి సురేష్, కుమార్, ప్రశాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ



**నేటి సాక్షి (రిపోటర్ హుజురాబాద్ నియోజకవర్గం** : జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పాతకాల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్న 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతకాల అనిల్ ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ పాతక్కాల శ్రీనివాస్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్పూర్తిగా కోరుకుంటూ వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం సంతోషంగా ఉందని వార్డు ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని రాబోయే రోజుల్లో వార్డు ప్రజలకు అండగా ఉండి వారి సమస్యలపై స్పందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతకాల సతీష్ మైస రమేష్ పాతకాల అనిల్ బాణాల సుధాకర్ కిషన్ అంజి కమలాకర్ రఘు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా హాకీ క్రీడాకారుడి జయంతి వేడుకలు



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 29** : నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గల రిషి హైస్కూల్‌లో మహానీయ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో రిషి హైస్కూల్ కొత్త లోగోను ఆవిష్కరించారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ఉపాధ్యాయులు తెలియజేశారు. విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ శ్రీకాంత్ గారు, ప్రిన్సిపాల్ సోజిస్ సార్, బాలరాజ్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పేట నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**పేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పరిణికారెడ్డి**



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 29** : విఘ్నాలను తొలగించి విజయ మార్గంలో నడిపించే విఘ్నేశ్వరుడు వినాయకుడు. ఈ వినాయక చవితి పండుగ సందర్భంగా నారాయణపేట నియోజకవర్గం ప్రజలకు అదేవిధంగా అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలను నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెంపర్ణికా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు మన కుటుంబాల్లో ఆనందం నిండాలని,మన రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని గణపతి బాప్పా ఆశీస్సులు కురిపించాలని మనసారా కోరుకుంటున్నాను.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా...



# పల్లెగడ్డ సందర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 29 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పల్లె గడ్డ గ్రామాన్ని బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే, మండల నాయకులు సందర్శించారు. పల్లె గడ్డ గ్రామ ప్రజలు దేవాదాయ శాఖ భూమిలో ఇండ్లు నిర్మించుకున్నారని, వాటిని వెంటనే తొలగించాలంటూ దేవాదాయ శాఖ వారు కోర్టు నుంచి ఉత్తర్వులు పంపించడాన్ని ఆయన ఖండించారు. వందేండ్ల క్రితమే వారు ఇక్కడ ఇండ్లు నిర్మించుకున్నారని, ప్రభుత్వానికి కరెంటు బిల్లులు, పంచాయతీకి టాక్స్ కడుతున్న గ్రామస్తులకు ఎలా నోటీసులు జారీ చేస్తారని ప్రశ్నించారు. 2018లో 11 మందికి నోటీసులు జారీ చేయగా అప్పటి జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనతో మాట్లాడి పల్లె గడ్డలో ఇండ్లు నిర్మించిన భూమిని గ్రామ కంఠభూమిగా మార్చాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించామన్నారు.గ్రామస్తులు అధైర్య పడొద్దని వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కోర్టు నుంచి నోటీసులు వస్తే సొంతంగా లాయర్‌ను ఏర్పాటు చేసి పల్లెగడ్డ గ్రామస్తులకు న్యాయం జరిగే విధంగా పోరాటం చేస్తానన్నారు. ఈ నెలలో మరో 25 మందికి నోటీసులు రావడంతో వారు భయాందోళన గురవుతున్నారని, ఎవరూ భయపడవలసిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. గ్రామంలో ఇండ్లతోపాటు పాఠశాల, గ్రామపంచాయతీ భవనాన్ని కూడా నిర్మించారన్నారు. ప్రభుత్వ ఆస్తులను కూడా కూల్చివేస్తారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పేట జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గౌని సురేఖ , మరికల్ మండల , నాయకులు రవికుమార్, సంపత్ కుమార్, మండల కార్యదర్శి కృష్ణారెడ్డి, నాయకులు మురళి, హనుమంతు, వీర బసంత్, కానుగంటి నారాయణ, , హచ్ శ్రీనివాసులు, మథిన్ సెట్, బాలకృష్ణ, కోయిలకొండ రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఓటుతో జవాబు చెప్పండి

## అంబేద్కర్ సంఘం నాయకుడు లక్ష్మణ్



**నేటి సాక్షి,,బుగ్గారం :** రానున్న సంస్థ గత ఎన్నికల్లో ఓటుతో జవాబు చెప్పండి. ఓటు అనేది ప్రజాస్వామ్య వ్యవస్థలో బలమైన పటిష్టతను,బలమైన నాయకత్వాన్ని మార్పును తీసుకువస్తుందని అంబేద్కర్ సంఘం నాయకుడు లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం నాడు అంబేద్కర్ భవన్ వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అంబేద్కర్ సంఘం నాయకుడు దూడ లక్ష్మణ్ మాట్లాడుతూ రానున్న సంస్థ గత ఎన్నికల్లో బలమైన నాయకత్వాన్ని మంచి నాయకులను ఎన్నుకున్నప్పుడే మార్పు జరుగుతుందని సమాజంలో మార్పు రావాలంటే సరైన నాయకుడికి ఓటు వేయాలని పేర్కొన్నారు. సమాజంలో మార్పు రావాలంటే బలమైన నాయకత్వం ఉన్నప్పుడే అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని అదేవిధంగా అంబేద్కర్ గారు రాసిన భారత రాజ్యాంగంలోని అన్ని అంశాలను ప్రజలు అవగాహన చేసుకోవాలని సమాజంలోని అన్ని హక్కులను పొందాలని తెలిపారు.

# డాగ్ స్కాడ్, బాంబు స్కాడ్ పోలీసు బృందాల తనిఖీలు



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 29 :** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ముందస్తు భద్రత చర్యలను మరింత కట్టుదిట్టం చేయడానికి, ప్రజలు సురక్షితంగా ఉత్సావాలు జరుపుకోవాలనే ఉద్దేశంతో, పట్టణంలోని ప్రార్థన మందిరాల వద్ద, వినాయక మండపాల వద్ద, ప్రధాన చౌరస్తాలలో డాగ్ స్కాడ్ మరియు బాంబుస్కోడ్ పోలీసు బృందము తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... నారాయణపేట జిల్లా పరిధిలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, గణేష్ ఉత్సవాలను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని ప్రజలను కోరారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజల సహకారంతోనే సురక్షితమైన గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించగలమని ఎస్పీ తెలిపారు.

# సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తున్న మహిళలు

**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామ పంచాయతీ వద్ద యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద శుక్రవారం మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. విగ్నేశ్వరునీ తో పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా క్రీడల పోటీలు



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్ లోగల గ్లోబల్ హైట్స్ ఈ టెక్నో స్కూల్లో శుక్రవారం ధ్యాన్చంద్ జయంతి పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు క్రీడాజ్యోతిని వెలిగించి, ఊరేగింపుగా వీధుల్లో వెళ్లి వారం రోజులుగా జరిగినటువంటి క్రీడాలకి ముగింపు పలికారు.క్రీడాపోటీలో విజేతలకు స్కూల్ కరెస్పాండెంట్ %డ% ప్రిన్సిపాల్ గట్ల లక్ష్మి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గట్ల ప్రకాష్ మాట్లాడుతూ ధ్యాన్చంద్ దేశానికి ఎంతో గొప్ప పేరు తెచ్చారని, వారి జీవితం పోరాట పటిమ, క్రీడాస్ఫూర్తి, ప్రతి క్రీడాకారుని లోపల ఒక నూతన ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని మరియు స్ఫూర్తిని పెంపొందిస్తుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సంస్కృతీ సంప్రదాయాల వారధి..."భాష"

- కెఎన్ఎం కళాశాల ప్రిన్సిపాల్-భీమార్జున రెడ్డి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** మన వారసత్వపు విలువలు నిలబడి, కొనసాగాలంటే అది కేవలం భాష ద్వారానే సాధ్యమవుతుందని పట్టణంలోని కెఎన్ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు, తెలుగు శాఖాధ్యక్షులు మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి తెలిపారు. కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గిడుగు రామమూర్తి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు చిత్రపటానికి పూలమాలవేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెఎన్ఎం కళాశాల ప్రిన్సిపాల్, తెలుగు శాఖాధ్యక్షులు భీమార్జున రెడ్డి మాట్లాడుతూ, ఆధునిక తెలుగు భాష, సాహిత్యానికి వైతాళికుడు గిడుగు రామమూర్తి అని, ఒకప్పుడు పండితులకు మాత్రమే సొంతమైన తెలుగు గ్రంథాలలోని భాష ఆయన చేసిన ఉద్యమంతో సామాన్యులకు కూడా అర్థమయ్యే విధంగా వ్యావహారికంలోకి మారిందని, అలాంటి మన భాషపట్ల మనవారికే చిన్న చూపు ఉండడం తలవంపులని పేర్కొన్నారు. పరభాషా వ్యామోహం మన వారసత్వ సంప్రదాయానికి, సంస్కృతికి గొడ్డలిపెట్టు లాంటిదని అన్నారు. ఇతర భాషలు నేర్చుకోవడం అవసరమే కాని మన మాతృభాషను తక్కువ చేయడం సరికాదన్నారు. మన భాష మన ఆత్మ గౌరవానికి ప్రతీక కనుక మనం మన భాషను గౌరవించాలి, ప్రేమించాలి, తరువాతి తరాలకు అందించాలని, అప్పుడే మన భాషలోని మాధుర్యం, పదాల గొప్పతనం భవిష్యత్ తరాలు తెలుసుకోగలుగుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శివకృష్ణ, సీనియర్ అధ్యాపకులు వెంకట రమణ, న్యాక్ సమన్వయకర్త నాగరాజు, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు..జాతీయ క్రీడల దినోత్సవం: హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతిని కళాశాల లో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రధానాచార్యులు భీమార్జున రెడ్డి, ధ్యాన్ చంద్ చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ, "నన్ను నడిపించడం నా దేశం బాధ్యత కాదు, దేశాన్ని ముందుకు నడిపించడం నా బాధ్యత" అన్న ధ్యాన్ చంద్ మాటలను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలని అన్నారు. క్రీడా శాఖ ఇంచార్జ్ డా. పి. రవీందర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కలిగిస్తాయి కనుక విద్యార్థులు క్రీడలలో నైపుణ్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.

# కేంద్రం వివక్ష వల్లే యూరియా కొరత



## కప్పాటి పాండురంగా రెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 29:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో...శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, మాట్లాడుతూ..కాంగ్రెస్ నాయకులు అందుగుల సత్యనారాయణ,ఉండెల బాబు రావు,సభావట్ గణేష్ నాయక్,ఏకుల మహేందర్ కురుమ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అసమర్థతో యూరుయా దిగుమతి కాలేదు . రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఘోరంగా వైఫ్యలం చేందిదని, దీనిని అవకాశంగా తీసుకుని బిఅర్ఎస్ నాయకులు కేంద్ర అసమర్థతను ప్రశ్నించకుండా. రైతులను రెచ్చగొట్టేలా బిజేపితో కుమ్మకై అవగాహన లేకుండా కాంగ్రెస్ ను నిందించడం ప్రజలను రెచ్చగొట్టడం బిఅర్ఎస్ నాయకులకే చెల్లిందని వారు అన్నారు. రైతులకు ఇప్పటివరకు 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ప్రజా ప్రభుత్వం ద్వారా పంపిణీ జరిగింది. ఆగస్టు వరకు కేంద్రం రాష్ట్రానికి 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా కేటాయించారు. అందులో కేవలం 2.10 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయడం జరిగింది. ఆర్ఎఫ్ సిఎల్ రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (రామగుండము ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్) లో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడంతో యూరియా రాలేదు. రాష్ట్రానికి 1.69 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపులో 1.07 లక్షలే సరఫరా చేశారు. మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడింది. కేంద్ర వైఫల్యాన్ని రాష్ట్రంపై నెట్టాలని చూస్తున్నారు. దేశవ్యాప్తంగా చాల రాష్ట్రాలలో యూరియా కొరత ఉంది. కానీ, తెలంగాణలో మాత్రమే యూరియా కొరత ఉన్నట్లు బీజేపీ నేతలు కలసి బిఅర్ఎస్ నాయకులు అబద్ధాలు చెబుతున్నారు.' ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి నెల నుంచి ప్రతి నెలా కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాతో ఈ విషయంపై చర్చించారని, రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలు కూడా ఈ సమస్యను లేవనెత్తుతూనే ఉన్నారు పార్లమెంట్ లో కూడా అందులన కూడా చేసారన్న విషయం తెలంగాణాతో పాటు దేశ ప్రజలకు తెలిసునని రైతులకు రెచ్చగొట్టి రాజకీయంగా వునికుని కాపాడుకుందామనే చిల్లర ప్రయత్నాలు మానుకోవాలని బిఅర్ఎస్ నాయకులకు సూచించారు. గతంలో రైతులకు ఉచిత ఎరువులు ఇస్తామన్న హామి ఏమైంది. గతంలో రైతులు సబితా ఇంద్రారెడ్డిని అడ్డుకుని గేరావు చేసిన సంఘటనలను, ఖమ్మం రైతులకు బేడీలు వేసి స్టేషనలో పెట్టి, రోజుల కొద్ది పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాయించిన రోజులు సబితా ఇంద్రారెడ్డి మరిచి నట్టున్నారు. అని పాండురంగా రెడ్డి అన్నారు. కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

## మరియు తెలుగు భాషా దినోత్సవం




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) వెదురు కుప్పం :** మండలంలోని డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షతన కళాశాల ప్రిన్సిపల్ డా. అన్నపూర్ణ శారద విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని ఈరోజు తెలుగు భాష దినోత్సవం జరుపుకున్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ వ్యవహారిక భాష ప్రాధాన్యత ప్రస్తుత సమాజానికి ఎంత ఉందో తెలియజేశారు. అలాగే సమాజంలో ఉన్న అనేక అంశాలను అధ్యయనం చేయడానికి వ్యవహారిక భాష ఎలా ఉపయోగపడిందో ఉదాహరణలతో సహా వివరించారు తెలుగు అధ్యాపకులు డా.కె.భీమ మోహనరావు, క్రీడలు మానసిక వృద్ధికి శారీరిక పటుత్వానికి ఎలా దోహదపడతాయో కళాశాల వ్యాయామ అధ్యాపకులు డా. ఏ.సి.భరణినాథరెడ్డి వివరించారు. వేదికను అలంకరించిఅధ్యాపకులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వైస్ ప్రిన్సిపాల్ డా. ప్రసన్నలత, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డా. వెంకటేష్, అకాడమిక్ ప్రిన్సిపల్ డా. ప్రభాకర్ రావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సదస్సులో పాల్గొన్న విద్యార్థులు తమ ఆలోచనను సహ విద్యార్థులతో పంచుకున్నారు. వివిధ పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు బహుమతులు పొందారు.

# తుది ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి

## పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 29 :** మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీ లు, వార్డుల వారీగా విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాలను ఈ నెల 30 వరకు స్వీకరించడం జరుగుతుందని, అభ్యంతరాల పరిష్కారం అనంతరం వచ్చే నెల 2 న వార్డు, గ్రామ పంచాయతీల వారీగా ఫోటోతో కూడిన తుది ఓటరు జాబితాను వెల్లడిస్తామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితాను అనుసరించి ఓటర్లు, పోలింగ్ కేంద్రాల వివరాలను ఈ నెల 28 న ప్రదర్శించడం జరిగిందన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల విషయంలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా ఈ నెల 30 వరకు స్వీకరించడం జరుగుతుందని, 31న డీ పీ వో ఆధ్వర్యంలో అభ్యంతరాల పరిష్కారం జరుగుతుందని, అనంతరం సెప్టెంబర్ 2 న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని ఆమె తెలిపారు. జిల్లాలోని ధన్వాడ, మరికల్, ఊట్కూర్ మండలాలలో 650 మంది ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాలు 8 ఉన్నాయని, అభ్యంతరాల స్వీకరణ తర్వాత ఆయా పోలింగ్ కేంద్రాల పై తుది నిర్ణయం తీసుకుందామని సమావేశంలో నిర్ణయించారు. ఈ నెల 30న( శనివారం ) మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆ సమావేశంలో పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితా పై అభ్యంతరాలు తెలపవచ్చని కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను ఈ నెల 31 న పరిష్కరించి తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, నగర అధ్యక్షుడు పోషల్ వినోద్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సలీం,%దీ=ూ% పార్టీ సీనియర్ నాయకుడు సుదర్శన్ రెడ్డి, నగర అధ్యక్షుడు సాగర్, టీడీపీ నాయకుడు రాఘవ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# శరీర దారుఢ్యానికి క్రీడలు దోహదం: రాజ్ కుమార్ రెడ్డి



- క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడిన రాజ్ కుమార్ రెడ్డి

**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 29 :** గిరిజన యువకులు జట్లుగా ఏర్పడి క్రికెట్ టోర్నమెంట్ లో భాగస్వాములు కావడం అభినందనీయమని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా పేరపళ్ల మీది తండకు చెందిన గిరిజన యువకులు తండ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఎంపీఎల్ సీజన్-3 క్రికెట్ టోర్నీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రాజ్ కుమార్ రెడ్డి విచ్చేసి క్రికెట్ టోర్నమెంట్ ను శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు క్రీడాకారులను రాజ్ కుమార్ రెడ్డి పరిచయం చేసుకున్నారు. అనంతరం టాస్ వేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. గిరిజన య-ువకులు ఒక చోటకు చేరి క్రికెట్ టోర్నమెంట్ ను కలిసికట్టుగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. గ్రామ స్థాయి నుండి మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎదగాలని సూచించారు. క్రీడాకారులకు ఎలాంటి అవసరం ఉన్నా తనను సంప్రదిస్తే వారికి చేయూతనిచ్చేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డి క్రికెట్ ఆడారు. అనంతరం నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సంతోష్ కుమార్, కిష్ట్యానాయక్, లష్కర్ నాయక్, శేవనాయక్, శ్రీనివాస్ నాయక్, గోపాల్ నాయక్, సురేష్ నాయక్, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, గోపాల్ గౌడ్, సల్ల వెంకటేష్, వై.సంతోష్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, కృష్ణయాదవ్, నాగురావు, అశోక్, చామకూర నగేష్, నర్సింహ, అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్ష కిట్లు



- పేదల పక్షపాతిగా రాష్ట్రంలో ప్రజాపాలన
- కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కాటమయ్య కిట్ల పంపిణీలో మంత్రి పొంగులేటి

**నేటి సాక్షి పాలేరు, ఆగస్ట్ 29 :** ప్రమాదాల నివారణ కోసం కాటమయ్య రక్షక కిట్లను గీత కార్మికులు తప్పనిసరిగా వినియోగించాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి 80 మంది లబ్ధిదారులకు శుక్రవారం కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... కల్లుగీత కార్మికులకు పూర్తి స్థాయిలో కాటమయ్య రక్షక కిట్లను అందించే దిశగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా కుల వృత్తులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల, కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కిట్ల పంపిణీ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఈత చెట్లు ఎక్కే సమయంలో కార్మికులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా సాంకేతికంగా, శాస్త్రీయంగా కాటమయ్య రక్షక కిట్లను తయారుచేయడం జరిగిందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు భరోసా కల్పించామని అన్నారు. రైతులకు మద్దతుగా 21 వేల కోట్లతో 2 లక్షల వరకు పంట రుణమాఫీ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన రేషన్ కార్డు సమస్యలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరించి 7 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. పేదలకు అండగా ఉండే మన ప్రభుత్వం మొదటి విడత నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు. రాబోయే రోజులలో ప్రతి ఒక్క అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. గీత కార్మికుల సమస్యల తొలగించేందుకు ప్రభుత్వం భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, కూసుమంచి మండల తహసీల్దార్ రవి కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని కలిసిన యన్ఆర్ఐ

## లంకెళ్ళ బద్రీనాథ్ ను శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)తిరుపతి :** తిరుపతి రూరల్ మండలం,తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని చంద్రగిరిలోని మహిళా నాయకురాలు లంకెళ్ళ లలిత కుమారుడు, ఎన్ఆర్ఐ అమెరికా విన్స్ కాన్ స్టేట్ మంత్రి లంకెళ్ళ బద్రీనాథ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.లంకెళ్ళ బద్రీనాథ్ ను ఎమ్మెల్యే పులివర్తి నాని శాలువాతో సత్కరించారు.అనంతరం పలు విషయాల పై ఇరువురు చర్చించుకున్నారు. చంద్రగిరి లో పుట్టి ఇక్కడ చదివి అమెరికా రాష్ట్ర దేశంలో విన్ స్కాన్ రాష్ట్రంలో గెలిసి నాలుగు శాఖలకు మంత్రి కావటం తమకెంతో గర్వంగా ఉందని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు.అదేవిధంగా చంద్రగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పనులను బద్రీనాథ్ కు తెలిపారు.జన్మభూమి అభివృద్ధికి చంద్రగిరిని ఇంతటి అభివృద్ధి పథంలో నడిపించే మీకు తామంతా అండగా ఉంటామని బద్రీనాథ్ ఎమ్మెల్యే నానితో అన్నారు.

# పొన్నం సత్తయ్య గౌడ్ 15వర్ధంతి



**నేటి సాక్షి రిపోటర్ (హుజురాబాద్ నియోజకవర్గం) :** మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ 15 వ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ లోని పొన్నం సత్తయ్య గౌడ్ ఘాట్ వద్ద వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇల్లంతకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు అలాగే కరీంనగర్ జిల్లా డిసిసి అధ్యక్షులు ,మానకొండూరు శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల మరణించగా ఈ రోజు అలుగునూర్ శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీం, ఏ ఎం సి డైరెక్టర్ సూర్య, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు రేణుక శివకుమార్ యూత్ నాయకులు సందీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు ఆర్థిక సహాయం



**నేటి సాక్షి నారాయణపేట, ఆగస్టు 29 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని తీలేర్ రైతుకి బి ఆర్ ఏస్ మరికల్ మండల పార్టీ నాయకుల ఆధ్వర్యం లో రూ, 10000(పదివేల )ఆర్థిక సాయం మరికల్ మండలం తిలేరు గ్రామంలో రైతు కుమ్మరి వెంకటయ్య పశువుల పాక కూలి ఎద్దులు గాయ పడినందుకు గాను రూ, 10000 పది వేల రూపాయలను ఆర్థిక సాయం అందించిన మరికల్ మండల నాయకులు. ఈ కార్యక్రమం లో నాయకులు హన్మి రెడ్డి, సంపత్ కుమార్, ,వీర బసంత్ శెట్టి, అశోక్, సురిటి చంద్ర శేఖర్, పెంటమిది నర్సిములు, కృష్ణారెడ్డి, హాచ్చు శ్రీను, మతిన్ బస్వారాజ్, పెంటన్న గౌడ్, విష్ణు వర్ధన్ రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వేట నియోజకవర్గంలో "108" అంబులెన్సులు సేవలు బాగున్నాయి

## పేట ఎమ్మెల్యే- డాక్టర్ పర్ణిక రెడ్డి



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 29 :** నారాయణపేట జిల్లా: నారాయణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో, ప్రజలకు అందుతున్న సేవలపై ఎమ్మెల్యే గారు రివ్యూ చేయడం జరిగింది అందులో భాగంగా నియోజకవర్గం లోని 108 అంబులెన్స్ సేవలపై కూడా రివ్యూ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నియోజకవర్గం లో ఏ మండలంలోని ఏ గ్రామంలో నైనా వైద్య సహాయం అవసరం వస్తే వెంటనే మీరు108 అంబులెన్స్ కు ఫోన్ చేసి వెంటనే,సంఘటన స్థలానికి సిబ్బంది చేరుకుని, మీకు అంబులెన్స్ లోనే టెక్నీషియన్ సహాయంతో ప్రథమ చికిత్స చేస్తూ దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి చేరుస్తుంది ఈ సేవలను నియోజకవర్గ ప్రజలందరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా 108 అంబులెన్సులు పనితీరు మంచిగా ఉందని సిబ్బందిని మరియు సంస్థ అధికారులను అభినంది, సిబ్బందికి తగిన సూచనలు చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా...



# కల్తీ పేరుతో ఆత్మగౌరవం దెబ్బతిస్తున్నారు



## ఘనంగా సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడసంఘము 8వ ఆవిర్భావ వేడుకలు

**నేటి సాక్షి రిపోటర్ (హుజురాబాద్ నియోజకవర్గం) :** సార్వాయి పాపన్న మోకుదెబ్బగౌడ సంఘము 8వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా హాజరైన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ నేషనల్ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ వి జి ఆర్ నారగొని సర్దార్ సర్వాయిపాపన్న సినీ హీరో పంజాల జైహింద్ గౌడ్ గౌడ సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగొని బలరాజ్ గౌడ్ గాదగొని చక్రధర్ గౌడ్ వివిధ గౌడ సంఘాల నాయకులు గౌడ సోదరులకు 25 శాతం లిక్కర్ షాపుల్లో రిజర్వేషన్ ఇవ్వాలి పెండింగులో ఎక్సగ్రేషియా వెంటనే విడుదల చేయాలి హైదరాబాద్ లో ఉన్న కల్లు దుకాణాలపై ఉన్న నిషేధం ఎత్తివేయాలి. కల్తీ పేరుతో గౌడుల ఆత్మగౌరవం దెబ్బతిస్తున్నారు.జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయిపాపన్న పెరు పెట్టాలి తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన గౌడ గీతా వృత్తిదారులు వివిధ రంగాల్లో గౌడుల సేవలు గుర్తించి సర్వాయిపాపన్న సేవ పురస్కారాలు అందించి సత్కరించిన సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడసంఘము రాష్ట కమిటీ రాష్టంలో గత 2 సంవత్సరాలుగా 700 మంది కి పైగా గీతా వృత్తిదారులు ప్రమాదాలకు గురై కుటుంబాలు ఎదిరి చేస్తున్నాయని దాదాపు 13 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే నిధులు విడుదల చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.అలాగే గత ప్రభుత్వంలో గౌడులకు 15 శాతం లిక్కర్ షాపుల్లో రిజర్వేషన్ ఇచ్చామని ప్రస్తుత ప్రభుత్వం25 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట తప్పిందని వెంటనే అమలు చేయాలని జనగామ జిల్లాకు సర్వాయిపాపన్న పెరు పెట్టాలని కల్తీ పేరుతో కల్లు దుకాణాలు మూసివేయడం మంచిది కాదని గౌడ కులవృత్తిని దెబ్బ తీయాలని చూస్తున్నారని మన వృత్తిని కాపాడుకోవడానికి అందరం ఏకతాటిపై రావాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీతా వృత్తిదారునికి వెంటనే పింఛన్ మంజూరు చేయాలని సభనుదేశించి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.అలాగే వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న గౌడ గీతావృత్తిదారులను గుర్తించి సర్దార్ సర్వాయిపాపన్న సేవ పురస్కారాలు అందించటం ప్రతిభను గుర్తించి అన్ని గౌడ సంఘాలను బీసీ సంఘాలను ఏకతాటిపై తీసుకువచ్చిన సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట కమిటీకి అభినందనలు తెలియజేస్తున్నానని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట వ్యవస్థాపక అద్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ సబాధ్యక్షత వహించగా రాష్ట గౌరవ అద్యక్షులు జోగు రవికుమార్ గౌడ్ రాష్ట ప్రధాన కార్యదర్శి పల్సం సోమన్న గౌడ్ ఉపాధ్యక్షులు పొన్నం భిక్షపతి గౌడ్ కోశాధికారి రేగటి నాగరాజు గౌడ్ గండి రంజిత్ కుమార్ గౌడ్ బొంగులూరి వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు సోషల్ మీడియా కన్వీనర్ గణపతిరాజ్ గౌడ్ రాష్ట కమిటీ ముందుండి నడిపించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# తెలుగు భాషా దినోత్సవం



**నేటి సాక్షి,కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం గిడుగు రామ్మూర్తి జన్మదిన సందర్భంగా తెలుగు భాష దినోత్సవం తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తెలుగు భాష యొక్క గొప్పదనం మానవుడు తన భావాలను, భాష ద్వారానే ఎదుటి వ్యక్తులకు తెలపడం తన అవసరాలను తీర్చుకోవడం జరుగుతుందని, ప్రిన్సిపాల్ డాక్టర్ నడికట్ల సందీప్ తెలుగు భాషను ఉద్దేశించి పిల్లలకు విద్యాబోధన మాతృభాషలోనే చక్కగా అర్థమవుతుందని, తెలుగు భాషలోనే నవరసాలను చూడగలమని తెలుపును ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని తెలుగు భాష యొక్క గొప్పతనం గురించి వివరించారు. ఇందులో విద్యార్థిని,విద్యార్థులు మరియు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి రాష్ట్ర మేధావుల విభాగం కార్యదర్శి నియామకం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** శ్రీరంగరాజపురం : వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీరంగరాజపురం మండలానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రాజన్న నియమిస్తున్నట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా రాజన్ మాట్లాడుతూ తాను పార్టీ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తిస్తూ మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, గంగాధర్ నెల్లూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృపా లక్ష్మి కి కృతజ్ఞతలు తెలిపారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ, గ్రామస్థాయిలో వాటిని బలోపేతం చేస్తామన్నారు, రానున్న 2029 ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్నటువంటి అరాచకం దౌర్జన్యం దాడులను రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తూ, వైఎస్ఆర్సిపి పార్టీ పేద ప్రజల కోసం పెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మీనీ భారీ మెజారిటీ గెలిపించుకొని జగనన్న సీఎం చేసుకుంటామన్నారు. గ్రామస్థాయిలో వైఎస్ఆర్సిపి నాయకులు నెలకొన్న విభేదాలను పక్కనపెట్టి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

# గణపతి సన్నిధిలో ఘనంగా కుంకుమ పూజలు



**నేటి సాక్షి, ఎండపల్లి(రియాజ్):** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథుడు భక్తులచే నిత్య పూజలు అందుకుంటున్నాడు. మండలంలోని అంబారిపేట గ్రామంలో నేతకాని సంఘం అధ్యక్షుడు మోతే సత్యం ఆధ్వర్యంలో సంఘ భవనంలో ప్రతిష్టించిన గణపతి ప్రతిమ ముందు నేతకాని కులస్థులంతా విశేషంగా పూజలు చేస్తున్నారు. మూడవ రోజు శుక్రవారం గణపతి మండపం వద్ద నేతకాని సంఘ అధ్యక్షుడు మోతే పద్మ -సత్యం దంపతులతో పాటు మహిళలంతా దంపతులతో కలిసి అంగరంగ వైభవంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించి గణనాథుని కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జాడి సుజాత- రాజేశం, నేతకాని సంఘం నాయకులు దర్శనాల నరేష్, చెరుక మల్లేశం, దర్శనాల తిరుపతి, జైన బానయ్య, మోతే భూమేష్, గోల్లె శంకరయ్య, జాడి భూమలింగం, మోతే పోచయ్య లతోపాటు మహిళలు దర్శనాల రాజా రాణి, చెరుక రజిత, దర్శనాల అంజలి, జైన శంకరమ్మ, చెరుక సుమలత, బండారి రమ్య, మోతే పూజిత, జాడి వినోద లతోపాటు నేతకాని కుల సంఘ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడడమే ప్రధాన కర్తవ్యం



నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ఆగష్టు 29:- పర్యావరణాన్ని కాపాడడమే ప్రధాన కర్తవ్యం అని అందులో భాగంగానే మట్టి గణపతిని నెలకొల్పడం జరిగిందని మాజీ కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈదులగూడెంలోని 5వ వార్డులో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా పర్యావరణాన్ని కాపాడుతూ మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని,శుక్రవారం 3000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు భీమ్ నాయుడు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు జానకి రాములు రావుల వెంకటేశ్వర్లు భూక్య వెంకటేశ్వర్లు మూడావత్ నంద బైరెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

- ట్రాక్టర్లను అడ్డుకున్న స్థానిక ప్రజలు
- స్పందించని అధికారులు
- ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక కష్టాలు
- ముందుకు సాగని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం
- ట్రాక్టర్ ఇసుకకు 5 నుంచి 6వేలు
- ఇందులో అధికారుల ముడుపులు ఎంత?
- సామాన్య జనం పై అధిక భారం



**నేటి సాక్షిబీకమలాపూర్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలకేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు వినియోగించాల్సిన ఇసుకను అక్రమంగా జమ్మికుంట మండలం కల్లుపల్లె గ్రామం నుండి మానేరు వాగు ఇసుకను హనుమకొండ పట్టణ పరిసర ప్రాంతాలకు



తరలించే క్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం లోని కమలాపూర్ మండలం మీదుగా అతి భారీ ధరలకు అక్రమంగా ఇసుక తరలిస్తుండగా కమలాపూర్ మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐదు ఇసుక ట్రాక్టర్లను కమలాపూర్ వద్ద పట్టుకోగా మరొక ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంతో తప్పించుకుని హన్మకొండ వైపు వెళ్లారని కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తెలిపారు. ఒకవైపు మంత్రులు,కలెక్టర్,ప్రభుత్వ అధికారులు ఇందిరమ్మ ఇళ్లను వేగంగా నిర్మాణం చేపట్టాలని చెబుతుంటే మరోవైపు ఇసుక ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇవ్వకుండా అధిక ధరలకు అక్రమంగా తరలిస్తుంటే నిర్మాణాలు కుంటుపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి ఇకనైనా స్థానికంగా ఉన్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుకను కేటాయించి ఇందిరమ్మ ఇల్లు త్వరగా నిర్మాణం అయ్యేందుకు సహకరించాలని కోరారు.పోలీస్ డిపార్ట్మెంట్ నిర్లక్ష్యం మూలంగానే కమలాపూర్ మండలంలో ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక అందకపోగా హనుమకొండ, వరంగల్ వంటి నగరాలకు అధిక మొత్తంలో అధిక ధరకు అమ్మేందుకు ఆస్కారం కలుగుతుందని పోలీస్ డిపార్ట్మెంట్ అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను అడ్డుకొని కేసులు నమోదు చేసినట్లయితే స్థానిక ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే ఇసుక దొరికేది అని తద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంవేగవంతం అయ్యేదని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. అయితే ఈ విషయమై ఇసుక ట్రాక్టర్ల ఓనర్లను మరియు డ్రైవర్లను ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇసుక సరఫరా చేయాలని కోరగా ట్రాక్టర్ల యజమానులు నిరాకరించి ఒక్కో ట్రాక్టర్ కు నెలకు 5000 రూపాయలు అధికారులకు ఇస్తున్నామనీ అందువల్ల తక్కువ ధరకు సరఫరా చేయలేమని తెగేసి చెప్తున్నారు.దీనితో స్థానిక ప్రజలు రోడ్లపైకి వచ్చి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోగా ట్రాక్టర్ల యజమానులు కర్రలతో కొట్టడానికి కూడా వెనకాడకుండా,ట్రాక్టర్లను అడ్డుకున్న ప్రజలపైకి ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారు. స్థానిక ప్రజలు పట్టుకున్న ట్రాక్టర్లను కూడా పోలీసులు వచ్చిన తర్వాత వదిలివేసిన సంఘటన శుక్రవారం రోజున కమలాపూర్ లో చోటుచేసుకుంది.ట్రాక్టర్ తప్పించుకున్న తర్వాత ట్రాక్టర్ యజమాని స్థానిక ప్రజలను చంపుతానని బెదిరిస్తున్న సాక్షాలు కూడా ఉన్నాయని, ఇంత జరుగుతున్న కూడా అధికారుల నుండి కానీ, పోలీస్ వారి నుండి గాని ఎలాంటి స్పందన లేదని ఇలాంటి పరిస్థితులను చూసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు లబోదిబోమని మొత్తుకుంటున్నారు.దీనిపై స్థానిక పోలీసులు ఎట్లాంటి చర్యలు తీసుకుంటారనే దాని పై కమలాపూర్ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# రాయికల్ లో ఘనంగా - రైతు దినోత్సవం



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద భారతీయ కిషన్ సంఘ్ ఆధ్వర్యంలో బలరామ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం అన్నదాతలు రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాముని చిత్రపటానికి పూలమాలలు వేసి ,జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జోనల్ అధ్యక్షులు రావుల లింగారెడ్డి మాట్లాడుతూ భగవాన్ బలరాముడు వ్యవసాయానికి అధిష్టాన దేవతయని, భగవాన్ బలరాముని చేతిలో నాగలి, ముసలము (రోకలి బండ) ఆయుధం గా ఉంటాయన్నారు. భగవాన్ బలరాముని వంశస్థులు భూ సంపదను పెంచి పోషిస్తూ రక్షించే వారు. భగవాన్ బలరాముడు స్వయంగా గో ఆధారిత వ్యవసాయం చేసి, పండించిన ఆ పంటలను ముసలము (రోకలి బండ) ద్వారా, ఆహారముగా వినియోగించుకోవడానికి అనుకూలంగా తయారు చేయడం వల్ల, ఆ ధాన్యం విలువ పెరిగి, రైతులకు అధిక ఆదాయం వచ్చేది. దీనినే పండించిన పంటకు విలువ జోడించడం అంటాము. అందువల్ల నే మనం భగవాన్ బలరాముడు పుట్టినరోజున రైతు దినోత్సవం జరుపుకుంటాము అన్నారు. ఈ కార్యక్రమం లో భారతీయ కిసాన్ సంఘ్ జగిత్యాల జిల్లా విద్యుత్ ప్రముఖ్ తిరుమల శంకర్ , రైతులు ఏద్దండి లింగారెడ్డి, పాతూరి లింగారెడ్డి, కుర్మా మల్లారెడ్డి, గన్నవరం గంగాధర్, తోకల నరేష్, ఆకుల మహేష్, వట్టిమళ్ళ శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
30 ఆగస్టు 2025
13

# ప్యాక్స్ కేంద్రాల ద్వారా యూరియా సరఫరాకు చర్యలు

- యూరియా పంపిణీలో చిన్న అవకతవకలు జరిగినా స్పాట్ లో సస్పెండ్
- కూసుమంచి క్యాంపు కార్యాలయంలో యూరియా సరఫరాపై సమీక్షించిన మంత్రి పొంగులేటి



**నేటి సాక్షి పాలేరు , ఆగస్ట్ 29 :** పాలేరు నియోజకవర్గం పరిధిలో ఇక నుంచి ప్యాక్స్ కేంద్రాల ద్వారా మాత్రమే రైతులకు యూరియా సరఫరా జరగాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి యూరియా సరఫరాపై శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఏప్రిల్ నెల నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన స్థాయిలో యూరియా సరఫరా చేయని కారణంగా కొంత యూరియా కొరత మన రాష్ట్రంలో ఉందని అన్నారు. రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్. ఉత్పత్తి సాంకేతిక సమస్యల వల్ల నిలిచిపోయిందని అన్నారు. ఖమ్మం జిల్లాకు రాబోయే 7 రోజులలో 1600 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వస్తుందని అన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్యాక్స్ సోసైటిల ద్వారా మాత్రమే రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. యూరియా అక్రమ రవాణాను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా క్రమ పద్ధతిలో రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. యూరియా పంపిణీలో ఎటువంటి తప్పులు జరగరాదని అన్నారు. గత సంవత్సరం కంటే ఎక్కువ యూరియా అమ్మినట్లు రిపోర్టు ఉన్నప్పటికీ క్షేత్ర స్థాయిలో సమస్య ఉ ఒడటం ఆశ్చర్యకరంగా ఉందని అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా యూరియా అమ్మకం యూనిట్లను పెంచాలని, సహకార శాఖ, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బందిని డిప్యూటేషన్ లో తీసుకోవాలని, పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని, రైతులకు నేరుగా యూరియా అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఇక నుంచి ప్రైవేటు రంగానికి యూరియా బ్యాగ్ ఇచ్చే ఆస్కారం లేదని, వ్యవసాయ సహకార సంఘాల నుంచి అదనపు సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి యూరియా పంపిణీ చేయాలని, సెప్టెంబర్ సీజన్ ముగిసే వరకు యూరియా అమ్మకాలకు అనుమతిస్తూ టెంపరరీ లైసెన్సులు జారీ చేయాలని అన్నారు. యూరియా పంపిణీలో ఎవరైనా చిన్న అవకతవకలకు పాల్పడిన స్పాట్ లో సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కు మంత్రి స్పష్టం చేశారు. ప్రతి సబ్ సెంటర్ వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. యూరియా పంపిణీ పర్యవేక్షణకు రెవెన్యూ డివిజన్ అధికారినీ నియమించాలని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఐక్యత జాగృతి ప్రధాన లక్ష్యం ఇంకా పని చేస్తున్నాం




- విలువలతో కూడిన విద్యను అందిస్తూ జాతి వికాసంలో సరస్వతీ శిశు మందిరాలు ముందు వరుసలో ఉన్నాయి-కిషన్ రెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 29:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్పేట్ మున్సిపాలిటీలో.. గంగాపురం కిషన్ రెడ్డి మాట్లాడుతూ...విలువలతో కూడిన విద్యను అందిస్తూ జాతి వికాసంలో సరస్వతీ శిశు మందిరాలు ముందు వం-ఉసలో ఉన్నాయని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లోని విద్యా భారతి విజ్ఞాన కేంద్రం సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించినటువంటి బాలుర వసతి గృహం ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి హాజరై వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కోసమే ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ ప్రత్యేక పాఠ్యాంశాలను రూపొందించి విలువలతో కూడిన విద్యను అందిస్తూ జాతి వికాసంలో సరస్వతీ శిశు మందిరాలు తమదైన ముద్రను వేస్తున్నాయన్నారు. మిగతా అన్ని పాఠశాలలకు భిన్నమైన ప్రణాళికతో విద్యాబోధన సాగిస్తున్నాయని కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏ స్థాయిలో, ఏ సంస్థలో పనిచేస్తున్న జాతి ఐక్యత, జాగృతి ప్రధాన లక్ష్యాలుగా తమ నడవడికను కొనసాగిస్తారని తెలిపారు. ఈ వసతి గృహం గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు నాణ్యమైన వసతి సదుపాయాలను అందిస్తుందని ఇటువంటి సదు-పాయాల ద్వారా విద్యార్థులు మరింత శ్రద్ధతో విద్యాభ్యాసం చేయగలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు, రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి , విద్యాపీఠం యొక్క తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగం సుధాకర్ రెడ్డి , విద్యాపీఠం నాదర్గుల్ అధ్యక్షులు రమేష్ గుప్తా , క్షేత్ర సేవ ప్రముఖు విద్వాన్ రెడ్డి , చీఫ్ అడ్వైజర్ సుందర్ రెడ్డి , ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి , కార్యదర్శి విష్ణువర్ధన్ రాజు , కొండ కళ్యాణ్, జాయింట్ సెక్రెటరీ కృష్ణారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, సంగ్ పరివార్ నేతలు పాల్గొన్నారు.

# కుట్రలు నుంచి చెవిరెడ్డిని కాపాడాలని ప్రార్థనలు



- చెవిరెడ్డికి త్వరగా బెయిల్ మంజూరు కావాలనిశా
- నడవలూరు నుంచి అరుణాచలంకు బస్సు యాత్ర
- గ్రామస్తులను దగ్గరుండి తీసుకువెళ్లిన సర్పంచ్ గణపతి రెడ్డి
- అరుణాచలంలో చెవిరెడ్డి ఫొటో పట్టుకుని గిరిప్రదక్షిణ చేసిన గ్రామస్తులు
- ఈశాన్యలింగం వద్ద 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్న గ్రామస్తులు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** కూటమి ప్రభుత్వం కుట్రలో భాగంగా చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అక్రమ కేసులో అరెస్టు చేసి 74 రోజులుగా జైలులో నిర్బంధించారు.. అందరికీ మంచి చేసే నాయకుడు చెవిరెడ్డిని అక్రమంగా జైలులో నిర్బంధించడాన్ని తప్పు బడుతూ ఆయనకు త్వరగా బెయి-ఎల్ మంజూరు కావాలని, వెన్నునొప్పితో బాధ పడుతున్న ఆయనకు ఆరోగ్యం బాగుండేలా చూడాలని నడవలూరు గ్రామ ప్రజలు అరుణాచలేశ్వరున్ని మొక్కుకున్నారు. చెవిరెడ్డి ఫొటోను చేతబట్టుకుని గిరి ప్రదక్షిణ చేసి 108 కొబ్బరి కాయలుకొట్టారు. రామచంద్రాపురం మండలం నడవలూరు గ్రామానికి చెందిన ప్రజలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అమితంగా అభిమానిస్తారు. కూటమి ప్రభుత్వం కొలువు దీరిన తరువాత అక్రమ మద్యం కేసులో చెవిరెడ్డిని అరెస్టు చేసి జైలుకు తరలించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 74 రోజులుగా చెవిరెడ్డి జైలులో నిర్బందంకు గురవడంతో ఆయనను కాపాడాలని నడవలూరు ప్రజలు అరుణాచలం క్షేత్రంకు బస్సుయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారు. గ్రామస్తులు కోరిక మేరకు సర్పంచ్ గణపతి రెడ్డి మూడు బస్సులను సిద్ధం చేయగా వంద మంది యాత్రలో పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం 4గంటలకు నడవలూరు నుంచి తిరువణ్ణామలైకి బస్సులో చేరుకుని ముందుగా అరుణాచలేశ్వరున్ని దర్శించారు. అనంతరం చెవిరెడ్డి ఫొటోను చేత బట్టుకుని గిరి ప్రదక్షిణ చేశారు. గిరి ప్రదక్షిణలో 14 కి.మీ నడవలేని మహిళలు, వృద్ధులు ఆటోలో ప్రదక్షిణ చేయగా నుండి గలిగిన వారు పాదయాత్రగా ప్రదక్షిణ పూర్తి చేసుకున్నారు.

## 108 కొబ్బరికాయలతో మొక్కు చెల్లింపు

అక్రమ నిర్బంధంలో ఉన్న చెవిరెడ్డి త్వరగా బయటకు రావడంతో పాటు ఆయన ఆరోగ్యం బాగుండాలని ప్రార్థిస్తూ నడవలూరు గ్రామస్తులు అరుణాచలం క్షేత్రలోని ఈశాన్య లింగం వద్ద 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్నారు. అరుణాచలేశ్వరా మా అభిమాన నాయకుడు చెవిరెడ్డిని కాపాడు స్వామీ అంటూ పెద్ద ఎత్తున నినదించారు.

# అల్లీ పూర్ లో 2కె రన్



**నేటిసాక్షి, రాయికల్ :** హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద్ జన్మదినం సందర్భంగా రాయికల్ మండలం అల్లీ పూర్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులద్వారా క్రీడా ప్రతిజ్ఞ చేయించి ఆనంతరం గ్రామంలో 2కె రన్ ను ఏర్పాటు చేయగా ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ జెండా ఊపి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో పి. డి.కృష్ణప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాగ రాయికల్ మండలం ఇటిక్యాల మోడల్ స్కూల్లో క్రీడ దినోత్సవాన్ని నిర్వహించారు.

# యూరియా కోసం తప్పని రైతుల తిప్పలు

**అల్లీపూర్లో చెప్పుల క్యూ**



**నేటిసాక్షి, రాయికల్ :** సరిపడ యూరియా సరఫరా లేక అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నారు. రాయికల్ మండలం అల్లీపూర్, ఇటిక్యాల సింగిల్విండో భవనాల వద్ద రైతులు శుక్రవారం యూరియా బస్తాల కోసం క్యూ కట్టారు. అల్లీపూర్ లో చెప్పులను వరుసలో పెట్టి యూరియా బస్తాలు తీసుకెళ్లగా, ఇటిక్యాలలో రైతులే యూరియా బస్తాల కోసం క్యూ కట్టారు. వచ్చిన కోటా పూర్తి స్థాయిలో రాకపోవడంతో కొందరు రైతులకు బస్తాలు అందక నిరాశాగా వెళ్లిపోయారు.

# విజ్ఞం హై స్కూల్ లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణంలోని విజ్ఞం హై స్కూల్ లో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి ని పురస్కరించుకుని జాతీయ క్రీడాదినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ ఎద్దండి ముత్యంపు రాజురెడ్డి పాల్గొని వివిధ రకాల క్రీడల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా రాజురెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు శారీరకంగా మానసికంగా ధ్రుడంగా ఉండడానికి దోహదపడతాయని, మేజర్ ధ్యాన్ చంద్ హాకీ క్రీడలో అంత్యంత ప్రతిభతో ఒలింపిక్స్ లో దేశానికి స్వర్ణ పథకాలు సాధించారని తెలిపారు. ఎటువంటి ప్రలోబాలకు లొంగకుండా ధ్యాన్ చంద్ దేశం కోసం తన క్రీడాజీవితాన్ని అంకితం చేశారని,అదే విధంగా నేటి విద్యార్థులు, యువత ఎటువంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా, చదువుతో పాటు క్రీడల్లో రాణించి, తల్లిదండ్రులకు, పాఠశాలకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహేశ్వరం తహసిల్దార్ ని సన్మానించిన.. టి యాదేశ్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 29:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలనికి నూతనంగా విచ్చేసిన మండల తహసీల్దార్ ని బీజేపీ మహేశ్వరం మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది..ఎమ్మార్వో తో మాట్లాడుతూ మండలం లో ఉన్న రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని, బూ బారతి లో తప్పులను సవరించాలని కోరడం జరిగింది. దానికి ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి తప్పకుండ సమస్యలను పరిష్కరిస్తానని తెలపడం జరిగింది.. ఏ సమస్యలు ఉన్న మా ద్రుష్టి కి తీసుకువస్తే తప్పకుండ పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# స్థానిక ఎన్నికలలో మెజార్టీ స్థానాలను గెలిపించుకుందాం



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం,ఆగస్టు 29:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం లోకల్ బాడీ ఎలక్షన్స్ దృష్ట్యా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జరగబోయే లోకల్ బాడీ ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని నాయకులకు కార్యకర్తలకు సలహాలు సూచనలు చేస్తూ మండలంలో జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు నెంబర్లతో సహా ప్రతిఒక్క స్థానంలో ఒక్కరే అభ్యర్థి నిలబడాలి ఆ నిలబడ్డ అభ్యర్థిని గెలిపించుకునే ప్రయత్నం చేయాలన్నారు...అలాగే ఓటర్ లిస్ట్ ల విషయమై నాన్ లోకల్ ఓట్లను గుర్తించి ఎంపీడీవో కి నివేదిక అందజేసి వాటిని ఎట్టి పరిస్థితుల్లో తొలగించే విధంగా చర్యలు తీసుకోమని చెప్పామన్నారు..అలాగే బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోత్ రాజు నాయక్ మాట్లాడుతూ మహేశ్వరం మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి ఒక్క అభ్యర్థిని గెలిపించుని సబితా ఇంద్రారెడ్డి కి బహుమతిగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ , పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి , బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు రోడ్డు పై నిషేధం

- పొలాల్లో పనులు మాత్రమే వాడాలి
- రోడ్డుపైకి వస్తే చర్యలు తప్పవు లి డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి.కె. పరంధామ రెడ్డి



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 29(షేక్ నయిముల్లా)** : దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు రోడ్డు పై ప్రయాణించడం వలన రోడ్డులు దెబ్బ తింటున్నాయని , రోడ్డు పై ప్రయాణించేప్పుడు సాధారణ టైర్లతో మాత్రమే ప్రయాణించాలని ట్రాక్టర్ యజమానులను డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి.కె. పరంధామ రెడ్డి కోరారు. వరి నాట్లు సీజన్ లో ఎక్కువగా ట్రాక్టర్ యజమానులు ఈ పొరపాటు చేస్తున్నారని, పొలం గట్టు వరకు సాధారణ టైర్లతో ప్రయాణించి పొలంలో దిగే ముందు దమ్ము చక్రాలను మార్చు కోవాలని, పని ముగిసిన వెంటనే తిరిగి సాధారణ టైర్లను మార్చుకొని మాత్రమే రోడ్లు పైకి రావాలని ట్రాక్టర్ యజమానుల ను ఆయన కోరారు. తప్పని సరి పరిస్థితుల్లో, తక్కువ దూరం ప్రయాణించేప్పుడు సేఫ్టీ మెటల్ రింగ్ ను వినియోగించాలని సూచించారు. దమ్ము చక్రాలతో రోడ్ల మీద పట్టుబడితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంలో ట్రాక్టర్ యజమానులు సహకరించాలని కోరారు. ఈ రోజు నగరం పరిసర ప్రాంతాల్లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ వాహన తనికీలు నిర్వహించి రెండు ట్రాక్టర్లకు అపరాధ రుసుం విధించి నట్లు ఆయన తెలిపారు. ఈ డ్రైవ్స్ కొనసాగిస్తామని, డ్రైవర్లందరు రూల్స్ పాటించటంతో పాటు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు.

# గణేష్ నిమజ్జనం ప్రాంతాల పరిశీలన



**నేటిసాక్షి, మిర్యాలగూడ** :గణపతి నవరాత్రి ఉత్సవాలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం లోని వాడపల్లి, వేములపల్లి, అనుముల మండలంలోని 14 మైల్ గ్రామం మరియు పెద్దవూర మండలం దయ్యల గండి (నాగార్జునసాగర్) నందు ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన కేంద్రాలను శుక్రవారం మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు తో కలసి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ, పారిశుధ్యం, తాగునీరు, లైటింగ్, బారికేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ మరియు భద్రతా ఏర్పాట్లను సూచించారు. జనసమూహ నిర్వహణ కోసం పోలీసు సిబ్బంని, అత్యవసర అవసరాల కోసం వైద్య బృందాలను, నిరంతర విద్యుత్ సరఫరాను, తగినంత పారిశుద్ధ్య చర్యలను సక్రమంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గణేష్ నిమజ్జనాలను శాంతియుతంగా మరియు ప్రజలకు అసౌకర్యం లేకుండా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంత మండలాల తహశీల్దార్ లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ సిబ్బం మరియు వైద్య, విద్యుత్, ఆర్ అండ్ బి శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 'త్రిశక్తి' ఆలయంలో..వైభవంగా గణపతి హెూమం

- కోరుట్లలో 'త్రిశక్తి' ఆలయంలో..
- వైభవంగా గణపతి హెూమం

**నేటి సాక్షి - కోరుట్ల( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేశ్ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత ఆలయంలో వినాయక





నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, గణపతి హెూమం వైభవంగా నిర్వహించారు.పట్టణం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు హాజరై గణపతి ఆశీర్వచనం పొందారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ వినాయక నవరాత్రులు శ్రద్ధాభక్తులతో జరుపుకుంటూ అందరూ వినాయక కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.అనంతరం త్రిశక్తి మాతకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించగా, హెూమం ముగిసిన వెంటనే అన్నదాన కార్యక్రమం జరిగిం. వందలా మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్తో పాటు గజ్జల శంకర్, గాజుల రమేష్, చింతకింది సత్యనారాయణ, కరెంటు విజయ్, కార్తీక్, రాం చరణ్, ప్రవీణ్, నరేందర్, అనిల్, సంతోష్, వినయ్, విశ్వతేజ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు

# 20 రోజులుగా ఇంటికి తిరిగి రాని వృద్ధుడు

**పోలీసులకు ఫిర్యాదు**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 29:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో...21.05.2025 సాయంత్రం 7 గంటలకు రవిరాల గ్రామం దేవేంద్రనగర్ కాలనీకి చెందిన చెల్ల సురేష్ (వయసు 30 సంవత్సరాలు మహేశ్వరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.సుమారు 20 రోజుల క్రితం తన తండ్రి చెల్ల కిషన్ కృష్ణ వయసు 60 సంవత్సరాలు తిరుపతికి వెళ్తున్నానని పొరుగువారికి చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయారని,ఆ తరువాత ఇంటికి తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు.బంధువులు,పరిసర ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఇంతకుముందు కూడా రెండు నెలల క్రితం తన తండ్రి ఇంటి నుండి వెళ్లిపోయి, అప్పట్లో మిస్సింగ్ కేసు నమోదు కాగా 15 రోజులకు తిరిగి వచ్చారని తెలిపాడు భాషలు: తెలుగు, హిందీ,దుస్తులు: తెల్లటి షర్ట్, నల్లటి ప్యాంటు.ఫిర్యాదు మేరకు పోలీసులు గా కేసు నమోదు చేసి,దర్యాప్తును వాసి కె.ఏ. తహేరా బేగంకి అప్పగించారు.

# జీవశాస్త్ర ఉపాధ్యాయుడి కేటాయింపుపై హర్షం



**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** మండలంలోని కొండాపూర్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడు లేనందున విద్యార్థులు నష్టపోతున్నారని పలుమార్లు జిల్లా విద్యాధికారికి విన్నవించగా ఏట్టకేలకు జీవశాస్త్ర ఉపాధ్యాయుని కేటాయింపు చేసినట్లు ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి తెలిపారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో విద్యాధికారి రాము ని కలసి విషయం తెలుపగా తక్షణమే స్పందించి వెల్గటూర్ మండలంలో పనిచేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుని కొండాపూర్ ఉన్నత పాఠశాలకు బదిలీ చేశారన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాముని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కుమారస్వామి శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని విద్యార్థుల విద్యాభివృద్ధికై జిల్లా విద్యాధికారి దృష్టికి సమస్య తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేసిన కుమారస్వామిని గ్రామస్థులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# యువతి గల్లంతు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 29:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం ఇమాముగూడ గ్రామానికి చెందిన ఇంద్రబిషువర్మ శంకర్ (26) తన భార్య సంఘన కామి (20) కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎనిమిది నెలల క్రితం నేపాల్ రాష్ట్రం నుండి వచ్చి ఇమాముగూడలో నివసిస్తూ,భవానీ రెస్టారెంట్‌లో హౌస్ కీపింగ్ పనిచేస్తున్న దంపతులు 13.10.2024న ఉదయం ఇంట్లో ఉన్న సమయంలో, ఫిర్యాదుదారు బయటికి వెళ్ళి వచ్చేసరికి భార్య కనిపించలేదు. పరిసరాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో,తన మొబైల్ ఫోన్ (నంబర్: 7200627624) మరియు రూ.15,000 నగదుతో ఇంటి నుండి వెళ్లిపోయిందని తెలిసింది.కాల్ చేసినప్పటికీ మొబైల్ స్విచ్ ఆఫ్‌లో ఉందని తెలిపారు.తప్పిపోయిన మహిళ వివరాలు:వయస్సు: 20 సంవత్సరాలు,ఎత్తు: 5 అడుగులు,రంగు: తెలుపు,మాట్లాడే భాషలు: హిందీ, నేపాలి,దుస్తులు:టీ-షర్ట్, నైట్ ప్యాంట్.ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు

# అందెల నివాసానికి కేంద్ర మంత్రి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 29:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం లో..కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ పర్యటనలో భాగంగా... రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు నివాసానికి విచ్చేసిన సందర్భంగా శ్రీరాములు ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
30 ఆగస్టు 2025



# సాంప్రదాయం లకు నిలువెత్తు రూపం

- అధికారులులి భగవంతుని పూజ
- కార్యక్రమంలో సంప్రదయాలకు పెద్ద పీటలి విగ్నేశ్వరుడిని పల్లకిల మూసుకొని నిమజ్జనం తీసుకువెళ్తున్న మహిళామణులు
- భగవంతుని సన్నిధిలో భక్తి మాత్రమే ఉ ఒడాలి అని సంప్రదాయం చూపుతున్న చందోలు ఎస్ ఐ





**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (చందోలు) ఆగస్టు 29 (షేక్ నయిముల్లా) :** భగవంతుని కి సంప్రదాయ పద్దతులు అనేవి మనం చిన్నతనం లో చూసి ఉంటాం. అప్పుడు భగవంతునికి సేవ చేయాలి అంటే ప్రతి ఒక్కరిలో భక్తి శ్రద్ధలు,సంప్రదాయంలో ఏమిటో తెలుసుకునే వాళ్ళం. కానీ ఇప్పుడు సంప్రదాయం అంటే ఏమిటి?భక్తి అంటే ఎలా ఉండాలి అనేవి గాకి వదిలేసింది ఇప్పటి మానవ జీవితం అనేది అక్షరసత్యం. ఎందుకంటే గతంలో భగవంతుని సన్నిలో భక్తి కోసం భజన రూపంలో భక్తి గీతాలు అలపించే వారు. కానీ ఇప్పుడు పూజ అనే ఒక రకం, భజన అనేది ఒక రకం గా మారి భక్తి అనేది అటక ఎక్కింది అంటే హాస్యాస్పదం కాదు. ఇప్పుడు భవవంతునికి పూజ అనేది మాటలకు మాత్రమే పరిమితం అయ్యే విధంగా మారింది అంటే అతిషానుకాదు. ప్రతి ఒక్క చోట భక్తి పాటలకు స్వస్తి పకి ఆనంద హేళ అనే విధంగా అసభ్య పాటలు పెడుతూ సభ్య సమాజానికి చెడు పేరు తెస్తున్నారు.గతంలో భజన తో సంకీర్తనలు కేవలం కొద్ది శబ్దం తో ఉండేది. అందరికి భక్తి పరవశంవచ్చేది. కానీ ఇప్పుడు అధిక ధ్వని తో పెట్రేగి పోతూ లక్ష లు వెచ్చిస్తూ ఆనందం అనుభవిస్తున్నారు. ఈ సంఘటన తో సంప్రదాయాలు అంటే ఎలా ఉంటాయో అనేది ప్రశ్నగా మిగిలిం. ఇప్పుడు ఈ అంశాలు అధికారులు గ్రహించి తక్కువ శబ్దం వచ్చే విధంగా దేవుని ఊరేగింపులు చేయాలి గాని అధిక ధ్వను లకు అనుమతులు లేవు అని నిబద్ధత ను ప్రవేశ పెట్టారు. దీనితో భక్తి గాకి వదిలేసి అసభ్య పాటలు పెట్టి అధిక ధ్వని తో ఆరోగ్యం పాడు చేసుకోవటం పై అధికారులు దృష్టి సారించారు. దీనితో అధిక ధ్వని వచ్చే వాటిని పోలీస్ ల సాయం తో ఖండిస్తూ భక్తిని ప్రతి ఒక్కరిలో ఆలోచింప చేస్తున్నారు. ఈ అంశం లో పిట్టలవాని పాలెం ఎస్ ఐ శివకుమార్ యాదవ్ తన ఉ ద్యోగ ధర్మం ను నిబద్ధతతో చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. అధిక ధ్వని వల్ల కలిగే నష్టాలు ప్రజలకు తెలియ జేస్తూ తన నిబద్ధత ను చాటుకున్నారు. ఇలాగే అనుమతులు లేని అధిక ధ్వని ని ఎక్కడ ఉన్న ప్రభుత్వ చర్యలు తీసుకుంటాం అని మండలంలో సమాచారం ఇచ్చారు. రేపటి రోజున అంటే శని వారం అధికంగా అధిక ధ్వని డిజెలు ఉంటాయి అని పలువురు చెబుతున్నారు. వారి పై చర్యలు ఎలా తీసుకుంటారని ప్రతి ఒక్కరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. చూడా భక్తి ప్రజలకు అందుబాటులోఉంటుందో లేకఅసభ్య పాటలతో భక్తి లేకుండ ఉంటుందో... డి జె లు లేకుండా చేయటం తో కళాకారుల కూడా బ్రతకడానికి అవకాశం ఉంరుం అనేది జీవిత సత్యం. చూడాలి ఏమి జరుగుతుందో......

# గణపతి పూజలో పాల్గొన్న టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 29:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడలోని అరోరా లీగల్ కాలేజీలో నిర్వహించిన గణపతి పూజ కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా లక్ష్మీ శ్రీనివాస్ మాట్లాడుతూ:-చదువుతోపాటు దేశ సంస్కృతి,సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత లా విద్యార్థుల పైన ముఖ్యంగా ఉంది.సమ సమాజ నిర్మాణంలో అందరూ సమానులనే విషయాన్ని సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో సంతోషకరం అని పేర్కొన్నారు.కార్యక్రమంలో రమేష్ గౌడ్,కర్ణాకర్,శివతేజ,అరుణ్ కుమార్,ప్రేమ్ కుమార్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించండి

- వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండండి
- ఎంపీపీ ఏవి బ్రహ్మానంద రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** వాతావరణ మార్పులు వర్షాలు కురుస్తుండడంతో అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా మండలం లో ప్రజాసమస్యలపై స్పంంచి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపీపీ ఏవి బ్రహ్మానందం రెడ్డి అన్నారు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగిం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కలిగించాలని అన్నారు మంచి నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు అన్ని శాఖల అధికారులు సమన్వయంత మండల అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు సమస్యల రహిత మండలంగా తెచ్చితిద్దడమే లక్ష్యంగా అధికారులు పరిచయాలున్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఢిల్లీ రాణి భాను కుమార్ రెడ్డి వైస్ ఎంపీపీ లావణ్య చంద్రబాబు, కవితా భాస్కర్ యాదవ్,ఎంపీటీసీలు కొట్టే చంద్రశేఖరరెడ్డి ,మంజుల సిద్ధారెడ్డి ,మునేంద్రబాబు , ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, తాసిల్దార్ మధుసూదన్ రావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు....

# బాధితులను పరామర్శించిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే

ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 29 :** హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో మహబూబ్ నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం ఉంద్యాల తండాకి చెంన వర్షబాబు నాయక్ తండ్రి రాములు నాయక్ అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందుతున్నారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం ఆ ఆసుపత్రికి వెళ్లి బాధితుడ్ని పరామర్శించారు. ఆయనకు మెరుగైన వైద్యం అంంచాలనీ వైద్యులను మాజీ ఎమ్మెల్యే కోరారు. అలాగే మదనాపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెంన అల్లిపూర్ కుర్మన్న బ్రెయిన్ కి సంబంధించిన వ్యాధితో బాధపడుతు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో కుర్మన్నను పరామర్శించి మెరుగైన వైద్యం అంచాలని వైద్యులను మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కోరారు.

# యూరియా పంపిణీపై అపోహాలు వద్దు



## కోరుట్ల వ్యవసాయ అధికారుల ప్రకటన

**నేటి సాక్షి - కోరుట్ల( రాధారపు నర్సయ్య ) :** యూరియా సరఫరాపై రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని కోరుట్ల మండల వ్యవసాయ అధికారులు స్పష్టం చేశారు. ఎలాంటి కొరత లేదని, క్రమబద్ధమైన విధానంలో పంపిణీ జరుగుతోందని రైతులకు భరోసా ఇచ్చారు. పంపిణీ కేవలం e-Pos ద్వారానే.. యూరియా సరఫరా ఎలక్ట్రానిక్ e-Pos మెషిన్ ద్వారానే జరుగుతోందని అధికారులు తెలిపారు. వ్యవసాయ భూమి కలిగిన రైతు స్వయంగా తన వేలిముద్రతోనే యూరియా పొందగలడని స్పష్టం చేశారు. కౌలు రైతులు యూరియా పొందే సమయంలో యజమాని రైతుకు OTP వెళ్ళి, దాన్ని మెషిన్‌లో నమోదు చేయడంలో కొంత ఆలస్యం అవుతుందని వివరించారు. గొడవలకు కారణం రైతులే..కొంతమంది రైతులు ఇతరుల పట్టా పాస్‌బుక్స్ తీసుకువచ్చి వారి కోటాను కూడా తామే పొందాలని డిమాండ్ చేయడంతో క్యూలలో వాగ్వాదాలు జరుగు తున్నాయని అధికారులు తెలిపారు. ఇది యూరియా కొరత వల్ల కాదు, రైతుల నిర్లక్ష్యం, క్రమశిక్షణ లోపం వల్లే జరుగుతోందని స్పష్టం చేశారు.ఇప్పటికే 1882 మెట్రిక్ టన్నులు వచ్చాయికోరుట్ల మండలానికి ఇప్పటి వరకు 1882 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయినట్టు వెల్లడించారు. సెప్టెంబర్ నెలకు అదనంగా 400 టన్నుల అలాట్మెంట్ ఉన్నందున రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.నకిలీ ప్రచారాలను నమ్మొద్దుసోషల్ మీడియాలో యూరియా కొరతపై వస్తున్న వదంతులు, నకిలీ వార్తలను రైతులు నమ్మవద్దని హెచ్చరించారు. ఈ నెలలో ఎవరికైతే ఎంత అవసరమో అంత మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు.రైతులు క్రమశిక్షణ పాటిస్తూ క్యూలలో నిలబడాలని, ఎవరికి ఎంత అవసరమో అంత మేరకు మాత్రమే యూరియా తీసుకోవాలని అధికారులు సూచించారు. స్టాక్ సమృద్ధిగా అందుబాటులో ఉందని, ఆందోళన అవసరం లేదని స్పష్టం చేశారు..

# మూగజీవాలకు పొంచి

మూగజీవాలకు రక్షణ లేకుండా పోతున్న వైన్యం ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని అధికారులు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 29:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని కోలాన్ గుడా గ్రామంలో.. ఒక కౌలుకు తీసుకొని రైతు వ్యవసాయం చేస్తున్న పొలంలో.. ట్రాన్స్ఫారం ఉండడం మరియు కరెంటు తీగలు కింకి ఉండడంతో భయాందోళనలతో.. రైతు బిక్కుబిక్కుమంటూ ఎప్పుడు ఏం జరుగుతుందో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు ఇప్పటికైనా అధికారులు స్పంంచి వెంటనే తగిన చర్యలు తీసుకోవాల్సింగా గ్రామస్తులు వేడుకోవడం జరుగుతుం మరియు అక్కడ ఏవైతే ట్రాన్స్ఫారం మరియు ఆ కరెంటు స్తంభాలకు ఉన్న వైర్లు కింకి అయితే ఉన్నాయో అవన్నీ తొలగించే ప్రయత్నం చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు లేనియెడల... పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని రైతు తెలియజేయడం జరిగిం గ్రామస్తులు సైతం ఇలాంటివి తక్షణమే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని తెలియజేశారు.

# ఘనంగా హాకీ క్రీడాకారుడి జయంతి వేడుకలు

- తెలుగు భాషా దినోత్సవంపాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జ్యోతి



నేటి సాక్షి, చేర్యాల: ఆగస్టు 29,జాతీయ హాకీ క్రీడాకారుడైన మేజర్ ధ్యాన్చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రజెంటేషన్ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జ్యోతి మాట్లాడుతూ. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలియజేశారు. విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని గిడుగు రామ్మూర్తి, గురజాడ అప్పారావు తెలుగు భాష గొప్పతనం కోసం వారు చేసిన కృషిని కొనియాడారు. విద్యార్థులు ఉపన్యాసాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఈటి రమేష్ ,నాగరాజు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# కరీంనగర్ మున్సిపల్ పరిధిలో నాన్ రెసిడెన్స్ ఓట్లను తొలగించాలి

- ఇతర రాష్ట్రాల వాళ్లు రెండు మూడు చోట్ల ఓట్లు కలిగి ఉన్నారు
- బోగస్ ఓట్ల ఏరివేతకు ఎన్నికల కమిషన్ పకడ్బందీ చర్యలు చేపట్టాలి
- ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్



కరీంనగర్, ఆగస్టు 29: ఎన్నికల కమిషన్ రూపొందించిన ఎన్నికల జాబితాలో జనాలు తక్కువగా, ఓటర్లు ఎక్కువగా ఉన్నారని ఇది ఎవరిలోపమని ఓటరు జాబితాలో ఉన్న లోపాలను గుర్తించి తక్షణమే సరిదిద్దాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు, జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటరు జాబితాపై, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై నిర్వహించిన వివిధ రాజకీయ పార్టీల సమీక్ష సమావేశానికి ఎంఐఎం పార్టీ పక్షాన గులాం అహ్మద్, బర్కత్ అలీ కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన వారి ఓట్లను తొలగించాలని, ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వలస వచ్చిన వారి ఓట్లను గుర్తించి, దేశంలో ఒకే చోట ఒక ఎన్నికకు ఒకేసారి ఓటు వేసేలా అవకాశం కల్పించాలన్నారు. ఎన్నికల కమిషన్ కు తద్వారా బోగస్ ఓట్ల ఏరివేత సాధ్యమవుతుందన్నారు. ఇతర రాష్ట్రాలకు సంబంధించిన వారు అసెంబ్లీ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణలో ఓటు వేస్తూ.. వారి సొంత రాష్ట్రాల్లో అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినప్పుడు అక్కడ సైతం ఓట్లు వేస్తున్నారని, ఇలాంటి డబుల్ ఓటింగ్ విధానం జరగకుండా నిరోధించాలన్నారు. కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల జాబితాలో సుమారు 40వేల ఓట్లు గ్రామపంచాయతీల్లో నివసిస్తున్న వారి ఓట్లు, ఇతర రాష్ట్రాలకు సంబంధించిన వారి ఓట్లు కలిగి ఉన్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కరీంనగర్ మున్సిపల్ పరిధిలోని డివిజన్లో ఎంతమంది ఉన్నారు ఎన్ని ఓట్లు ఎక్కువగా ఉన్నాయి వాటిని జల్లెడ పట్టి బిఎల్వోలు గుర్తించేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. గ్రామ, డివిజన్ స్థాయి స్థానికులతో విచారణ జరిపి లేదా వివిధ పార్టీల నాయకులు లేదా కుల సంఘాల ప్రతినిధుల సహాయంతో వివరాలు తెలుసుకొని చనిపోయిన వారి ఓట్లను తొలగించాలన్నారు. బ్రతికి ఉన్న వారి ఓట్లు గల్లంత కాకుండా ఎన్నికల కమిషన్ పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, అర్హత కలిగిన వారందరికీ ఓటు హక్కు కల్పించాలని చెప్పారు ఒక డివిజన్ పరిధిలోని ఒక ఇంటిలో వారి ఓట్లను ఒకే పోలింగ్ కేంద్రంలో పరిధిలో ఉండేట్లు జాగ్రత్తలు తీసుకోవాలని, రెండు కేంద్రాల్లో ఓట్లు ఉండడంతో ఓటు వేసే బాధ్యత తగ్గి పోలింగ్ శాతం తగ్గడానికి కూడా కారణమవుతుందన్నారు.

# సిగ్మా హాస్పిటల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి



- లక్ష్మణ్ కుటుంబానికి 30 లక్షలు నష్ట పరిహారం అందించాలి.
- మృతుడి కుటుంబానికి అండగా ఎన్ హెచ్.ఆర్.సి (ఎన్జీవో)

**నేటి సాక్షి - జగిత్యాల( రాధారపు నర్సయ్య ) :** హాస్పిటల్స్ సిబ్బంది నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలు బలి తీసుకున్న సిగ్మా హాస్పిటల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని, బైరి లక్ష్మణ్ కుటుంబానికి 30 లక్షల నష్టపరిహారం హాస్పిటల్స్ సిబ్బంది ద్వారా మృతుడి కుటుంబానికి అందించి వారిని ఆదుకోవాలని నేషనల్ హూమెన్స్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారాం ఆధ్వర్యంలో గురువారం జగిత్యాల జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నక్క గంగారాం మాట్లాడారు. ఆయన కథనం ప్రకారం..జగిత్యాల లోని సిగ్మా ఆసు పత్రిలో ఇటీవల చికిత్స పొందుతూ మృతి చెంన రాయికల్ పట్టణానికి చెందిన బైరి లక్ష్మణ్ (45) కుటుంబ సభ్యులను జాతీయ మానవ హక్కుల మండలి (ఎన్.హెచ్.ఆర్.సి) ఎన్జీవో బృందం పరామర్శించిం. ఈ నెల 18న ఆరోగ్య సమస్యలతో లక్ష్మణ్‌ను ఆసుపత్రిలో చేర్చగా, ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఆరోగ్య శ్రీ పథకం కింద..చికిత్స అందించేందుకు రెండు రోజుల పాటు ఎలాంటి చికిత్స చేయకుండానే అనుమతి కోసం నిరీక్షించారు. ఆ తరువాత, ఆరోగ్య శ్రీ ఎన్.జి.ఓ మిషన్ పనిచేయడం లేదని మరో రెండు రోజులు చికిత్స ఆలస్యం చేశారని, ఈ నెల 23న లక్ష్మణ్ చనిపోయినట్లు ఆసుపత్రి వర్గాలు ప్రకటించాయి. ఆగస్టు 18 మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆగస్టు 23 మధ్యాహ్నం 12 గంటల వరకు దాదాపు ఐదు రోజులు చికిత్స ఆలస్యం కావడంతోనే లక్ష్మణ్ చనిపోయారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎన్.హెచ్.ఆర్.సి బృందం ఈ ఘటనపై తగిన విచారణ జరిపి, ఆసుపత్రి నిర్లక్ష్యం వల్ల చనిపోయిన లక్ష్మణ్ కు కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సంఘటనపై..పూర్తిస్థాయి దర్యాప్తు జరపాలని, లక్ష్మణ్‌కు చికిత్స చేసిన వైద్యులు ఎవరు, అసలు ఆసుపత్రిలో ఏం జరిగిందో తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సి బృందం స్పందిస్తూ, విచారణ జరిపి లక్ష్మణ్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చిం. ఈ సంఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి, ఆసుపత్రి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీని దుర్వినియోగం చేస్తూ రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నందున ఆసుపత్రికి ఆరోగ్యశ్రీ పర్మిషన్‌ను తొలగించాలని కూడా కోరారు. మృతుడి కుటుంబానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని, న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఎన్‌హెచ్‌ఆర్‌సి బృందం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొక్కుల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు దేవసింగ్ రాథోడ్, ప్రతినిదులు సాంబారి కళావతి, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని భాషలందు తెలుగు భాష లెస్స

- తెలుగు భాషను బతకనిద్దాం..గౌరవిద్దాం
- జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (షేక్ నయిముల్లా) :** అన్ని భాషలందు తెలుగు భాష లెస్స, తెలుగు భాషను బతకనిద్దాం, గౌరవిద్దామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. గిడుగు రామమూర్తి జన్మదినం, తెలుగు భాష నోత్సవం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో జరిగిం. గిడుగు రామమూర్తి చిత్ర పటానికి కలెక్టర్ పుష్పమాలలతో ఘనంగా నివాళు లర్పించారు. వ్యవహారిక తెలుగు భాష మరింత వినియో గంలోకి తీసుకురావాలని ఉద్యమం చేసిన గొప్ప చారిత్రాత్మక వ్యక్తి రామమూర్తి అని కలెక్టర్ ప్రశంసిం చారు. సవరం సామాజిక వర్గానికి లిపి సృష్టికర్త ఆయనేనని వివరించారు. 1863 లో జన్మించిన ఆయన విద్యను అభ్యసించే సమయంలో గ్రాంథికం ఏలుబడిలో ఉ oదన్నారు. దాన్ని వ్యతిరేకిస్తూ 17 ఏళ్ల వయసు నుంచి తెలుగు భాష కోసం ఉద్యమించిన గొప్ప ఉద్యమకారుడని వర్ణించారు. తెలుగు భాషను వ్యవహారిక భాష గా మార్చాలని ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. ఆయన కీర్తిని నేడు మననం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. తెలుగు భాషలో పద్య శాసనాలు ప్రారంభమయ్యిం.. బాపట్ల జిల్లాలోని అద్దంకి పట్టణంలో నుండే నని ఆయన చెప్పారు. తెలుగు భాషకు బాపట్ల జిల్లా పుట్టినిల్లు అని వివరించారు. తెలుగు భాష కోసం గిడుగు రామమూర్తి చేసిన త్యాగాలు మరువలేనివని ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్ అన్నారు. గ్రాంధిక భాష లోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలని ఆంక్షలు ఉన్న సమయంలో తెలుగు భాష కోసం రామమూర్తి గొప్ప ఉద్యమాలు చేసిన పోరాట యోధుడు అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచిం చారు. తెలుగు భాష అభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు. 17 సంవత్సరాలకే తెలుగు ఉపాధ్యా యుడిగా సేవలంంచడం ఆయన ప్రజ్ఞకు తార్కాణం అన్నారు. తెలుగు వ్యవహారిక భాష లోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలని చేపట్టిన ఉద్యమాలను ఆయన గుర్తు చేశారు. తెలుగు భాషకు వెలుగు లాంటి వ్యక్తి గిడుగు రామమూర్తి అని బెటర్ ఫర్ బాపట్ల కార్యదర్శి పి సి సాయిబాబు తెలిపారు. అందరికీ అర్థమయ్యే తెలుగు భాష పి అందుబాటులోకి రావాలని ఎంతో కృషి చేశారన్నారు. వ్యవహారిక భాష పితామహుడిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. తెలుగు భాషకు లిపి, తెలుగు పద్యం జన్మించిన స్థలం బాపట్ల జిల్లాలోని ఉండడం గొప్ప విషయం అన్నారు. తెలుగు పద్యం అద్దంకిలోని పుట్టిందని బాపట్ల జిల్లా తెలుగు భాష పుట్టినిల్లు అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మ్లకార్జున రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు....

# యూరియాతో తప్పని తిప్పలు

## రోడ్డుపై బైటాయించిన రైతన్నలు



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** పెగడపల్లి మండలంలో దినాలు గడుస్తున్న కొద్దీ యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు. అవసరానికి సరిపడ యూరియా లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులు మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన దిగారు. యూరియా స్టాక్ సహకార సంఘం లో ఉంటే టోకెన్లు మాత్రం రెండు మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. రైతుల అవసరం మేరకు యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలం అవుతుందని డిమాండ్ కి తగ్గట్టు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై కిరణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, సొసైటీ సి ఈ ఓ గోపాల్ రెడ్డి రైతులతో మాట్లాడి 350 బస్తాల స్టాక్ వచ్చిందని క్రమపద్ధతిలో యూరియా ను రైతులకు అందజేస్తామని చెప్పడం తో రైతులు ఆందోళన విరమించారు

# జిల్లా కార్యదర్శి కి సన్మానం



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లప్ల) :** ఇటీవల భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన కస్తూరి లక్ష్మీనారాయణని శుక్రవారం సన్మానించడం జరిగిం. ఆయన మాట్లాడుతూ ఈ బాధ్యతను ఇచ్చిన ఇందూర్ ఎంపీ ధర్మపురి అరవింద్ కి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, తన బాధ్యతను సక్రమంగా నిర్వాసిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్,ఉపాధ్యక్షులు ఆపెల్లి మహేష్, బీజేవైయం నాయకులు రాగంశెట్టి సాయికృష్ణ, దమ్మ సంతోష్, తైదల ప్రశాంత్ , రమేష్ ,ఈశ్వర్ ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూముల పరిశీలన



**నేటి సాక్షి జిన్నారం:** జిన్నారం, గడ్డపోతారం మున్సిపల్ పఠిలోని అల్లినగర్ గ్రామంలోని 27 సర్వేనెంబర్ లో పరిశ్రమల ఏర్పాటు కోసం కొంతమం పారిశ్రామిక వేత్తలు దరఖాస్తు చేసుకోవడంతో అట్టి భూమిని జిల్లా అడిషనల్ కలెక్టర్ మాధురి పరిశీలించారు. నల్తూర్ గ్రామంలోని 159 సర్వే నంబర్ లో 25 ఎకరాల భూమిని నవోదయ విద్యాలయం ఏర్పాటు చేసేందుకు కేటాయించారు. ఈ భూమిని కూడా అడిషనల్ కలెక్టర్ మాధురి పరిశీలించారు

# ఘనంగా తెలుగు బాష దినోత్సవం

## జరిపిన వైష్ణవి హైస్కూల్ యాజమాన్యం



**నేటిసాక్షి (కె గంగాధర్) పెగడపల్లి** పెగడపల్లిమండలం కేంద్రం లోని శ్రీ వైష్ణవి టాలెంట్ హైస్కూల్లో తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతి నేడు తెలుగు భాష నోత్సవంగా జరుపడం తో పాటు వారి చిత్రపటానికి పూలమాలవేసి విద్యార్థులతో చిత్రపటాలు వేపించారు అనంతరం తెలుగు సాంస్కృతిక పాటలతో విద్యార్థులు నృత్యలతో అలరించారు. కరస్పాండెంట్ పడాల శేఖర్ మాట్లాడుతూ తేనె కన్నా తీయనైన మీగడ కన్నా స్వచ్ఛమైనది,దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవ రాయలు ఊరికే అనలేదు. క్రి.పు 400 సం: నుండి మన తెలుగుబాషా ఉనికిలో ఉం. తెలుగు చరిత్ర పదకోశం చాలా గొప్ప. ఇటలీయాన్ అఫ్ ది ఈస్ట్ గా పేరుగాంచిం.తెలుగు బాషా, తెలుగు గీతాలు, తెలుగు నృత్యాలతో అలరించిన విద్యార్థులకు బహుమ తులు అందచేయడం జరిగిం.ఈ కార్యక్రమం లో డైరెక్టర్ వేణు, ప్రిన్సిపాల్ స్వామి, ఉపాధ్యాయ బృందం మహేందర్, మౌనిక, శ్రీలత, సతీష్, మహమ్మద్ షాహిన్, ప్రమోద, నాగమణి, ప్రేమలత, మంజుల, శ్వేత, సౌజన్య, అశ్విత, ఉమారాణి, స్వాతి, జెలజ విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సాయం కోసం వచ్చిన బోటు బోల్తా

## ప్రమాదం నుంచి బయటపడ్డ ఆర్మీ జవాన్

మెదక్, ఆగస్ట్ 29: మెదక్ జిల్లాలో ఆర్మీ జవాన్లకి పెను ప్రమాదం తప్పింది. రెస్క్యూ కోసం ట్రయల్ వేస్తుండగా బోటు బోల్తా పడింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది జవాన్లను రక్షించేందుకు రంగంలోకి దిగారు. తాళ్ల సాయంతో జవాన్లను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. కాగా ఈ నెల 27న వినాయకుని విగ్రహం కొనుగోలు చేసేందుకు కామారెడ్డి జిల్లా లింగంపల్లి గ్రామానికి చెందిన 8 మంది చిన్నారులు మెదక్ కు వచ్చారు. భారీగా కురిసిన వర్షాలతో పోచారం వరద ఎక్కువ కావడంతో మూడు రోజులుగా పోచమ్మరాల్ గ్రామంలో చిన్నారులు తలదాచుకున్నారు. మూడు రోజులుగా గ్రామస్థులు 8 మంది చిన్నారుల ఆలన పాలన చూసుకున్నారు. ఈ క్రమంలో చిన్నారులను ఆర్మీ అధికారులు వారి ఇంటికి పంపేందుకు ప్రయత్నం చేయగా విఫలం అయ్యింది. దీంతో తిరిగి మెదక్ లోని పునరావాస కేంద్రానికి చిన్నారులను తరలించారు. కాగా మెదక్ జిల్లాలో కుండపోత వర్షాలు వణికించిన విషయం తెలిసిందే. వాగులు, వంకలు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. రోడ్లు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయి.

# తెలంగాణలో మూడు రోజులు కుండపోత వర్షాలు

- వాతావరణ శాఖ హెచ్చరిక
- పిడుగులు, గాలివానలు సంభవించే అవకాశం



**నేటి సాక్షి - జగిత్యాల( రాధారపు నర్సయ్య ) :** తెలంగాణ రాష్ట్రం అంతటా వచ్చే మూడు రోజులు వర్షాలు, ఉరుములు, పిడుగులు, గావానలు సంభవించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హైదరాబాదు కేంద్రం ప్రత్యేక హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలు అధిక ప్రభావం ఎదుర్కొనే అవకాశం ఉందని తెపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.ఎ-మొదటి రోజు (ఆగస్టు 29 మధ్యాహ్నం నుంచి ఆగస్టు 30 ఉదయం వరకు)రాష్ట్రంలోని కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది.భారీ వర్షపాతం అవకాశం: ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలు.గాలివానలతో కూడిన ఉరుములు (30%–%40 కి.మీ. వేగం): అన్ని జిల్లాల్లో సంభవించే అవకాశముంది.ఎ-రెండవ రోజు (ఆగస్టు 30 ఉదయం నుంచి ఆగస్టు 31 ఉదయం వరకు) రాష్ట్రవ్యాప్తంగా కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం.ఉరుములు, గావానలు (30%–%40 కి.మీ. వేగం): ఆలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాలప్ల, కామారెడ్డి, కరీంనగర్, కొమరంభీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల్, మెదక్, ములుగు, నిజామాబాద్, నిర్మల్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వరంగల్ జిల్లాల్లో సంభవించే అవకాశం ఉంది.బలమైన గాలులు (30%–%40 కి.మీ. వేగం): ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాలు ప్రభావితమవుతాయని సూచించింది.ఎ-మూడవ రోజు (ఆగస్టు 31 ఉదయం నుంచి సెప్టెంబర్ 1 ఉదయం వరకు)రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు, ఉరుములు కనిపించే అవకాశం.పిడుగులు, గావానలు (30%–%40 కి.మీ. వేగం): ఆలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, కొమరంభీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల్, మెదక్, ములుగు, నిజామాబాద్, నిర్మల్, పెద్దప్ల, రాజన్న సిరిసిల్ల, వరంగల్ జిల్లాలు.బలమైన గాలులు (30%–%40 కి.మీ. వేగం): హైదరాబాద్, జంగాం, గద్వాల, మహబూబ్ నగర్, మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వికార్‌ఆబాదు, వనపర్తి, యాదాద్రి భువనగిరి.ఎ-నాల్గవ రోజు (సెప్టెంబర్ 1 నుంచి సెప్టెంబర్ 2 వరకు)రాష్ట్రంలోని కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం.గాలివానలతో కూడిన ఉరుములు: ఉత్తర తెలంగాణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో ప్రభావం ఎక్కువగా ఉంటుందని హెచ్చరిక.గాలి వేగం 30%–%40 కి.మీ. వరకు ఉండే అవకాశం.ఎ-ఐదవ రోజు (సెప్టెంబర్ 2 నుంచి సెప్టెంబర్ 3 వరకు)రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు, ఉరుములు కొనసాగే అవకాశం.ప్రభావిత జిల్లాలు: ఆలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, హైదరాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, గద్వాల, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల్, మెదక్, మహబూబ్ నగర్, మల్కాజిగిరి, ములుగు, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వరంగల్, రంగారెడ్డి, సిద్దిపేట, వికార్‌ఆబాదు, వనపర్తి, యాదాద్రి భువనగిరి.బలమైన గాలులు (30%–%40 కి.మీ. వేగం): ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట.ఎ-ఆరవ రోజు (సెప్టెంబర్ 3 నుంచి 4 వరకు)తేలికపాటి వర్షాలు కొన్ని చోట్ల మాత్రమే పడే అవకాశం.ప్రత్యేకమైన హెచ్చరికలు లేవు.ఎ-ఏడవ రోజు (సెప్టెంబర్ 4 నుంచి 5 వరకు)తేలికపాటి వర్షాలు కొన్ని చోట్ల మాత్రమే కురిసే అవకాశం.వాతావరణ శాఖ ఎటువంటి అదనపు హెచ్చరికలు జారీ చేయలేదు.ఎ-వాతావరణ శాఖ హెచ్చరికలు ప్రజల కోసం సూచనలుప్రమాద స్థాయిలుమధ్యస్థం Medium Risk: రోడ్లపై నీరు నిల్వ, ట్రాఫిక్ సమస్యలు, విద్యుత్ అంతరాయాలు.అధికం High Risk: చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడం, రహదారులపై ట్రాఫిక్ జామ్, డ్రైనేజ్ క్లోగింగ్.అత్యధికం Very High Risk : పలు చోట్ల భారీగా నీరు నిల్వ, వాహన నష్టం, గోడలు కూలిపోవడం, బహిరంగ ప్రదేశాల్లో ప్రమాదాలు.ప్రజలకు సూచనలు అవసరం లేకుండా బయటకు వెళ్లవద్దు.చెట్ల కింద, విద్యుత్ తీగల దగ్గర ఆశ్రయం పొందవద్దు.వర్షాల సమయంలో వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలి.రైతులు వాతావరణ సూచనల ప్రకారం పంట పనులు సర్దుబాటు చేసుకోవాలి.మున్సిపల్ సంస్థలు, విద్యుత్ శాఖ, నీటి సరఫరా శాఖ ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించింది.ఎ-☞ తాజా సమాచారం కోసం ప్రజలు 'మేఘదూత్', 'దామిని', 'మౌసమ్' మొబైల్ యాప్‌లు ఉపయోగించాలని వాతావరణ శాఖ విజ్ఞప్తి చేసింది

# పేద విద్యార్థులకు అండగా నిచిన వ్యక్తి





## గ్లోబల్- రెయిన్బో స్కూల్ అధినేత ఎండీ ఇర్షాద్ కు వెల్లువెత్తిన శుభాకాంక్షలు

**నేటి సాక్షి పాలేరు , ఆగస్ట్ 29:** చదువు విలువ తెలిసిన వ్యక్తి .. పేద విద్యార్థులకు అండగా నిచిన వ్యక్తి.. చదువు కుంటున్నాము ,అనే స్థితి నుండి చదువు కొంటున్నాం అనే స్థితిలో ఉన్న జనరేషన్ .. కానీ ఆయన రూటే సపరేట్ కష్టాన్ని నమ్ముకుని వచ్చాడు.. గ్రామీణ స్థాయిలో పేద విద్యార్థులకు అందుబాటులో నాణ్యమైన విద్యను అంంచాలని అనుకున్నాడు.. అనుకున్నదే తడవుగా మండల ప్రజలకు తమ ఆశల దీపాలకు (కొడుకు, కుమారుడు) వెలుగునిచ్చాడు. ఎంతో మం పేద విద్యార్థులకు జీవితాలను ఇచ్చాడు. కూసుమంచి మండల కేంద్రంలో గ్లోబల్ రెయిన్బో స్కూల్ పాఠశాల యజమాని ఎండి ఇర్షాద్.. ఆయన నాణ్యమైన విద్య అంంచటమే మాత్రమే కాదు వేల మం పేద విద్యార్థులకు భవిష్యత్తును ఇచ్చిన ఘనత చిన్న వయసులోనే ఆయన అనేకమంది ప్రేమానురాగాలు పొందాడు.. నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి తెచ్చాడు. నాణ్యమైన విద్యను అందిస్తున్నామంటే నేటి రోజులో వేలకు వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ త్లదండ్రులను మోసం చేస్తూ పాఠశాలలు అధికం.. కానీ కూసుమంచి మండలం కేంద్రంలో నడుస్తున్న గ్లోబల్ రెయిన్బో పాఠశాల పేదలకు వరం.. ఫీజులు తక్కువగా ఉంటూ పిల్లల జీవితాలకు వెలుగునిచ్చేలా.. ప్రతిక్షణం ఎంతో శ్రమిస్తూ విద్యార్థులకు మంచి మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు.. పదో తరగతి పరీక్షల ఫలితాలు కూడా ఖమ్మం జిల్లాలో కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ఒక్క మాట చెప్పాలంటే అటువంటి పాఠశాలలకు ఎక్కువగానే ర్యాంకులు సాధించి తల్లిదండ్రుల ఆశలని నెరవేర్చిన ఘనత పాఠశాల యజమాని ఎండి ఇర్షాద్ కి చెందుతుంది. పాఠశాలలో చదువుతున్న అనేకమంది పేద విద్యార్థులకు ఫీజుల్లో తగ్గించి వారి అభ్యున్నతికు తోడ్పడిన వ్యక్తి .. శుక్రవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా జిల్లాలో అనేకమంది అనాథలకు అన్నదానం చేశారు..ఆయన పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి... పాఠశాల సిబ్బంది , విద్యార్థులు ఆయన పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు ..

# సెప్టెంబర్ 4నగానకోకిల 33వ వార్షికోత్సవం

- మంకి నం పురస్కారాలు ప్రధానంలి అధ్యక్షులు మాన్యం రవికుమార్ వెల్లడి



**నేటి సాక్షి - జగిత్యాల( రాధారపు నర్సయ్య )** వివిధ రంగాల్లో అనుభవమున్న ఎందరో కళాకరుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి సమాజానికి పరిచయం చేసిన గానకోకిల కళానికేతన్ 33 వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తోంది.సెప్టెంబర్ 4 న జగిత్యాల జిల్లా కేంద్రంలోని శుభమస్తు కన్వెన్షన్ (టౌన్ హాల్ )లో సాయంత్రం 6 గంటలకు 33 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని సంస్థ అధ్యక్షులు మాన్యం రవికుమార్, వ్యవస్థాపక అధ్యక్షులు ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్ లు తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న 20 మంది కళాకారులూ, సామాజిక వేత్తలకు "నంది"పురస్కారాలు అందిస్తున్నట్లు జగిత్యాలలో శుక్రవారం రవికుమార్, రాజేంద్ర ప్రసాద్ లు వెల్లడించారు.ముఖ్య అతిథులుగా సంస్థ గౌరవ అధ్యక్షులు, కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణతో పాటు పలువురు హాజరువుతున్నారని తెలిపారు.గానకోకిల కళా నీకేతన్ సంస్థ నేపథ్యం...1993 లో ఇప్పటి ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్ సారథ్యంలో ఆయన మిత్రులైన ఎలగందుల రవి, స్వర్గీయ మచ్చ రవి,మామిడిప్లె అర్జున్,జంగి గోపి, మాన్యం రవికుమార్,తదితరులతో కలిసి "గానకోకిల కళా నీకేతన్" అనేసంస్థను ఏర్పాటు చేసి, ఎల్.రమణ ను గౌరవ అధ్యక్షులుగా నియమించారు.మొదట్లో గ్రామీణ నేపథ్యంలో సాగే పల్లె పదాల అల్లికలో జానపథ గీతాలతో ఆడియో క్యాసెట్ రిలీజు చేయగా ఆ పాటలకు మంచి రెస్పాన్స్ రాగా వేల క్యాసేట్లు అమ్ముడు–పోయాయి.ఈ కళా సంస్థ నుండి వెలువడిన "ఆరేడు కొట్టంగా మరదలా, మరదలా... బీడీలు చుట్టంగా మరదలా,మరదలా"...అంటూ సాగే జానపద గీతం ఏ పల్లెలో చుసిన వినపడిందంటే ఆ పాట అప్పట్లో ఎంత ప్రాచుర్యం పొందాదో అర్థమవుతోం.ఈ పాటతోనే గానకోకిల కళా నీకేతన్ సంస్థ అప్పటి జగిత్యాల రెవెన్యూ డివిజన్ పరిధిలోనే కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సైతం పేరు మారు మరోగిందని చెప్పవచ్చు.ఇప్పటికి అసంస్థ పాటలు ప్రజల మదిలో గుర్తుండిపోయాయి.సంస్థ వార్షికోత్సవాలు నిర్వహిస్తూ కళాకారులను, సామాజిక సేవకులు, ప్రముఖులను సన్మానిస్తూ వస్తోంది.

# మెట్‌ప్ల మాజీ జడ్పీటీసీ కుమారుడు గల్లంతు

**పరామర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**



**నేటి సాక్షి - కోరుట్ల( రాధారపు నర్సయ్య )** మెట్‌పల్లి మాజీ జడ్పీటీసీ కాటిపల్లి రాధా–శ్రీనివాస్ రెడ్డి దంపతుల కుమారుడు ప్రమాదవశాత్తు కాల్వలో పడి గల్లంతవడంతో కుటుంబంలో తీవ్ర వేదన నెలకొంది. ఈ ఘటన తెలుసుకున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వెంటనే శ్రీనివాస్ రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ధైర్యం చెప్పిన ఎమ్మెల్యేఅనుకోని దుర్ఘటనతో మౌనమైపోయిన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదారుస్తూ ధైర్యం చెప్పారు. ఈ కష్టసమయంలో తమ పక్షాన నిలుస్తామని భరోసా ఇచ్చారు.ప్రజల కష్టసుఖాల్లో పక్కనే ఉండే విధంగా ఎమ్మెల్యే చూపిన స్పందన స్థానికులకు హృదయానికి హత్తుకునేలా అనిపించిం. బాధిత కుటుంబానికి ఇ కొంత నెమ్మది కలిగించినట్లైంది.

# తెగిన తుంతుంగ ప్రాజెక్టు మరమ్మతు చేపించాలి



**నేటి సాక్షి, కోటపల్లి:** చెన్నూరు నియోజకవర్గం లోని కోటపల్లి మండలం ఎదుల్లబంధం తుంతుంగ వాగు ప్రాజెక్ట్ అన్నారం రైతుల పంట పొలాలకు సాగునీటి కోసం వెళ్లే కాలువ ఇటీవల కురిసిన బారీ వర్షాలకు తెగిపోవడం జరిగింది.దీంతో రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని, వెంటనే మరమ్మతులు చేపించి రైతులకు నష్టం కలగకుండా నీటిపారుదల శాఖ అధికారులను నేతకాని సంఘం జిల్లా నాయకులు దుర్గం సమ్మన్న కోరారు...

# గణపతికి 108 బోగాలతో పూజ

**లలితామాత ఆలయంలో లలితా సహస్రనామ పారాయణం**



**నేటి సాక్షి - జగిత్యాల( రాధారపు నర్సయ్య ):** జగిత్యాల జిల్లాలోనే 108 శ్రీ చక్రాలతో లలితామాత అమ్మవారి దేవాలయం జగిత్యాల రూరల్ మండలం పొలాసలో కొలువై ఉండగా ప్రతి శుక్రవారం మహిళలు శ్రీ లలితామాత సహస్ర నామ పారాయణం చేయడమే కాకుండా శ్రీ చక్రాలకు కుంకుమ పూజ నిర్వహించారు. 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితా మాతా దేవాలయంలో నెలకొల్పిన గణపతికి 3 వ రోజు మాతలు 108 బోగాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.ఉదయం 10 గంటల నుండి శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం మణిద్వీప వర్ణన పారాయణం 11 గంటలకు కుంకుమ అర్చన చేశారు.భక్తులు నక్షత్ర హారతి తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ లలితా మాత దేవాలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్యలు, ట్రస్ట్ సభ్యులు,, దేవాలయ కమిటీ సభ్యులు, పాంపట్టి సులోచన, ఉటూరి కళ్యాణి, మార రాజేశం,ఆడెపు వనజ, ఉటూరి అర్చన, ప్రసన్న, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో...



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని 9వార్డు ప్రకాష్ నగర్ లో "శ్రీ ఆంజనేయ స్వామి" ప్రహరీ గొడను దాతల సహకారంతో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ, గతంలో దేవాలయాల నిర్మాణం కోసం గుడిని ప్రారంభించి, మధ్యలో కొన్ని కారణాల వల్ల విగ్రహ ప్రతిష్టలు జరగలేదని, అక్కడ కొలువైన శ్రీ ఆంజనేయ స్వామి, దేవాలయ నిర్మాణాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించుకోవాలని కొంతమంది వార్డు పెద్దలు, యువకులు ముందుకు వచ్చి వారి చేతుల మీదగా ప్రహరీ గోడ నిర్మాణం ప్రారంభించామన్నారు. ఈ యొక్క ప్రహరీ గోడ నిర్మాణ కార్యక్రమానికి పెద్దలు, యువకులు, వార్డు ప్రజలు, ఎవరైనా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు, యువకులు, ఆంజనేయ స్వామి భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గిరిజన గ్రామాల అభివృద్ధికి రూ.81 కోట్లు

## జగిత్యాల కలెక్టరేట్ లో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి అలగు వర్షిణి సమీక్ష



**నేటి సాక్షి - జగిత్యాల( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లాలోని గిరిజన గ్రామ పంచాయతీల అభివృద్ధికి రూ.81 కోట్లు వెచ్చించనున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి అలగు వర్షిణి తెలిపారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సమీక్షా సమావేశంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.మౌళిక సదుపాయాల సమీక్షవిద్య, వైద్యం, విద్యుత్, రోడ్లు, మంచినీటి వసతి, డ్రైనేజీ వంటి మౌళిక సదుపాయాలపై మండలాల వారీగా అధికారులు సమర్పించిన నివేదికలను కార్యదర్శి పరిశీలించారు. ప్రతి తండాకు అనుసంధానం లేని రహదారులు, సిసి రోడ్లు నిర్మాణం, పాఠశాలల్లో తరగతి గదులు, వంటగదులు, టాయ్‌లెట్స్, అంగన్‌వాడి కేంద్రాల భవనాలు, కమ్యూనిటీ హాళ్లు, మహిళాశక్తి భవనాలు, వీధి దీపాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పశువైద్యశాలలు, లైబ్రరీలు, బస్‌షెల్టర్లు వంటి సదుపాయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించారు.రూ.81 కోట్ల అంచనా వ్యయంఈ మౌళిక వసతుల అభివృద్ధికి రూ.81 కోట్ల వ్యయం అవసరమని అంచనా వేసినట్లు తెలిపారు. విభాగాల వారీగా కావాల్సిన నిధులను త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో ఇంకా మె-రుగైన సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్‌కు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ .సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్.లతా, గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కె.రాజ్‌కుమార్, ఆర్అండ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కోరుట్ల ఆర్డీఓ, మెట్‌పల్లి ఆర్డీఓ, డి ఆర్డీఓ జగిత్యాల,డిఎం అండ్ హెచ్ ఓ జగిత్యాలతో పాటు పలు శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# జగిత్యాలలో రూ.200 కోట్లతో ఉన్నత విద్యా కేంద్రాలు



## భవిష్యత్ విద్యా హబ్‌గా మారనున్న వెల్గటూర్

**నేటి సాక్షి - జగిత్యాల( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా విద్యార్థులకు ఉన్నత విద్యలో కొత్త దిశను చూపించే ప్రయత్నాలు ప్రభుత్వ స్థాయిలో ఊపందుకున్నాయి. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో రాజీవ్ గాంధీ హైవే పక్కన స్తంభంపల్లి, పాసిగామ గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రభుత్వ భూములను శుక్రవారం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు. ఈ పరిశీలనలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి అలగు వర్షిణి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఆర్డీవో మధుసూదన్ తదితర అధికారులు పాల్గొన్నారు.విద్యార్థుల కోసం భారీ ప్రణాళికలుజగిత్యాల జిల్లా విద్యార్థులు ఉన్నత విద్యలో వెనుకబడకుండా డిగ్రీ, పీజీతో పాటు లా, బీ.ఫార్మసీ వంటి ప్రొఫెషనల్ కోర్సులు చదివేలా ఆధునిక కాలేజీలను ఏర్పాటు చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఇవి మాత్రమే కాకుండా, విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రెసిడెన్షియల్ హాస్టల్స్, ఆధునిక లైబ్రరీలు, ల్యాబొరేటరీలు, డిజిటల్ క్లాస్ రూమ్స్ వంటి సౌకర్యాలను కూడా కల్పించనున్నట్లు వివరించారు.సామాజిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రాజెక్టులుసోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టులు అమలు కానున్నాయి. సాధారణ గ్రామీణ విద్యార్థులు కూడా నగర స్థాయి సౌకర్యాలు పొందేలా ప్రత్యేక దృష్టి సారించామని అధికారులు తెలిపారు. 'విద్యే ఆయుధం..విద్యే అభివృద్ధి మార్గ'న్న దృక్పథంతో ఈ ప్రాజెక్టులు రూపుదిద్దుకున్నాయని చెప్పారు.రూ.200 కోట్ల భారీ వ్యయంఈ ప్రాజెక్టులకు దాదాపు రూ.200 కోట్ల వ్యయం అవుతుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఈ ప్రతిపాదనలు తీసుకెళ్లి ఆమోదం పొం, త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. జిల్లాలో విద్యార్థుల భవిష్యత్తు బలోపేతం కావడానికి ఈ ప్రాజెక్టులు బలమైన పునా వేస్తాయని పేర్కొన్నారు.విద్యా హబ్‌గా మారే అవకాశాలుఈ విద్యా ప్రాజెక్టులు అమలైతే, జగిత్యాల జిల్లా మాత్రమే కాకుండా సమీప జిల్లాల విద్యార్థులు కూడా లబ్ధి పొందే అవకాశముందని అధికారులు అభిప్రాయపడ్డారు. హైవే పక్కన ఉండటంతో రవాణా సౌకర్యాలు సులభంగా లభిస్తాయని, భవిష్యత్తులో ఈ ప్రాంతం ఒక విద్యా హబ్‌గా అవతరించే అవకాశం ఉందని అన్నారు.ఈ పరిశీలన కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి అలగు వర్షిని, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఆర్డీవో మధుసూదన్‌తో పాటు పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కు దరఖాస్తు

## మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ఈ పథకం కింద దారిద్ర్య రేఖ గువనున్న ప్రాథమిక ఆదాయం కలిగిన 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసున్న కుటుంబ పెద్ద, పురుషులు లేదా మహిళలు సహజ లేదా ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో ఒకేసారి రూ.20వేల రూపాయల నగదు సహాయాన్ని తమ కుటుంబానికి అంంచడం జరుగు తుందని మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంత్యోదయ అన్నా భీమా యోజన జనశ్రీ బీమా యోజన కింద లబ్ధి పొంన వారు ఈ పథకానికి అనర్హులుగా స్పష్టం చేశారు. ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తులను మున్సిపల్ కార్యాలయంలో మెప్మా సెక్షన్ లో సమర్పించాలని దరఖాస్తుతో పాటుగా మరణించిన వ్యక్తికి సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రం వ్యక్తిగత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు దారిద్ర్య రేఖకు దిగువనున్నట్లు తెలిపే రేషన్ కార్డు లేదా ధ్రువ పత్రం జత చేయాలని, సహాయం పొందేందుకు దరఖాస్తు చేసిన కుటుంబ సభ్యునికి సంబంధించిన వ్యక్తిగత గుర్తింపు పత్రం చిరునామా రుజువు వయస్సు, కుటుంబ సభ్యుని ధ్రువపత్రం ఆధార్ లింక్ చేసిన బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ఖాతా వివరాలతో పాటు, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను జత చేసి సమర్పించాలని తెలిపారు. నల్గొండ జిల్లాకు జాతీయ కుటుంబ ప్రాయోజన పథకం కింద 3500 మంకి లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం కేటాయించడం జరిగిందని, జిల్లా కలెక్టర్ తెలిపారని అన్నారు. మున్సిపల్ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లు జాబితాను పంపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# కోరుట్ల విద్యార్థుల కోసం గురుకుల సీట్లు

## ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ వినతి



నేటి సాక్షి - కోరుట్ల( రాధారపు నర్సయ్య )కోరుట్ల నియోజకవర్గంలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో సీట్లు కేటాయించాల్సిందిగా కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ విజ్ఞప్తి చేశారు.జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల కార్యదర్శి అలగు వర్షిణిని ఆయన ప్రత్యేకంగా కలిసి భేటీ అయ్యారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నిరుపేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య లభించేలా సీట్లు కేటాయించాల్సింగా విజ్ఞప్తి చేశారు. విద్య మాత్రమే వెనుకబడిన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును మార్చగలదని, అందుకు గురుకుల పాఠశాలలు మంచి వేకగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత కూడా పాల్గొన్నారు. విద్యా సదుపాయాల కోసం ఎమ్మెల్యే తీసుకున్న ఈ వినతి పట్ల అధికారులు సానుకూలంగా స్పందించారు.

# బెజ్జంకి శివారులో యువకుడు ఆత్మహత్య



**నేటి సాక్షి, బెజ్జంకి:** ఉరి వేసుకొని యువకుడు మృతి చెంన సంఘటన బెజ్జంకి మండల పరిధిలోని ఎల్లంపల్లి లో శుక్రవారం చోటు చేసుకుం. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు,సంగెం రాజేందర్ (25) గురువారం ఉదయం ఇంటి నుంచి బయలుదేరి తిరిగి రాలేదు. గాంపు జరుపగా శుక్రవారం బెజ్జంకి శివారులోని స్మశానవాటిక వద్ద చెట్టుకు చీరతో ఉరివేసుకున్న మృతదేహంగా కనుగొన్నారు. మృతుడు సంఘం రాజేందర్ డిగ్రీ చదువుకొని ఎలాంటి జీవనోపాధి లేకపోవడం, పెళ్లి సంబంధాలు కుదరకపోవడం వల్ల విరక్తి చెంది ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని మృతుని త్ల ఫిర్యాదు మేరకు సమాచారం అందుకున్న ఏఎస్ఐ శంకరరావు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు...

# కుప్పం పర్యటనకు విచ్చేసిన సీఎం

## సాదర స్వాగతం పకిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)కుప్పం** (చిత్తూరు)కృష్ణా జలాలకు హారతి ఇచ్చేందుకు కుప్పం పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శాంతి పురం హెలిప్యాడ్ వద్ద ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కసి సాదర స్వాగతం పకారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు .ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుతో కసి సీఎంకు స్వాగతం పకిన పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి , ప్రభుత్వ విప్, జి.డి.నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని , చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ , పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్.. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, అధికారులు ఉన్నారు.

# తెలుగు భాషా దినోత్సవం



**నేటి సాక్షి. రిపోర్టర్. చిలుకూరు:** పీఎం శ్రీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా. నిర్వహించారు. చిలుకూరు,ఆగస్టు 29: చిలుకూరు మండల కేంద్రంలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగుభాష నోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష వ్యవహారిక ఉద్యమకారుడు శ్రీ గిడుగు రామ్మూర్తి, పంతులు జయంతి, హాకీ మాంత్రికుడు భారతదేశానికి మూడోసారి ఒలంపిక్ అవార్డు తీసుకొచ్చిన అటువంటి ధ్యాన్చంద్ జయంతి లను పురస్కరించుకొని, చిలుకూరు పిఎంసి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు ఆటలాడించేటువంటి వ్యాయామం ఉపాధ్యాయురాలను సన్మానించుకోవడం జరిగిం. పిల్లలు మానసిక ఉల్లాసానికి ఆటలాడాలని సూచించడం జరిగింది.

# ఎన్జీ కళాశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**నేటిసాక్షి, నల్లగొండ :** మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో జాతీయ క్రీడా నోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా, సముద్రాల ఉపేందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మేజర్ ధ్యాన్ చంద్ భారత హాకీ క్రీడకు ప్రతిష్ఠాత్మక స్థానాన్ని తీసుకొచ్చిన మహానుభావుడు. ఆయనను స్మరించుకోవడం క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ మరియు జట్టు భావనను మనలో నాటుతుం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.....